# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18వ వసంతంలోకి...

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 196

శుక్రవారం | 9 మే 2025 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, వైశాఖ శుద్ధ ద్వాదశి మ.3.10, హస్త రా.12.12 వరకు, వర్జ్యం ఉ. 7.19 నుంచి 9.04 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.09 నుంచి 8.59 వరకు తిరిగి మ.12.21 నుంచి 1.12 వరకు

# ఆపరేషన్ సిందూర్ ఆగదు



వివరాలు-6లో

● 100 మంది ఉగ్రవాదులు హతం ● అఖిలపక్ష భేటీలో రాజ్‌నాథ్ సింగ్
● అండగా ఉంటామన్న రాహుల్, ఖర్గే ● సమావేశానికి హాజరైన పలువురు నేతలు

## జమ్మూ ఎయిర్ పోర్ట్‌పై పాక్ దాడి

● జమ్మూ టార్గెట్‌గా డ్రోన్ దాడి ● 8 మిస్సైలను ఉపయోగించిన పాక్ ● భారత్ ఆర్మీ స్థావరాలపై పాక్ దాడికి యత్నం ● తిప్పి కొట్టిన భారత సైన్యం

7లో

# ఆక్రమిస్తే ఉపేక్షించం



3లో

● రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే నియంత్రించాల్సిన అవసరం లేదా?
● హైదరాబాద్ పరిరక్షణకే హైడ్రా ఏర్పాటు ● 1908 లో వచ్చిన వరదలు నిజాం ప్రభుత్వాన్ని కదిలించాయి ● ఆనాడు వరదల నివారణకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ల నిర్మాణం
● మన నగరాన్ని పునరుద్ధరించుకోవాలన్న ఆలోచనతోనే హైడ్రాను తీసుకొచ్చాం
● హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

భారత వ్యతిరేక ప్రచారాన్ని

## ఉపేక్షించొద్దు



సామాజిక మాధ్యమాల్లో దేశ వ్యతిరేక ప్రచారంపై నిఘా ఉంచాలని కేంద్ర హోంశాఖ పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు రాష్ట్రల సీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

● రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం ● భారత్‌కు వ్యతిరేకంగా తప్పుడు ప్రచారాలు ● సామాజిక మాధ్యమాలపై నిఘా పెట్టండి ● పలు రాష్ట్రాల సీఎంలతో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా సమీక్ష

వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# అమరావతే రాజధాని



వివరాలు-2లో

● కేంద్రానికి పంపుతూ తీర్మానం ● మోడీకి ధన్యవాదాలు
● సీఆర్‌డిఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం ● వివిధ సంస్థలకు భూ కేటాయింపులు ● తీర ప్రాంతాల్లోని పరిశ్రమల వద్ద జాగ్రత్తలు

పాకిస్థాన్ రెచ్చగొడితే

## మా జవాబు గట్టిగానే ఉంటుంది

● భారత్ పై జరిగే ఏ సైనిక దాడికైనా తీవ్ర స్పందన
● తేల్చిచెప్పిన విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్



6లో

పాకిస్థాన్ శక్ష పరిస్థితిని మరింత దిగజార్చే ఉద్దేశం భారత్కు లేదని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. తమ దేశంపై సైనిక దాడులు జరిగితే గట్టి స్పందన ఉంటుందని చెప్పారు. అనాగరికమైన పహల్గాం ఉగ్రవాద దాడి కారణంగా భారత్ బుధవారం ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై దాడులు చేయవలసి వచ్చిందని తెలిపారు. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చితో జరిగిన సమావేశంలో జైశంకర్ పలు వ్యాఖ్యలు చేజశారు.

# మోడీ ఒక అనికేత్

వర్ణించిన పవన్ కళ్యాణ్



2లో

## బీసీలనే ఎన్నుకోండి

● బీసీలను నిండా ముంచింది అగ్ర కులాల నేతలే ● భవిష్యత్తులో రాబోయే ఎన్నికలైనా బీసీ అభ్యర్థులు గెలవాల్సిందే : బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ టి.చిరంజీవులు



3లో

## అంతా ఇంతే!




పాకిస్థాన్‌కు ప్రతి రోజూ పాన్ వరల్డ్ సినిమా చూపిస్తారా సార్

ఏపీని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్‌గా మార్చేందుకు

## ప్రజా ప్రభుత్వం బాటలు




2లో

● మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు జైత్రయాత్ర కొనసాగుతుంది ● స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపనున్న ఎల్ జి యూనిట్ ● రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక తొలి ఎఫ్ డిఐ శ్రీసిటీ ఎల్‌జి యూనిట్ ● స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ ● ఎల్‌జి శ్రీసిటీ యూనిట్ కు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ భూమిపూజ

## సరిహద్దులో రాకెట్ శకలాలు!

భయం గుప్పిట్‌లో రాజస్థాన్, పంజాబ్ ప్రజలు



6లో

రాజస్థాన్, పంజాబ్ సరిహద్దులో రాకెట్ శకలాలను పోలిన బాంబు లాంటి వస్తువులు కలకలం రేపాయి. ఖజువాలా సబ్డివిజన్ పోగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భాటియాన్ గ్రామ సమీపంలో గల ఇసుక దిబ్బల్లో బాంబు లాంటి వస్తువులను స్థానికులు గుర్తించారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అనంతరం ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. పూగల్ ఎస్డీఎమ్ రాజేంద్ర భిన్చార్, తహసీల్దార్ దివ్య బిష్ణోయ్ కూడా ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## పదేళ్ల బీఆర్ఎస్ పాలన వైఫల్యం

● కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట ● ప్రజలకు స్థానికంగానే మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు ● ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వల్ల 90 లక్షల కుటుంబాలకు లబ్ధి ● ప్రభుత్వ ఉద్యోగుల అవసరాల తీర్చడంలో ప్రభుత్వం ముందంజ ● ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



3లో



## వరల్డ్ రెడ్ క్రాస్ డే సందర్భంగా కలెక్టర్లకు అవార్డులు ప్రదానం చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రెడ్ క్రాస్ ప్రభుత్వ ఆసుపత్రుల్లోని పేద రోగులకు ఉచితంగా రక్తం అందజేస్తున్నట్టు గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ రాష్ట్ర శాఖాధ్యక్షులు అబ్దుల్ నజీర్ గురువారం రాజ్భవన్ దర్బార్ హాల్లో జరిగిన వరల్డ్ రెడ్ క్రాస్, ఇంటర్నేషనల్ థలసీమియా డే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ 20 బ్లడ్ సెంటర్లను నిర్వహిస్తూ, ప్రతి సంవత్సరం 65,000 పైబడి రక్త యూనిట్లను సేకరిస్తోందని, లక్షకు పైగా యూనిట్లను అవసరమైన నిరుపేదలకు జారీ చేస్తోందని తెలిపారు. వీటిలో మూడొంతులు ప్రభుత్వ ఆసుపత్రులకు చేరుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా రెడ్ క్రాస్ ఉద్యమం కోసం విశేష సేవలు అందించి గరిష్టంగా విరాళాలు సమీకరించిన జిల్లా కలెక్టర్లకు గవర్నర్ అవార్డులు, పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈ అవార్డు తన ఒక్కరి సొంతం కాదని, వరద బాధితుల సహాయార్థం, సహాయం చేసిన ప్రతి ఒక్కరి కృషికి ఇది గుర్తింపు అన్నారు. అవార్డుతో తన బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో కూడా జిల్లా ప్రజల కోసం పూర్తిస్థాయిలో, అంకితభావంతో పనిచేస్తానన్నారు. దూరదృష్టి, అపారమైన అనుభవంతో జిల్లా యంత్రాంగానికి మార్గదర్శకత్వం వహించిన ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేసారు. తూర్పు గోదావరి కలెక్టర్ పి. ప్రశాంతి, కృష్ణా కలెక్టర్ డి.కే. బాలాజీ, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు కలెక్టర్ ఓ. ఆనంద్, నంద్యాల కలెక్టర్ జి. రాజకుమారి, కాకినాడ కలెక్టర్ సాగిలి షాన్ మోహన్, కర్నూలు కలెక్టర్ పి. రంజిత్ బాషా, బాపట్ల కలెక్టర్ జె. వెంకట మురళి లకు పతకాలు అందుకున్న వారిలో ఉన్నారు. తొలుత గవర్నర్ రాజ్భవన్ నుండి వర్చువల్ విధానంలో శ్రీకాకుళం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్లో స్థాపించిన రెడ్ క్రాస్ థలసీమియా బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ సెంటర్ను ప్రారంభించారు. కీలక రక్త మార్పిడి చికిత్స అవసరమున్న పిల్లలు, వ్యక్తులకు మద్దతుగా ఈ పథకం చేపట్టారు. గవర్నర్ మాట్లాడుతూ ఇక రక్త కణ విభజన ఉన్న అన్ని బ్లడ్ సెంటర్లలో ట్రాన్స్ఫ్యూషన్ సేవలను విస్తరించాలన్నారు. కాకినాడలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ చైల్డ్ కేర్, మహిళా సంక్షేమం, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు.

# అమరావతే రాజధాని

- తీర్మానాన్ని కేంద్రానికి పంపుతూ తీర్మానం
- మోడీకి ధన్యవాదాలు
- సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం
- వివిధ సంస్థలకు భూ కేటాయింపులు
- తీర ప్రాంతాల్లోని పరిశ్రమల వ ద్ద జాగ్రత్తలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షత జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా రాజధాని అమరావతిగా కేబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని నిర్ణయించింది. ఈ భేటీలో అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని మోదీకి క్యాబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులపై ఆమోదం తెలిపింది. తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై చర్చించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కేబినెట్ కోరింది. పునర్విభజన చట్టంలో రాజధానిగా అమరావతి అని పెట్టాలని మంత్రి మండలి కోరింది. దీని వలన అమరావతికి చట్టబద్ధత కల్పించినట్లు అవుతుందని కేబినెట్ పేర్కొంది. ఏపీ పునర్విభజన చట్టంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనను ఆమోదం తెలిపింది. ఏపీ రాజధాని స్థానంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు ఓకే చెప్పింది. ఇంకా పలు అంశాలపై తీసుకున్న ముఖ్య నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారుమొదట ఉగ్రవాదానికి వ్యతిరేఖంగా దేశ ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఆపరేషన్ సింధూర్ కు మంత్రి మండలి సంఘీబావాన్ని వ్యక్తం చేసింది. ఈ ఆపరేషన్ లో ఆర్మీ చూపుతున్న శక్తి యుక్తులకు మంత్రి మండల అభినందలు తెలిపింది.

మిగిలిన అంశాల వివరాలు ఇవి.

సాధారణ పరిపాలన శాఖ (రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ)

ఆంధ్రప్రదేశ్ విభజిత రాష్ట్ర రాజధాని పేరును అమరావతి గా నిర్ణయిస్తూ గతంలోని పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 యొక్క సెక్షన్ – 5 యొక్క సబ్ సెక్షన్ (2) మరియు సెక్షన్ –5కు వివరణలో చట్ట సవరణ కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

పురపాల మరియు పట్టణాభివృద్ధి శాఖ:

అమృత్ – 2.0 కింద రాష్ట్ర జల కార్యాచరణ ప్రణాళిక మొదటి రెండవ విడతలో గతంలో చేసిన సవరణల అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని పురపాలక సంస్థల్లో 281 పనులను – ప్లాట్ఫాం ద్వారా కన్సెషనరీ హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ () కింద చేపట్టడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. ఈ పనులకు సంబందించి ప్రతిపాదించిన 12 రకాల నిబంధనలకు కూడా ఆమోదం తెల్పింది. ఈ విధానం వల్ల రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాల్లో మౌలిక వసతులు పెద్ద ఎత్తున కల్పించడం జరుగుచునది.

జలవనరుల శాఖ:

ఒక ఏజెన్సీ/వ్యక్తిని కాంట్రాక్టర్గా నమోదు చేసేందుకు కాంట్రాక్టర్ గత అనుభవాన్ని పరిగణలోకి తీసుకుంటూ బ్లాక్ పీరియడ్ను ఐదు సంవత్సరాల నుండి పదేళ్లకు పెంచే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

జలవనరుల శాఖ:

జలహారతి కార్పొరేషన్ పేరుతో కంపెనీల చట్టం, 2013 ప్రకారం 100% రాష్ట్ర యాజమాన్య కంపెనీగా ప్రత్యేక ప్రయోజన వాహనం ఏర్పాటు కోసం డైరెక్టర్ల బోర్డు సంస్థకు సంబంధించి ...16, నీటి వనరుల (ప్రాజెక్ట్స్.) శాఖ, తేదీ:08.04.2025 లో జారీ చేసిన ఉత్తర్వులను సవరించడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

. జలవనరుల శాఖ:

2025–26 సంవత్సరానికి పెద్ద, మధ్యమ మరియు చిన్న నీటిపారుదల వనరులకు సంబంధించి రూ.345.39 కోట్లతో 7174 ఆపరేషన్ మరియు నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం కోసం మరియు నీటి వినియోగదారుల సంఘాలు అందుబాటులో లేని 7 రోజులలోపు రూ.10.00 లక్షల విలువ కంటే పైబడిన పనులకు స్వల్పకాలిక టెండర్ నోటీసును ఆహ్వానించడానికి అనుమతించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

జలవనరుల శాఖ:

వాణిజ్యేతర ప్రయోజనాల కోసమై రైతులు తమ స్వంత ఖర్చులతో చిన్న నీటిపారుదల చెరువుల నుండి మట్టి తవ్వకం మరియు రవాణాకు అనుమతించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

విభాగం (కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు బీమా వైద్య సేవలు):

భారత రాష్ట్రపతి ఆమోదం కోసం వేచిఉన్న పారిశ్రామిక వివాదాల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2019 ను ఉపసంహరించుకునే చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

విభాగం (కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు బీమా వైద్య సేవలు):

– కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ వద్ద పెండింగ్లో ఉన్న కార్మిక చట్టాలు (ఆంధ్రప్రదేశ్ నేరాల సమ్మేళనం కోసం సవరణ) బిల్లు, 2019 (ఎల్.ఎ.బిల్ నెం.9 ఆఫ్ 2019) ను ఉపసంహరించుకునే చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

విభాగం (కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు బీమా వైద్య సేవలు):

భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ వద్ద పెండింగ్లో ఉన్న ఫ్యాక్టరీల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2019 ను ఉపసంహరించుకునేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి మరియు మత్స్య శాఖ (గ్రా):

ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు నిషేధ కాలంలో సముద్ర చేపల వేట నిషేధ ఉపశమనంగా ప్రతి కుటుంబానికి అందజేస్తున్న రూ.10,000/– లను రూ.20,000/– కు పెంచుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.258.35 కోట్ల మేర లబ్ది చేకూర్చే విధంగా ...12, గ్రా (ఫిష్) డిపార్ట్మెంట్, :25.04.2025 లో జారీ చేయబడిన ఉత్తర్వులను ఆమోదించడానికి చేసిన ప్రతిపాదనకు మరియు 2025–26 ఆర్థిక సంవత్సరం నుండి ఈ పథకం పేరును మెరైన్ ఫిషింగ్ బ్యాన్ రిలీఫ్ గా పునరుద్ధరించడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

11. రెవెన్యూ (భూములు):

జిల్లా కొండాపూర్ (మం), కె.బొమ్మేపల్లి (గ్రా) లోని సర్వే నెం.307లో ఉన్న 150.00 ఎకరాలు మరియు సర్వే నెం.308లో ఎక.41.64 సెం., మొత్తం ఎక.191.64 సెం. భూమిని / అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ద్వారా 1000 మెగావాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ స్థాపించడానికి గ్రా కు కౌలు ప్రాతిపదికన కేటాయించడానికి ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు మరియు ఎకరానికి సంవత్సరానికి రూ.31,000ల కౌలు రేటుతో, ప్రతి రెండు సంవత్సరాలకు 5% పెరుగుదలతో ప్రాజెక్టు కాలం (40 సంవత్సరాల నిర్వహణ కాలం మరియు 6 సంవత్సరాల నిర్మాణ కాలం, మొత్తం 46 సంవత్సరాలు) పాటు అనుమతించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

12. రెవెన్యూ (భూములు):

డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన (మం), చిర్రయనం (గ్రా)లో సర్వే నెం.1లో గల ఎక.5.00 సెం. ప్రభుత్వ భూమిలో / ఫ్లూటస్ అక్వా కు బురద పీతల హ్యాచరీ స్థాపించడానికి మార్కెట్ విలువ చెల్లింపుపై ఏడాదికి ఎకరానికి రూ.2.50 లక్షల లీజు ప్రాతిపదికన 15 సంవత్సరాల కాల పరిమితికి కేటాయిస్తూ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

13. రెవెన్యూ (భూములు):

కర్నూలు రూరల్ (మం), బి.తంద్రపాడు గ్రామంలో సర్వే నెం.277/7లో ఎక.1.95 సెం. భూమిని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్ట్ కోసం స్థాపించడానికి 24 ప్రకారం మరియు ....571 రెవిన్యూ శాఖ, తే.14.09.2012 ప్రకారం ఎకరానికి రూ.61,23,516 మార్కెట్ విలువ చెల్లించిన తదుపరి బదిలీ చేయుటకు మరియు కర్నూలు పట్టణాభివృద్ధి సంస్థ ఆమోదించిన మాస్టర్ ప్లాన్ లో మిశ్రమ మరియు నివాస భూ వినియోగం నుండి పారిశ్రామిక వినియోగానికి మార్పిడి చేయుటకు ఇతర సాధారణ షరతులకు లోబడి కేటాయించడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

14. రెవెన్యూ (భూములు):

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, అన్నవరం గ్రామంలోని సర్వే నెం.101/1లో గల ఎక.18.70 సెం. ప్రభుత్వ భూములను బీచ్ రిసార్ట్ మరియు కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ, విజయవాడకి బదిలీ చేయడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

15. రెవెన్యూ (భూములు)

చిత్తూరు జిల్లా కుప్పం (మం) పాలర్లపల్లె (గ్రా) సర్వే నెం.221లో గల ఎక.18.70 సెం. ప్రభుత్వ భూమిని పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం కి ...106, రెవెన్యూ (అసైన్–) శాఖ, తేదీ.16.03.2017 ప్రకారం ఉచితంగా కేటాయించడానికి చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

16.రెవెన్యూ (దేవాదాయ)

గ్రాలోని ఐటి విభాగంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఐటి) పోస్టును జనరల్ మేనేజర్ (ఐటి)గా అప్గ్రేడ్ చేయడానికి మరియు ఆ పోస్టు వేతన స్కేలును గ్రాలో సూపరింటెండింగ్ ఇంజనీర్ స్కేలు రూ.1,01,970–1,74,790 (–2022) తో సమానం ఖరారు చేయడానికి మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

17. రెవెన్యూ (దేవాదాయ)

గ్రాలో అర్బన్ డిజైన్ ప్లానింగ్ (గ్రా) సెల్ ఏర్పాటు చేయడానికి మరియు ప్రతిపాదిత గ్రా సెల్కు నూతనంగా (8) పోస్టుల కల్పనకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

18. యువజన, క్రీడా, పర్యాటక సాంస్కృతిక శాఖ (పర్యాటకం)

పర్యాటక విధానం 2024–29 కి అనుబంధంగా తీసుకు వచ్చిన (ఉపాధి కల్పన ప్రోత్సాహక విధానం) కి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. ఈ విధానం ద్వారా రాబోయే ఐదేళ్లలో పర్యాటక రంగంలో ఉద్యోగాలు కల్పించే సంస్థలకు రూ.24.70 కోట్లు ఉద్యోగ కల్పన ప్రోత్సహాలుగా అందజేస్తారు.

19.యువజన, క్రీడా, పర్యాటక సాంస్కృతిక శాఖ (పర్యాటకం)

2025–26 ఆర్థిక సంవత్సరానికి కార్యక్రమాలు మరియు ఈవెంట్ల నిర్వహణ కోసం పర్యాటక అథారిటీకి :380–387 గ్రాంట్స్–ఇన్–ఎయిడ్ కింద రూ.78.00 కోట్ల బడ్జెట్ ను కేటాయించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

20.ఇంధన శాఖ:

గ్రా సంస్థల ఆస్తులను నిరర్థక ఆస్తిగా () ప్రకటించకుండా ఉండేందుకు, సంస్థ రూ.650.00 కోట్ల మధ్యకాలిక రుణం () గ్రా సంస్థకు అందించేందుకు గతంలో తీసుకున్న నిర్ణయాలను ఆమోదించాల్సిందిగా చేసిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 21. పట్టణాభివృద్ధి పురపాలక శాఖ:

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (గ్రా) కమిషనర్కు మొత్తం రూ.1732.306 కోట్ల విలువగల నాలుగు (4) పనుల కోసం స్వల్ప ధరలను ఆమోదించుటకు, ఈ పనులను 1 బిడ్డరులకు అప్పగించేందుకు ఒప్పందపత్రాలను జారీ చేయుటకు మరియుగ్రా అథారిటీ తీర్మానాలు 529/2025 నుండి 532/2025 ద్వారా ఆమోదించిన నిర్ణయాలను అమలుపరచుటకు అనుమతి ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.

22. పట్టణాభివృద్ధి పురపాలక శాఖ:

అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, విజయవాడ యొక్క చైర్పర్సన్ మేనేజింగ్ డైరెక్టర్కు రెండు (2) ప్యాకేజీల పనులకు 1 బిడ్లను ఆమోదించడానికి అధికారమిచ్చే ప్రతిపాదనకు ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనలను

() ప్యాకేజీ 15 రోడ్ విస్తరణ పాత జాతీయ రహదారి మంగళగిరి వరకు (రూ.72.79 కోట్లు) మరియు

() ప్యాకేజీ ఈఈ 13 రోడ్ విస్తరణ జాతీయ రహదారి–16 వరకు (రూ.400.56 కోట్లు), ఈ పనులను 1 బిడ్డర్స్ కు అప్పగించడానికి కార్యాదేశాలు జారీ చేయడానికి మరియు గ్రా అథారిటీ వారి తీర్మానం నెంబర్ 536/2025 ద్వారా చేసిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించింది.

23. పట్టణాభివృద్ధి పురపాలక శాఖ:

ప్రపంచ బ్యాంకు మరియు ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ నిధులతో అమలవుతున్న అమరావతి రాజధాని నగర అభివృద్ధి కార్యక్రమం కింద ప్యాకేజీ కొరకు డిజైన్, నిర్మాణం మరియు నిర్వహణ (గ్రా) పద్ధతిలో పనులు చేపట్టడానికి, అదనపు అనుబంధ పనులతో సహా నిర్వహణకు సంబంధించిన విషయాలకు మొత్తం రూ.560.57 కోట్ల మేరకు పరిపాలనా మంజూరు ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

## మోడీని అనికేత్గా వర్ణించిన పవన్ కళ్యాణ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తనకున్న ప్రగాఢ విశ్వాసాన్ని, అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. ప్రధాని మోదీని అనికేత్ అంటూ అభివర్ణిస్తూ, ఆయన నిస్వార్థ సేవానిరతిని కొనియాడారు. అదే సమయంలో, ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యలకు, ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్కు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని అనికేత్గా పేర్కొంటూ పవన్ కల్యాణ్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. అనికేత్ ఒక పేరు, ఒక సంకల్పం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సన్యాస జీవితంలో అనికేత్ అని పిలువబడ్డారు. అనికేత్ అంటే ఇల్లు లేనివాడు అని అర్థం అని వివరించారు. సృష్టికి శాశ్వత సన్యాసి అయిన శివునికి కూడా అనికేత్ ఒక పేరని గుర్తుచేశారు. వారికి (శివునికి) విశ్వంలోని ప్రతి కణం ఒక ఇల్లు. అయినప్పటికీ వారికి సొంత ఇల్లు లేదు. నేడు కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, కామాఖ్య నుండి ద్వారక వరకు మొత్తం భారతదేశాన్ని తనదిగా భావించిన అదే అనికేత్ (మోదీ), స్వయంగా ఇల్లు లేనప్పటికీ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద కోట్లాది మందికి ఇళ్లను అప్పగించారు అంటూ ప్రశంసించారు.

### జెత్వానీ కేసులోని ముగ్గురు పోలీస్ అధికారులకు

## హైకోర్టు ఊరట

### ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముంబై నటి కాదంబరీ జెత్వానీపై గత వైసీపీ ప్రభుత్వం ఆదేశాల మేరకు అరెస్టు చేసి వేధించారని ముగ్గురు ఐపీఎస్ అధికారులతో పాటు పలువురు ఇతర పోలీసు అధికారులు కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ముంబైలో ఓ పారిశ్రామికవేత్త పై ఆమె పెట్టిన రేప్ కేసును వెనక్కి తీసుకునేలా ఆమెను ఒప్పించేందుకు ఈ వేధింపుల ఎపిసోడ్ చేపట్టారన్న చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వానికి ఇవాళ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తనను, తన కుటుంబ సభ్యుల్ని అరెస్టు చేసి వేధించారంటూ నటి కాదంబరీ జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ప్రభుత్వం ఐపీఎస్ అధికారులు చర్యలు తీసుకుంటోంది. దీనిపై వారు ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఐపీఎస్ అధికారులు విశాల్ గున్నీ, కాంతి రాణా టాటాతో పాటు ఏసీపీ హనుమంతరావు, సీఐ సత్యనారాయణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు... వీరిపై తదుపరి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇచ్చింది. జెత్వానీ కేసులో నిందితులుగా ఉన్న వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ కేసులో వీరికి భారీ ఊరట లభించినట్లయింది. అదే సమయంలో ఇదే కేసులో వీరు దాఖలు చేసుకున్న క్వాష్ పిటిషన్లపై ఈ నెల 30న తుది విచారణ చేపట్టాలని హైకోర్టు నిర్ణయించింది. ఇందులో వీరిపై ఆరోపణలు నిజం కాదని తేలితే కేసు పూర్తిగా కొట్టేసే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసులో ప్రభుత్వ వైఖరిపై ఆరోపణలు వచ్చాయి. ముంబై నటిని వేధించారన్న కేసులో ఐపీఎస్ లని కూడా చూడకుండా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం కాదంబరీ జెత్వానీపై గతంలో నమోదు చేసిన కేసును మాత్రం ఉపసంహరించుకోలేదు. దీని వెనుక కీలక కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జెత్వానీ హోంమంత్రి అనితతో పాటు ప్రభుత్వ పెద్దల్ని కలిసి తనపై కేసు వెనక్కి తీసుకోవాలని కోరినా ప్రభుత్వం మాత్రం మౌనంగా ఉండిపోతోంది.

## కేసులతో వేధిస్తున్న వారిని విడిచిపెట్టబోం

### తప్పకుండా సినిమా చూపిస్తాం : వైయస్ జగన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ నాయకులు,కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం కేసులు పెట్టి వేధిస్తుందని, దీనిపై అధికారంలోకి వచ్చిన తరువాత గట్టిగా చర్యలు తీసుకుంటామని వైసీపీ అధినేత వైఎస్ జగన్ చెప్పారు. గురువారం అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీ, చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మున్సిపాలిటీ, పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం వైఎస్సార్సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో వైయస్ జగన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మళ్లీ వచ్చేది కచ్చితంగా వైసీపీ ప్రభుత్వమేనని, ఇదే స్ఫూర్తితో ఈ మూడేళ్లు పని చేయాలని కోరారు. చంద్రబాబువి విలువలేని రాజకీయాలు చేస్తున్నారని, అధికారం కోసం అనైతిక వ్యవహారాలు చేస్తున్నారని తెలిపారు. స్థానిక ఉప ఎన్నికల్లో అంతులేని అరాచకాలు చేశారని, అన్నింటినీ ఎదుర్కొని గట్టిగా నిలబడిన వారిని జగన్ అభినందించారు. అక్రమ కేసులతో వేధిస్తున్న అధికారులు, పోలీసులను తాము అధికారంలోకి వచ్చాక విడిచిపెట్టేది లేదని, వారు ఎక్కడున్నా, సప్త సముద్రాల అవతల ఉన్నా, రిటైర్ అయినా వదిలిపెట్టే ప్రసక్తి లేదని, వారిని తప్పకుండా సినిమా చూపిస్తామని జగన్ వెల్లడించారు. మరిన్ని విషయాలు ఆయన మాటల్లోనే..

స్థానిక సంస్థల్లో చంద్రబాబు అనైతిక చర్యలు: చిత్తూరు జిల్లా రామకుప్పంతో ఒక ఎంపీటీసీ చనిపోతే, ఉప ఎన్నిక జరిగింది. అక్కడ మొత్తం 16 మంది వైయస్సార్సీపీకి చెందినవారే. అయినా అక్కడ చంద్రబాబు తమ పార్టీ అభ్యర్థిని పోటీకి పెట్టి, 6 గురిని ఇక్కున్నుంచి లాక్కునే ప్రయత్నం చేయడంతో పాటు, మన పార్టీ ఎంపీటీసీలు ప్రయాణిస్తున్న వాహనాన్ని పోలీసుల ద్వారా అడ్డుకున్నారు. కోరం లేకపోయినా, కేవలం 6 గురు మాత్రమే అటువైపు వెళ్లినా, ఏకపక్షంగా డిక్లేర్ చేసుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా రొద్దం మండలంలో మొత్తం 15 ఎంపీటీసీలు వైయస్సార్సీపీకి చెందిన వారే. అక్కడ ఒకరు చనిపోతే ఉప ఎన్నిక జరిగింది. ఇక్కడా చంద్రబాబు దిక్కుమాలిన రాజకీయం చేశాడు. చెడిపోయిన రాజకీయాలకు దిక్సూచిలా పని చేస్తూ, మార్గం చూపాడు.

అవకాశం ఉన్నా తాడిపత్రి వదులుకున్నాం: నాడు కేవలం రెండే రెండు మున్సిపాలిటీల్లో టీడీపీకి మెజారిటీ వచ్చింది. తాడిపత్రి మున్సిపాలిటీలో మన పార్టీ వారు 16 మంది గెలిస్తే, టీడీపీ నుంచి 18 మంది గెలిచారు. అయినా వారిని లాక్కుని, ఆ ఛైర్మన్ పదవి పొందాలని చూడలేదు. అందుకే చివరకు అప్పుడు నేను మన తాడిపత్రి ఎమ్మెల్యేను నేను హౌజ్ అరెస్టు చేయించాను. దాంతో తాడిపత్రి మున్సిపాలిటీ ఛైర్మన్ పదవిని టీడీపీ గెల్చింది. మనం ఆనాడు అలా అంత విలువలతో కూడిన రాజకీయం చేస్తే.. ఇప్పుడు అదే తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యేను ఊళ్లోకి అడుగు పెట్టనీయడం లేదు. ఆయనవి, ఆయన అనుచరుల ఆస్తులు విధ్వంసం చేస్తున్నారు.

మళ్లీ వచ్చేది మనమే. సినిమా చూపిస్తాం: చూస్తుండగానే ఏడాది గడిచింది. కళ్లు మూసుకుని తెరిస్తే మూడేళ్లు గడుస్తాయి. మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే, ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ అప్పుడు వదిలిపెట్టబోము. మనం అధికారంలోకి వచ్చాక, వారందరికీ సినిమా చూపిస్తా. అది మామూలుగా ఉండదు అని వైయస్ జగన్ స్పష్టం చేశారు.

# ఏపీని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్గా మార్చేందుకు ప్రజా ప్రభుత్వం కృషి

- మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు జైత్రయాత్ర కొనసాగుతుంది
- స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపనున్న ఎల్ జి యూనిట్
- రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక తొలి ఎఫ్డిఐ శ్రీసిటీ ఎల్జి యూనిట్
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ
- ఎల్జి శ్రీసిటీ యూనిట్కు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ భూమిపూజ



తిరుపతి: రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... మేం ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు – ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దది. ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ఆవిష్కరణ పెట్టుబడిని కలిసే చోట, భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. ఛ5,000 కోట్లకు పైగా పెట్టుబడితో ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్ను తీసుకురావడమే గాక ఎపిని పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్ జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు గారి నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హాంగ్ జు జియోన్, , దాని విక్రేత కంపెనీల నాయకత్వ బృందాలు, భాగస్వాములందరికీ నేను హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను.

**మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం!**

ఫ్యాక్టరీ అధునాతన గృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన –సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదుఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను సృష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదు; మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఎల్ జి ప్రధాన యూనిట్ దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది. ముఖ్య విక్రేతలు అదనంగా ఛ839 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా మరో 690 కి పైగా ఉపాధి అవకాశాలను కల్పిస్తారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఇది కంపెనీకి ఒక కొత్త ఆవిష్కరణ కంటే ఆంధ్రప్రదేశ్ యువతకు కలల సాకార క్షణం. సప్లయ్ చైన్ ను మరింత బలోపేతం చేయడమేగాక దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే హైటెక్ యూనిట్. ఎల్ జి నాలుగు కీలక విక్రేత భాగస్వాములైన ఎకోరియా, కురోడా ఎలక్ట్రిక్, హేంగ్ సంగ్ ఇండియా, క్యుంగ్సంగ్ ప్రెసిషన్ అండ్ టేసంగ్ ఎలక్ట్రానిక్స్ భాగస్వామ్య శక్తి పురోగతికి పాస్పోర్ట్ లాంటివి. ఇది వారి ఉమ్మడి సహకార వృద్ధి శక్తిని చాటడమేగాక ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ తనను తాను ఎలా నిలబెట్టుకుంటుందో కూడా ప్రపంచానికి చూపిస్తుంది.

**వాణిజ్యానికి ఎపి గేట్లు తెరిచే ఉన్నాయ్!**

ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలు ఆంధ్ర ఆశయాన్ని నెరవేర్చినప్పుడు మాయాజాలం జరుగుతుంది. సంస్థ, దాని భాగస్వాములు కలిసి భారతీయ గడ్డపై –ఆధారిత తయారీ, స్మార్ట్ ఉత్పత్తి ప్రక్రియలు, ఎనర్జీ ఎఫిషియంట్ విధానాలు, అత్యాధునిక సాంకేతికతలను తీసుకువస్తున్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రపంచస్థాయి కేంద్రంగా ఎపిని మార్చాలనే మా ఆశయాన్ని ఎల్ జి సంస్థ ముందుకు తీసుకెళ్తోంది. శ్రీ సిటీ పారిశ్రామిక పురోగతికి ఒక చుక్కానిలా మారింది. ఇలాంటి ప్రాజెక్టులతో మేము మేము ఎపి భవిష్యత్తును నిర్మిస్తున్నాం, స్మార్ట్ ఉద్యోగాలను సృష్టిస్తున్నాం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నాం. భూసేకరణ, నిర్మాణం నుండి పూర్తి స్థాయి ఉత్పత్తి వరకు – ఈ ప్రాజెక్టు ప్రతి దశలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరవున మా నిరంతర మద్దతు అందిస్తాం. ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామికాభివృద్ధికి, అధునాతన ఆవిష్కరణలకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడానికి మేం కట్టుబడి ఉన్నాం. ఎంతో నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాకు 94% మెజారిటీతో మ్యాండేట్ ఇచ్చారు. ఉద్యోగాల కల్పనకు యువత మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది.

**ఎయిర్ పోర్టుకు డైరెక్ట్ కనెక్టివిటీ ఇస్తాం**

ఎల్జి యూనిట్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం, ఇక్కడ అనుబంధ యూనిట్లతోపాటు ఎల్జి సిటీ నిర్మించండి. రాబోయే నాలుగేళ్లలో శ్రీ సిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం తో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తాం. ఆంధ్రప్రదేశ్ వాణిజ్యానికి తమ ద్వారాలను తెరిచే ఉంటుంది, సరికొత్త ఆవిష్కరణల కోసం, మార్పుకోసం ఆతృతగా ఎదురుచూస్తోంది. పరస్పర విశ్వాసం, ఉమ్మడి శ్రేయస్సు, ప్రపంచాన్ని అనుసంధానించే సమిష్టి లక్ష్యంతో కూడిన ఈ భాగస్వామ్యాన్ని మనం కొనసాగిద్దాం. ఒక ప్రతిష్టాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ను ఎంచుకున్న ఎల్ జి ఎలక్ట్రానిక్స్ కు ధన్యవాదాలు. ఎల్ జి ఫ్యాక్టరీ ప్రతి యువ ఇంజనీర్, ప్రతి ఆశావహ సాంకేతిక నిపుణుడు, ప్రతి వ్యవస్థాపకుడికి కలల కర్మాగారంగా మారబోతోంది. మనం కలసికట్టుగా యంత్రాలు ఏర్పాటు చేసుకోవడం, ఉత్పత్తులను సాధించడమేగాక అవకాశాలను నిర్మించుకుందామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. భారత్ లో కొరియా రాయబారి లీ సియాంగ్ హూ మాట్లాడుతూ... గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సహకారంతో ఆంధ్రప్రదేశ్లో తమ దేశానికి చెందిన కియా కంపెనీ ఏర్పాటైంది, ఇప్పుడు ఎల్జి వస్తోంది. రాష్ట్రంలో పారిశ్రమల ఏర్పాటుకు అన్నివిధాల సహాయ, సహకారాలు అందిస్తున్న చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జు జియోన్, భారత్ లో కొరియన్ రిపబ్లిక్ రాయబారి లీ సియాంగ్ హో, ఎలక్ట్రానిక్స్ హోం సొల్యూషన్స్ సిఈఓ జేచియోల్ లియు, ఎకో సొల్యూషన్స్ సిఈఓ జే సంగ్ లీ, సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, గాలి భాను ప్రకాష్, పులివర్తి నాని, కోనేటి ఆదిమూలం, ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏపీఐఐసి వైస్ చైర్మన్ అభిషిక్త కిషోర్, కాన్సులేట్ జనరల్ (ఏపీ, తెలంగాణా) చుక్కపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### సత్యవేడులో మంత్రి నారా లోకేష్ 62వ రోజు ప్రజాదర్బార్



కూటమి ప్రభుత్వ పాలనలో సామాన్యుల సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా పనిచేస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. తన తిరుపతి జిల్లా సత్యవేడు పర్యటనలో రెండో రోజు ఉదయం స్థానిక సంత ప్రాంగణంలో 62వ ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారినుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని భరోసా ఇచ్చారు. మంత్రి లోకేష్ రాకను పురస్కరించుకుని పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు.

### అద్భుత ప్రతిభతో లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో స్థానం సంపాదించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



సత్యవేడు: తమ అద్భుత ప్రతిభతో లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన నలుగురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఈ మేరకు సత్యవేడులో ఉదయం నిర్వహించిన ప్రజాదర్బార్ లో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మంగళపల్లి జడ్పీ హైస్కూల్ కు చెందిన హేమ, పునీత్ సాయి, లహరి, రేవతి అనే విద్యార్థులు పై (ఢ) వాల్యూను ఒక్కొక్కరు 1000 డెసిమెల్స్ ను చూడకుండా చెప్పి లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లోకి ఎక్కారు. విద్యార్థుల ప్రతిభను ఈ సందర్భంగా మెచ్చుకున్న మంత్రి లోకేష్.. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# రాష్ట్రంలో పాకిస్తాన్ అక్రమ వలసదారులను ఎందుకు గుర్తించడం లేదు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో ఇప్పటివరకు ఎంతమంది అక్రమ వలసదారులను గుర్తించారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి సుభాష్ ప్రశ్నించారు. గురువారం బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ మీడియాతో మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్లోని పెహల్గాంలో పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదుల దాడిలో 26 మంది అమాయక టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇది దేశాన్ని కలిచివేసిన ఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దేశంలో ప్రతి పౌరుడికి భద్రత ఉండాలని కాంక్షిస్తూ మోదీ ప్రభుత్వానికి సంఘీభావం తెలిపారు.దీని తరువాత భారత సైన్యాన్ని సమన్వయం చేసి, భారతదేశం అంటే ఆషామాషీ కాదు.. ఒక కొత్త చాటిచెబుతూ.. ఆపరేషన్ సింధూర్ ను ప్రారంభించి, పాకిస్తాన్ దేశంలోని 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయించిన్నారు. ఈ చర్య ద్వారా నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం స్పష్టమైన సందేశం ఇచ్చింది. ఉగ్రవాద విషయంలో ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పింది. ఇది ఎన్డీయే ప్రభుత్వం పౌరుల భద్రతకు ఇచ్చే ప్రాధాన్యతను చూపుతుందన్నారు.అదేవిధంగా మన దేశంలో ఉన్న అక్రమ చొరబాటుదారులపై కఠినంగా వ్యవహరించడం ప్రభుత్వ విధానం. ఇది కేవలం స్వల్పకాలిక స్పందన కాదు, దేశ భద్రతను ప్రాధాన్యంగా తీసుకునే దీర్ఘకాలిక దృష్టికోణం అని స్పష్టం చేశారు. దేశంలో గత యూపీఏ ప్రభుత్వం అక్రమ చొరబాటుదారుల విషయంలో కనికరంతో, దయ చూపింది. దీంతో ఉగ్రవాద ఘటనల ద్వారా మూల్యం చెల్లించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఎంతమంది అక్రమ వలసదారులను గుర్తించారు? విదేశాల నుంచి ఇక్కడకు చదువు నిమిత్తం వచ్చి, ఉగ్రవాద ట్రైనింగ్ క్యాంపుల్లో చేరి, నెట్ వర్క్ లో భాగస్వామ్యమయ్యారు..? ఎంతమందిని పంపించారు? లేదా పంపించలేదా? అనే విషయంలో చర్యలు తీసుకోవడంలో పోలీసులు ఎందకు మెతక వైఖరి అవలంబిస్తోంది? అమిత్ షా ఆదేశాలతో అధికారుల హై-లెవల్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు, పూర్తి స్థాయిలో ఎదురుదాడి, ప్రూఫ్ ఆధారంగా లక్ష్యాలపై ప్రణాళిక రూపొందించారు. ఆపరేషన్ సింధూర్ తో పాకిస్థాన్ ఉగ్రవాదులను హతమార్చడం జరిగింది.

# చెరువులు ఆక్రమిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించం

● రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే నియంత్రించాల్సిన అవసరం లేదా? ● హైదరాబాద్ పరిరక్షణకే హైడ్రా ఏర్పాటు
● 1908 లో వచ్చిన వరదలు నిజాం ప్రభుత్వాన్ని కదిలించాయి ● ఆనాడు వరదల నివారణకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ల నిర్మాణం ● మన నగరాన్ని పునరుద్ధరించుకోవాలన్న ఆలోచనతోనే హైడ్రాను తీసుకొచ్చాం
● హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్ పరిరక్షణకు హైడ్రా ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. 1908 లో వచ్చిన వరదలు నిజాం ప్రభుత్వాన్ని కదిలించాయని పేర్కొన్నారు. గురువారం హైడ్రా పోలీస్ స్టేషన్లు ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైడ్రా విధ్వంసం ధర్మంలో భాగంగా హైడ్రా పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది అన్నారు. ప్రభుత్వం ఒక మంచి ఆలోచనతో చారిత్రక నగరం హైదరాబాద్ పరిరక్షణకు హైడ్రా ఏర్పాటు చేసింది
1908 లో వచ్చిన వరదలు నిజాం ప్రభుత్వాన్ని కదిలించాయి. ఆనాడు వరదల నివారణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ద్వారా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లను నిజాం నిర్మించారు. మన నగరాన్ని పునరుద్ధరించుకోవాలన్న ఆలోచనతోనే హైడ్రాను తీసుకొచ్చాం. బెంగుళూరులో చెరువులను పరిరక్షించుకోకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. ముంబై, చెన్నై వరదలతో సతమతమవుతున్న పరిస్థితి. కాలుష్యాన్ని నియంత్రించకపోవడంతో ఢిల్లీలో పార్లమెంట్ నుంచి పాఠశాల వరకు సెలవులు ప్రకటిస్తున్న పరిస్థితి. మెట్రో నగరాలు నివసించడానికి యోగ్యం కాని నగరాలుగా మారుతున్నాయి. ప్రకృతిని కాపాడుకోకపోతే హైదరాబాద్ లోనూ ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయి. అందుకే ఎవరేం అనుకున్నా హైడ్రాను తీసుకొచ్చాం. చెరువులు ఆక్రమిస్తే ఎంతటివారినైనా హైడ్రా ఉపేక్షించదు. హైదరాబాద్ లో చిన్న వర్షం వస్తే కాలనీలకు కాలనీలే మునిగిపోతున్నాయి. హైడ్రా అంటే కేవలం కూల్చివేతలే కాదు. రోడ్లపై నీరు నిలవకుండా, విద్యుత్ పునరుద్ధరణ జరిగేలా, వర్షం పడిన సమయంలో ట్రాఫిక్ ఫ్రీ ఫ్లో లైన్ చేసే బాధ్యతను హైడ్రా చూసుకుంటుంది. నగరంలో చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురయ్యాయి. కొందరు రోడ్లను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టారు. వీటిని నియంత్రించాల్సిన అవసరం లేదా? నగరాన్ని ఇలాగే నిర్లక్ష్యం వదిలేద్దామా? అందుకే హైడ్రాను ఏర్పాటు చేసుకున్నాం.
హైడ్రా ద్వారా చెరువులను కాపాడి వాటిని పునరుద్ధరిస్తున్నాం. చెరువులు , నాలాలను, మూసీని ఆక్రమించుకున్న వారికే హైడ్రా అంటే కోపం.
అలాంటి కొంతమంది మా నిర్ణయాలను వ్యతిరేకించినా? ప్రజలకోసం మేం వెనక్కి తగ్గేది లేదు. పునరుద్ధరించుకుంటామంటే కొందరికి బాధెందుకు? ప్రకృతిని కాపాడుకుంటామంటే కొందరికి దుఃఖం వస్తోంది? ఆక్రమణలు తొలగిస్తుంటే రియల్ ఎస్టేట్ పడిపోతుందని మాట్లాడుతున్నారు. అసలు మీ బాధ ఎంది? వాళ్ళు కడుపు నిండా విషం నింపుకుని ప్రభుత్వాన్ని ముందుకు వెళ్ళనివ్వకుండా చేస్తున్నారు.. ప్రజలకు మేలు జరగొద్దని చూస్తున్నారు..గుజరాత్ లో సబర్మతి, యూపీలో గంగా నది, ఢిల్లీలో యమునా నదిని వాళ్లు ప్రక్షాళన చేసుకుంటున్నారు. కానీ మేం మూసీని పునరుద్ధరణ చేస్తామంటే అడ్డుకుంటున్నారు. బీజేపీ నాయకులు చేస్తే కరెక్టు.. తెలంగాణలో కాంగ్రెస్ చేస్తే తప్పా? నాపై కక్ష ఉంటే నాపై చూపండి.. ప్రజలకు మేలు జరిగే పనులను అడ్డుకోవద్దు.. వారసత్వ సంపదను కాపాడుకుని నగరాన్ని పునరుద్ధరించుకుందాం.. హైడ్రా అధికారులకు నా సూచన.. పేదల పట్ల మానవీయ కోణంతో, సానుభూతితో వ్యవహరించండి.. పేదలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. పెద్దల పట్ల కఠినంగా వ్యవహరించండి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు

● పాకిస్థాన్ కవ్వింపు చర్యలను ఖండిస్తున్నాం
● భారత ప్రభుత్వం సరైన విధంగా వ్యవహరించింది
● త్రివిధ దళాలకు శుభాకాంక్షలు ● మంత్రి పొన్నం ప్రభాకర్




తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఆపరేషన్ సింధూర్ తరువాత కూడా పాకిస్తాన్ పశ్చతాప పడకుండా పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వైనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గురువారం హుస్నాబాద్లో మంత్రి మీడియాతో మాట్లాడారు. భారత ప్రభుత్వం సరైన విధంగా వ్యవహరించి నిన్న జరిపిన దాడులకు , ఆ పాత్ర పోషించిన త్రివిధ దళాలకు శుభాకాంక్షలు తెలుపుతున్న. రాజకీయాలు లేవు భారతదేశ సరిహద్దు అంతర్గత భద్రతకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ రాహుల్ గాంధీ నాయకత్వంలో స్పష్టంగా చెప్పింది. భారత ప్రభుత్వం చర్యలకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తూ ఇప్పటికే ప్రకటించింది.. అంతర్గతంగా భద్రంగా ఉండాలని సరిహద్దులకు సంబంధించి సరైన బుద్ధి చెప్పే విధంగా కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నాం. తెలంగాణ ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అందుబాటులో ఉండి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఎవరైనా సెన్సిటివ్ అంశాన్ని దుష్ప్రచారం చేస్తే కఠినచర్యలు ఉంటాయి. హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి గా హైదరాబాద్ కి సంబంధించి పోలీస్,రెవెన్యూ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటున్నాం. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చిన్న అనుమానాస్పద అంశం వచ్చిన పోలీసులకు చెప్పండి. సైనికులు ఉండే కంటోన్మెంట్ ఏరియా లు ఉన్నాయి వారికి అండగా ఉంటూ సహకరించాలి. నా జన్మదినం సందర్భంగా ఈ నియోజకవర్గంలో నన్ను గెలిపించి ఆశీర్వదించిన వారికి ధన్యవాదాలు. ఆ దేవుడి ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఆ భగవంతుడి శక్తిని ఇవ్వాలని వేసుకుంటున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే మృతి పార్టీకి తీరనిలోటు

ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డి మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపం వ్యక్తం సంతాపం వ్యక్తం చేశారు.రాజిరెడ్డి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.రాజిరెడ్డి గారు కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు. వారు లేని లోటు కాంగ్రెస్ పార్టీకి నష్టమని రాజిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రయత్నించారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలన వైఫల్యం



● కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట ● ప్రజలకు స్థానికంగానే మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు
● ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వల్ల 90 లక్షల కుటుంబాలకు లబ్ధి ● ప్రభుత్వ ఉద్యోగుల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ముందంది
● ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలన పూర్తి వైఫల్యం చెందిందన్నారు. గురువారం ఖమ్మం జిల్లా లో మెడికల్ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తోందని, ప్రభుత్వ ఉద్యోగుల అవసరాల తీర్చడంలో ముందుంటుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం మెడికల్, విద్యా రంగాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యం పాలిత రంగాలకు నూతన దిశను అందించడమే లక్ష్యంగా ఉందన్నారు.ఫామ్ హౌస్ లలో పడుకుని ఉన్న నాయకులు ఇప్పుడు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పదేళ్ల పాలనను గాలికి వదిలేశారని, అప్పులపై బరువు మోపి ఉద్యోగులకు తొలి తారీఖున జీతాలు కూడా ఇవ్వలేకపోయారని గుర్తు చేశారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు వ్యవస్థలను బలహీనపరిచారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు విశేషంగా నిధులు కేటాయించిందని చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో వైద్య రంగానికి పది సంవత్సరాల్లో ఖర్చు 5,950 కోట్లు కాగా, తమ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 11,482 కోట్లు ఖర్చు చేసిందన్నారు. కొత్తగా 8 మెడికల్ కళాశాలలు మంజూరు చేయడమేగాక, వాటికి శాశ్వత భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని వివరించారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచినందున రాష్ట్రంలోని 90 లక్షల కుటుంబాలకు ఉచిత వైద్యం లభ్యమవుతోందని తెలిపారు. పెండింగ్ బిల్లులు క్లియర్ చేసి, కొత్త ఆరోగ్య పాలసీలను అమలుచేస్తున్నామని తెలిపారు.విద్యార్థులకు ఉన్నత ప్రమాణాల బోధన కోసం ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి అనుమతి ఇచ్చామని, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల డైట్ చార్జీలు 40 శాతం , కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని తెలిపారు. విద్యా రంగాన్ని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఒక్కసారిగా రూ. 22,000 కోట్ల రుణమాఫీ చేసినట్టు పేర్కొన్నారు. ఎకరాకు రూ. 12,000 చొప్పున రైతు భరోసా కింద నిధులు జమ చేసినట్టు తెలిపారు. 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకు రూ. 12,500 కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం రూ. 9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభించామని తెలిపారు. ఇప్పటివరకు 57,000 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, త్వరలో మరో 30,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వనున్నామని తెలిపారు.అటవీ హక్కుల చట్టం ద్వారా భూములు పొందిన గిరిజన రైతులకు ఉచితంగా స్ప్రింక్లర్లు, సోలార్ విద్యుత్తు పరికరాలు, ఆయిల్ ఫామ్ సాగు కోసం అవసరమైన పరికరాలు అందించనున్నట్టు తెలిపారు. ఇందిరా గిరిజన వికాసం పేరిట రూ. 12,500 కోట్లు వెచ్చించనున్నట్టు తెలిపారు.ఖమ్మం జిల్లా ప్రజలు ఇకపై మెరుగైన మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు హైదరాబాద్ వెళ్లకుండానే స్థానికంగానే పొందగలరని పేర్కొన్నారు. మెడికల్ కళాశాల భవన నిర్మాణం వల్ల జిల్లాలో ఆరోగ్య రంగం మరింత బలోపేతం కానుందని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే సర్కార్ లక్ష్యం

● సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నదీ ఇదే ● పేదరిక నిర్మూలనలో బ్యాంకర్ల పాత్ర కీలకం ● బ్యాంకులను జాతీయం చేసిన ఇందిరాగాంధీ ● నాటి నుంచి ప్రజలకు చేరువైన బ్యాంకులు ● మహిళా సంఘాలకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి
● మహిళా సంఘాల తరపున మేము బ్యాంకులకు గ్యారెంటీ ఇస్తున్నాం
● పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క




తెలంగాణ బ్యూరోప్రతినిధిః బ్యాంకులల్లో స్వయం సహాయ సంఘాలు తీసుకున్న రుణాలను తిరిగి చెల్లిస్తున్నా..తిరిగి రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు భయపడుతున్నాయని, మహిళా సంఘాలు తీసుకునే ప్రతి పైసాను చెల్లిస్తామని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు.పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు సూటు బూట్లతో ఫ్యాషనబుల్ గా కనిపించి బ్యాంకులకు కన్నాలు వేస్తున్నారని తెలిపారు. గురువారం సెర్ప్ వార్షిక యాక్షన్ ప్లాన్ 2025-26 కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించిన మంత్రి సీతక్క. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత సమాచార దీపికను విడుదల చేసిన మంత్రి. కార్యక్రమానికి హాజరైన బ్యాంకర్లు, పి ఆర్ ఆర్ డి కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా ఆర్థిక సాధికారతకు ఆలంబనగా నిలుస్తున్న సెర్ప్ బ్యాంకు లింకేజీ వార్షిక కార్యాచరణ ప్రణాళిక ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత ఏడాది మహిళా సంఘాలకు లక్ష్యానికి మించి రుణ సదుపాయం కల్పించాం
అంతకుముందు ఏడాదితో పోలిస్తే అదనంగా గత ఏడాది రూ. 5 వేల కోట్ల రుణాలను ఇప్పించాం. ఇది మహిళా సంఘాల చరిత్రలో ఒక రికార్డు. గత ఏడాది యాక్షన్ ప్లాన్ ను విజయవంతం చేసుకున్నట్లుగానే.. ఈ ఏడాది యాక్షన్ ప్లాన్ విజయవంతం చేసుకుంటాం అన్న నమ్మకం ఉంది. యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా మహిళా సంఘాలకు రుణ సదుపాయం కల్పించేందుకు బ్యాంకర్ల సహకారం ఉండాలి. రుణాలను తిరిగి చెల్లించడంలో మహిళా స్వయం సహాయక బృందాలు తమ నిబద్ధతను చాటుకుంటున్నాయి. 98.5 శాతం లోన్లను రీపే చేసి రికార్డు సృష్టించాయి. మహిళా సంఘాల తరవున మేము బ్యాంకులకు గ్యారెంటీ ఇస్తున్నాం. మహిళా సంఘాలు తీసుకునే ప్రతి పైసాను చెల్లిస్తాం. మహిళా స్వయం సహాయక బృందాలు స్వయం ఉపాధి స్థాయి నుంచి సంపద సృష్టించే స్థాయికి ఎదిగాయి. పదిమందికి ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాయి. భర్తనీ ఆర్థికంగా ఆదుకునే స్థితికి ఎస్ హెచ్ జి లు చేరుకోవడం ఆనందంగా ఉంది. మహిళా సంఘాలు ప్రతి ఏటా తమ ఆర్థిక సామర్థ్యాన్ని పెంచుకొని ఎక్కువ మొత్తంలో తీసుకుంటున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాల్లో కోటి మంది సభ్యులను చేర్చే లక్ష్యంగా, అందరినీ కోటీశ్వరులుగా చేసే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఇందిరా గాంధీ బ్యాంకులను జాతీయం చేయకముందు బ్యాంకుల న్నీ పట్టణాలకే పరిమితమయ్యేవి. కొద్దిమంది పెట్టుబడిదారులకే రుణాలు ఇచ్చేవి
ఇందిరా గాంధీ పట్టుబట్టి బ్యాంకులను జాతీయ కరణ చేశారు. దాని ఫలితంగా బ్యాంకులు పల్లెల్లోకి తరలాయి.. పేదలకు మహిళలకు లోన్లు ఇస్తున్నాయి
అందుకే మా మహిళా శక్తి విధానానికి ఇందిరమ్మ పేరు పెట్టుకున్నాము. ప్రభుత్వాలు, బ్యాంకర్లు స్వయం సహాయక సంఘాలకు అండగా నిలవాలి.అప్పుడే సమాజ అభివృద్ధి సాధ్య పడుతుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో జిడిపిలో మహిళల భాగస్వామ్యం 40% ఉంటుంది.అది భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల జిడిపిలో మహిళల భాగస్వామ్యం 18 శాతానికి పరిమితమవుతుంది. అందుకే సంపద సృష్టిలో మహిళల పాత్ర పెంచేలా బ్యాంకర్లు, ప్రభుత్వం పనిచేయాలి. అప్పుడే దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది. మహిళలకు లోన్లు ఇవ్వడంలో బ్యాంకర్లు మానవీయంగా వ్యవహరించాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయి. మహిళలకు బ్యాంకులు ఇచ్చే రుణం పేదరికంపై రణంగా పనిచేస్తుంది. పేదరిక నిర్మూలన లో బ్యాంకర్ల పాత్ర కీలకం. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా పేదరికం ఉండడానికి ప్రధాన కారణం వడ్డీలే. బ్యాంకులు రుణాలు ఇవ్వకపోతే.. ప్రజలు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తారు. అడ్డగోలు వడ్డీలతో ప్రజలు అప్పలపాలవుతూ ఆస్తుల అమ్ముకుంటున్నారు. నేను విప్లవ సంఘంలో పనిచేసినప్పుడు మా మొదటి పోరాటం వడ్డీ వ్యాపారుల మీదే చేశాము. బారువడ్డీ చక్ర వడ్డీలతో ప్రజలను పీడిస్తుంటే ప్రజలను చైతన్యపరిచి తిరగబడ్డాము. ప్రజల వడ్డీల బాధ నేను స్వయంగా చూశాను. తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టలేక ఎస్టిలు భూములు రాసి ఇచ్చేవారు
ఏజెన్సీ ఏరియాలో వడ్డీల భరించలేక ఎంతోమంది రైతులు భూములు కోల్పోయారు. వడ్డీ వ్యాపారుల వల్ల ఎక్కువగా నష్టపోయింది ఎస్టీలే. అందుకే బ్యాంకులు అట్టడుగు వర్గాలు, పేదలకు లోన్లు ఇవ్వాలి. మహిళా సంఘాలకు బ్యాంకర్లు లోన్లు ఇవ్వండి. లోన్ తిరిగి కట్టలేని మహిళా సభ్యులకు ప్రభుత్వం రెండు లక్షల లోన్ బీమా తీసుకొచ్చింది. లోన్ బీమా స్కీం బ్యాంకులకు ధీమాగా నిలుస్తోంది. అందుకే బ్యాంకర్లు నిర్భయంగా లోన్లు ఇవ్వండి. మహిళా సంఘాలకు బ్యాంకర్లు ఇచ్చే లోన్లు దేశ ప్రగతికి ఉపకరిస్తుంది. అందుకే బ్యాంకర్లు సహకారాన్ని మరింత విస్తరించాలి. బ్యాంకు లోన్లకు దూరంగా ఉన్న వర్గాలను గుర్తించి లోన్లు ఇప్పించేలా గ్రామీణాభివృద్ధి అధికారులు కృషి చేయాలి. సంపద సృష్టిలో మహిళల భాగస్వామ్యం పెంచేలా పనిచేయాలి. ఈ ఆర్థిక సంవత్సరంలో మహిళా సంఘాలు తీసుకుబోయే మొత్తం రుణాలను తిరిగి చెల్లిస్తామని బ్యాంకర్లకు హామీ ఇస్తున్న నయా పైసా లేకుండా 100% రుణాలను మహిళా సంఘాలు చెల్లించే బాధ్యత నాదే. ఈ ఏడాది యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా మహిళా సంఘాలకు కొన సదుపాయం కల్పించి పేదరిక నిర్మూలనలో బ్యాంకర్లు తమ బాధ్యతను నెరవేర్చాలని మంత్రి సీతక్క తెలిపారు. గత ఏడాది మహిళా సంఘాలకు లోన్లు ఇవ్వడంలో టార్గెట్ రీచ్ అయిన బ్యాంకర్లను ప్రత్యేకంగా సన్మానించిన మంత్రి సీతక్క. అనంతరం లోన్లు తిరిగి చెల్లిస్తూ ఆర్థిక క్రమశిక్షణ ప్రదర్శిస్తున్న మహిళా స్వయం సహాయక సంఘాలను అభినందించి సత్కరించిన మంత్రి సీతక్క

**పి ఆర్ ఆర్ డి సెక్రెటరీ లోకేష్ కుమార్ :** ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళా స్వయం సహాయక బృందాల కార్యకలాపాలు మరింత విస్తరించి ఉన్నాయని పి ఆర్ ఆర్ డి సెక్రెటరీ లోకేష్ కుమార్ అన్నారు. 15 నుంచి 18 సంవత్సరాల వయసు గల బాలికలను బాలిక సంఘాలు ఏర్పాటు చేసి ఆరోగ్యం, పోషణ, సామాజిక పరిస్థితులు డిజిటల్ మోసాలు హ్యూమన్ ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తాం. 60 ఏళ్ళు పైబడిన వయోవృద్ధులకు నూతన గ్రూపులను ఏర్పాటు చేస్తున్నాం. పట్టణ ప్రాంతాల్లో నోటిఫైడ్ స్లమ్స్ లోనే కాకుండా, ఇతర ప్రాంతాల్లో ఎస్‌హెచ్‌జీ లను ఏర్పాటు చేస్తున్నాం. మహిళా స్వయం సహాయక సంఘా లు ఆర్థిక అంశాలతో పాటు సామాజిక, ఆరోగ్య అంశాలపై పని చేయాలని కోరారు.

**సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్ :** ప్రభుత్వ తోడ్పాటుతో మహిళా స్వయం సహాయక సంఘాలు ఎన్నో విజయాలను అందుకుంటున్నాయని సెర్ప్ సీఈవో దివ్యారాజన్ పేర్కొన్నారు. ఆ విజయాలను అందరికీ పంచాలి. మారుమూల ప్రాంతాలు, ఆదివాసి గూడాలోని ఎస్‌హెచ్‌జీ లకు బ్యాంక్స్ లోన్స్ ఇవ్వాలి. లోన్ రిపేమెంట్ లో తెలంగాణ మహిళా స్వయం సహాయక బృందాలు దేశంలో ప్రథమ స్థానంలో ఉన్నాయి. లోన్ రికవరీ కోసం బ్యాంకులకి ఎలాంటి ఖర్చు ఉండటం లేదు. బ్యాంకులు వసూలు చేస్తున్న ప్రాసెసింగ్ ఫీజును మహిళా సంఘాలకు చెల్లిస్తే మహిళా సంఘాలకు మరింత ఉపయోగంగా ఉంటుంది అన్నారు.

**బ్యాంకర్లు :** తెలంగాణ ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామని బ్యాంకర్లు తెలిపారు. రికవరీ రేట్ లో తెలంగాణ మహిళా సంఘాలు బాగా పనిచేస్తున్నాయి
గతంలో మాదిరిగా సొంత ఖర్చులకోసం కాకుండా వ్యాపారాల వృద్ధి కోసం మహిళా సంఘాలు మా రుణాలను సద్వినియోగం చేసుకోవడం శుభ పరిణామం
వార్షిక ప్రణాళిక నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తామ స్పష్టం చేశారు.

# ఘనంగా శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ మహోత్సవం

## తరలివచ్చిన భక్తజనం

## పట్టు వస్త్రాలు సమర్పించిన ఆమంచి నాగ పరిమళ శ్రీనివాసరావు దంపతులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం గంటలకు 04-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసి చతుస్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి వసంతోత్సవం నిర్వహించారు. ఉదయం చతురన్తసేవ, సాయంకాలం విమానక సేవ (సర్వభూపాల వాహన సేవ)పై అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారికి బలి ఉత్సవం జరిపిన పిమ్మట చతురన్తసేవ వైభవంగా నిర్వహించారు. సాయంకాలం సర్వభూపాల వాహనసేవ కూడా అత్యంత వైభవంగా నిర్వహింపబడినది. బ్రహ్మోత్సవాలలో ఈ రోజు ఉభయదాతలుగా తెలంగాణా రాష్ట్ర కుమ్మరి కులసంఘం వారు వ్యవహరించారు. హైదరాబాదు వాస్తవ్యులు అమంచి నాగపరిమళ-శ్రీనివాస రావు దంపతుల ఆధ్వర్యంలో అనేకమంది కుమ్మరి కుల పెద్దలు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పూజాద్రవ్యములు శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేదస్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి షోడశోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపనమండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి నారీమణులచే అమ్మవారికి కుంకుమార్చన జరుపబడిన తర్వాత హోమం జరిపారు. ఆ తర్వాత అమ్మవారికి చతురన్తసేవ నిర్వహించారు. సాయంకాలం విమానక సేవ (సర్వభూపాల వాహనసేవ) కూడా వైభవంగా నిర్వహించారు. బుధవారం కార్యక్రమాలకు తెలంగాణా రాష్ట్ర కుమ్మరి సంఘం పూజాదికములు నిర్వహింపజేయడమే గాక దాదావు 1500 మందికి మహాన్నదానం కూడా నిర్వహించారు. ఈ రోజు కార్యక్రమంలో పాల్గొన్న కుమ్మరి సంఘం ప్రముఖులలో అమంచి రాజ్ ప్రదీప్ అనసూయ, అమంచి అనిల్ కార్తీక్-రాజేశ్వరి, అమంచి. ధర్మరాజు-వందన, రాష్ట్ర ఉపాధ్యక్షులు అవునూరి రాంమూర్తి ప్రజాపతి, జిల్లా అధ్యక్షులు రుద్రవు కుమారస్వామి ప్రజాపతి, నాంపల్లి ప్రభాకర్, నాంపల్లి శ్రీనివాస్, ఇద్దగిరి రమేష్ మూర్తి, అవునూరి కుమారస్వామి, పాలడుగుల నాగరాజు, డాక్టర్ రాజ్ గోపాల్, సముద్రాల వెంకన్న, బాయికాడి కుమారస్వామి తదితరులతోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుండి కుమ్మరి కుల సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.




# బీసీలనే ఎన్నుకోండి



## బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ టి.చిరంజీవులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సాధారణంగా ఎన్నికలలో గెలువు గుర్రాలకి సీట్లు ఇవ్వడం రాజకీయ పార్టీలకు ఆనవాయితీ .మరి బీసీలకు ఇస్తే వారు గెలవరని మేము సీట్లు ఇవ్వడం లేదని చెప్పి రాజకీయ పార్టీలు ప్రతిసారి వ్యాఖ్యానించటం పరిపాటి.మీరు ఒకటి గమనించండి మన ఓట్లు 60 శాతం కానీ మన సీట్లు 15%.ఇట్లాంటి పరిస్థితుల్లో మన బీసీల రాజ్యాధికారము కాదు కదా,కనీసము మన సమస్యల గూర్చి మాట్లాడే నాధుడు మనకు కరువవుతారు.ముఖ్యంగా మనం మన బిసి నాయకులను కాపాడుకుంటే మనకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో మండల్ కమిషన్ ఏర్పాటు,అమలు ఉదాహరణ ద్వారా వివరిస్తాను మొట్టమొదటి బీసీ కమిషన్ను జవహర్లాల్ నెహ్రూ గారు 1953లో కాకా కాలేకర్ అధ్యక్షతన నియమించడం జరిగింది. అంబేద్కర్ గారు బీసీ కమిషన్ వేయనందుకు నిరసన తెలిపినందుకు అదేవిధంగా ఇతర కారణాలతో ఆయనతో విభేదించి 1951 లో రాజీనామా చేసినందుకు నెహ్రూ గారు ఈ కమిషన్ వేయటం జరిగింది.ఆ తర్వాత కాక కాలేకర్ 1955 లో నివేదిక ఇవ్వగా నెహ్రూ గారు ఆ నివేదికను పార్లమెంట్ ముందు పెట్టకుండానే 1961 లొ తిరస్కరించడం జరిగింది. అలాగే రాష్ట్రాలకు ఇక బిసి ల గూర్చి మీరే చూసు కోవాలని ఒక మెమో ఇచ్చి కేంద్రం చేతులు దులువు కోవటం జరిగింది.తరువాత కాలంలో బీసీల గురించి పట్టించుకున్న నాథుడే లేకుండ పోయాడు .1979 జనవరి 1 వ తేదీన మొరార్జీ దేశాయ్ గారు అ నాడు ఆయన కాబినెట్ లో ఉన్న సర్దార్ చరణ్ సింగ్ ,సోషలిస్టు లైన లాలూ ప్రసాద్ యాదవ్, రాజ్ నారాయణ,మధులిమయే,జార్జి ఫెర్నాండెజ్,బీపీమండల్ ,శరద్ యాదవ్ ల ఒత్తిడి మేరకు రెండో బీసీ కమిషన్ బీపీ మండల్ ఆధ్వర్యం లో నియమించడం జరిగింది. సర్దార్ చరణ్ సింగ్ గారు ఓబిసి కానప్పటికి ఆయన ఈ కమిషన్ వేయడానికి పట్టుబట్టడం జరిగింది. ఆరోజు ఈ బీసీ నాయకులు లేనట్టయితే మండల కమిషన్ నియమింపబడేది కాదు.కేంద్ర ప్రభుత్వం లొ బీసీ లకు ఉద్యోగాలు అందేవి కావు. అలాగే మండల కమిషన్ నివేదిక అమలుకు తీవ్ర మైన కృషి చేసినటువంటి వ్యక్తి మరో బిసి బిడ్డ శరత్ యాదవ్ గారు 1990లో వి.పి.సింగ్ గారి జనతాదళ్ ప్రభుత్వం లో భాగస్వామి.వి.పి.సింగ్ మండల్ కమిషన్ అమలు చేయ నట్లయితే తాను రాజీనామా చేసి ఆగస్ట్ తొమ్మిదో తారీఖు 1990 న దేవిలాల్ జంతర్ మంతర్ లొ చేపట్టిన ధర్నా లొ పాల్గొంటానని చెప్పి వి.పి.సింగ్ మెడ పై కత్తి పెట్టి నిలదీయడంతోగత్యంతరం లేక అనివార్య పరిస్థితుల్లో వి.పి.సింగ్ ఆగస్టు 6 1990 న క్యాబినెట్ సమావేశ మేర్పాటు చేసి ఉద్యోగాలలో 27%రిజర్వేషన్ అమలు పరుస్తామని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆగస్టు 12న మెమో ఇవ్వడం జరిగింది. మిత్రులారా ఇక్కడ మీకు తెలియజేస్తున్నది ఏమిటంటే మనకు పార్లమెంట్లో ఆ నిబద్ధత గల బీసీ నాయకులు లేనట్టయితే మండల కమిషన్ వుట్టుక,అమలు రెండు ఉండేటివి కావు.బీసీలకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలలో ,విద్యలో 27% రిజర్వేషన్లు ఉండేవి కూడా కావు. అలాగే రాష్ట్రం లొ బిసి రిజర్వేషన్ల కు శివ శంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, గౌతు లచ్చన్న, బొజ్జం నరసింహులు తదితరులు ఎందరో ఉన్నారు. మండల్ కమిషన్ కాలపరిమితి పెంచటములో గాని,అమలు పరచడములో వీపీ సింగ్ కు సహకరించటములో శివ శంకర్ గారి వారి పాత్ర అమోఘం. సామాజిక న్యాయాన్ని బీసీ లకు అందించటములో కర్పూరి ఠాకూర్ ,అన్నా దురై,కరుణా నిధి లాంటి నాయకులెందరో ఈ దేశం లో గలరు. బిసి ల కు సామాజిక న్యాయం, మన నాయకులు ఉన్నత స్థానాలలో ఉన్నప్పుడే జరిగింది. మనం మన నాయకులను కాపాడుకున్నప్పుడే మన మనుగడకు ఆస్కారం ఉంటుంది ,మన సమస్యలకు పరిష్కారముంటుంది అనే విషయాన్ని గుర్తుంచు కోవాలి .అందుకు మనం చేయాల్సింది. ఎన్నికల్లో కచ్చితంగా మన ఓటు మన బీసీ అభ్యర్థికి వేయాలి .ఆ బీసీ అభ్యర్థి మన ఏ పార్టీకి చెందినవాడైనప్పటికిని వారిని గెలిపించుకుంటే ఎంతో కొంత బీసీలకు సేవ చేసే అవకాశం ఉంటుంది ,మనం మన ఓట్లు అగ్రకుల వారికి వేసి మనకు పని చేయమని అడిగితే వారు చేయరు, వారి కులాల వారికి చేసుకుంటారు. చివరికి మన పరిస్థితి దున్న పోతు కు గడ్డి పెట్టి గేదెకు పాలు పితికిన్నట్లు ఉంటుంది. ఈ విషయాన్ని అర్థం చేసు కోవాలి. అలాగే మన రాష్ట్రంలో చాలా సందర్భంలో మనమే చెప్పుడు మాటలు విని,ఇతరత్రా ప్రయోజనాలకో బీసీ నాయకులను మనమే ఓడ గొడుతున్నాము. పార్టీ అనుబంధం చూడ కండి.మన బీసీ అభ్యర్థి అయితే చాలు కచ్చితంగా మనం ఓటు వేయాలి. ముస్లిం ల ను చూసి నేర్చు కొండి వారిని ఎన్ని విధాలుగా మభ్య పెట్టిన వారి మతము వారికే వేసుకుంటారు .దయ చేసి ఇక్కడ కులాన్ని చూడ కండి.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
GHMC
డైరెక్టర్ వారి కార్యాలయం, అర్బన్-బయో-డైవర్సిటీ వింగ్, GHMC, హైదరాబాద్
నోటిఫికేషన్ నెం.03/DUB/GHMC/2025 తేదీ: 08-05-2025
**పని పేరు:** GHMC లోని అర్బన్ బయోడైవర్సిటీ విభాగానికి సేకరణ కోసం ప్లాంట్ మెటీరియల్ కోసం యూనిట్ రేట్ల స్థిరీకరణ మరియు స్పెసిఫికేషన్ యొక్క ప్రామాణీకరణ. Eoi **డాక్యుమెంట్స్ తేదీ:** 09-05-2025 మ॥ 1.00 గం॥ల నుండి 26-05-2025 మ॥ 2.00 గం॥ల వరకు. http:www.ghmc.gov.in & http:tender.telangana.gov.in వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. Eoi **డాక్యుమెంట్ సమర్పించుటకు చివరి తేదీ:** 26-05-2025 మ॥ 3.30 గం॥లకు.
**అధికారి పేరు మరియు చిరునామా:** డైరెక్టర్, అర్బన్ బయోడైవర్సిటీ, GHMC, ఇందిరా పార్క్, లోయర్ ట్యాంక్‌బండ్ రోడ్, హైదరాబాద్, సెల్:8712013117 & 9989094471.
సం/- డైరెక్టర్, అర్బన్ బయోడైవర్సిటీ వింగ్, GHMC
DIPR.RO.No.1556-PP/CL/Advt/1/2025-26 , Dt: 08-05-2025




## జగన్ కి ఇది హెచ్చరికా ?

రాజకీయాల్లో అధికారం ఎంత వేగంగా దక్కుతుందో, అదే స్థాయిలో అది ఎప్పుడైనా కుప్పకూలే అవకాశం ఉంది. దానికి ఉదాహ రణగా గాలి జనార్దన్ రెడ్డి చెప్పొచ్చు. ఓ శక్తివంతమైన వ్యాపార వేత్తగా, రాజకీయ నాయకుడిగా ఎదిగిన గాలి జనార్దన్ రెడ్డికి తాజాగా ఏడేళ్ళ జైలు శిక్ష పడటం మాత్రం అవినీతివరమైన రాజకీయ నాయకులకు ఒక హెచ్చరికగా మారింది. ఇది కేవలం వ్యక్తిగత విచారణ కాదు, న్యాయ వ్యవస్థ ఎవరిని ఉపెక్షించదు అని చెప్పే ఒక హెచ్చరికగా కూడా మారింది.గాలి జనార్దన్ రెడ్డితో పాటు శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్లతో పాటు ఓఎంసీ కంపెనీని దోషులుగా తేల్చింది. ఇందులో %గా%-1గా ఉన్న శ్రీనివాసరెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష పడగా, మిగిలిన నిందితులకూ 7 ఏళ్ల జైలు శిక్షను విధించింది. ఓఎంసీ కంపెనీకి లక్ష జరిమానా కూడా విధించింది. కర్ణాటక, అనంతపురం సరిహద్దుల్లో ఐరన్ ఓర్ను ఇష్టం వచ్చినట్లుగా తవ్వేసి ఎగుమతి చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర సరిహద్దులను కూడా చెరిపేశారని సీబీఐ కేసులు నమోదు చేసింది. 2009లో సీబీఐ ఈ వ్యవహారంలో విచారణ చేపట్టగా,అప్పటి సీబీఐ జేడీ లక్ష్మీనారా యణ గాలి జనార్దన్ రెడ్డిని బళ్లారి నుంచి అరెస్టు చేసి తీసుకు వచ్చారు. దాదాపు రెండేళ్లకుపైగా జైల్లో ఉన్న తర్వాత గాలి జనార్దన్ రెడ్డికి బెయిల్ వచ్చింది. గనుల దోపిడీ జరిగిన సమయంలో మంత్రి గా ఉన్న సబితా ఇంద్రారెడ్డి ఈ కేసు నుంచి బయటపడ్డారు. ఆమెను నిర్దోషిగా ప్రకటిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. అలాగే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కృపానందను కూడా నిర్దోషిగా విడుదల చేసింది. మరో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని గతంలోనే హైకోర్టు డిశ్చార్జ్ చేసింది. దీంతో ఈ కేసు నుంచి వీరు సురక్షితంగా బయటపడ్డారు.

ఇకపోతే ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఇది ఒక హెచ్చరికా? ఎందుకంటే వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చినప్పుడు ఆయనను చూసే విధానం ఒక రాజ కీయ వారసుడిగా ఉండేది. అయితే, ఆయన తండ్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి మరణం తరువాత, రాజకీయాలన్నీ మారిపోయాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి విడిపోయిన జగన్, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి బలమైన మద్దతును సాధించాడు. కానీ అదే సమయంలో ఆయనపై సిబిఐ దర్యాప్తులో అక్రమ ఆస్తుల కేసులు ప్రారంభమయ్యాయి.

ఆ కేసుల్లో ప్రధానంగా క్విడ్ ప్రొ కో ఆరోపణలు వచ్చాయి. అనగా, జగన్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన వ్యాపార సంస్థలు, జగన్ తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాలకుల నుంచి ప్రయోజనాలు పొందినట్లు ఆరోపణ. ఈ మొత్తం వ్యవహారం కోట్లు, అకౌంట్ల లావాదేవీలు, ఫేక్ కంపెనీలు, విదేశీ పెట్టుబడుల లింకుల చుట్టూ తిరిగింది. జగన్ కూడా 2012లో అరెస్టయి, దాదాపు 16 నెలలు జైలులో గడిపి తరువాత బెయిల్పై బయటకి వచ్చారు.

జగన్ను చాలా మంది పార్టీ సభ్యులు "ఒంటరి నాయకుడు"గా పేర్కొంటారు. పార్టీ నిర్ణయాల్లో ఇతరుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం, కుటుంబ సభ్యులతో విభేదాలు – ఇవన్నీ జగన్ రాజకీయ శైలిలో భాగమయ్యాయి. ఆయన తల్లి విజయమ్మ మరియు సోదరి షర్మిలతో వచ్చిన రాజకీయ అంతర్వేదనలు, వైఎస్ కుటుంబాన్ని రెండు భాగాలుగా విడదీసాయి.

ఇక తాజాగా వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్ భార్య భారతి పేరు చర్చల్లోకి రావడం, రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. ఇది కేవలం కుటుంబ కలహం కాదు, జగన్ భవిష్యత్తు రాజకీయాలను ప్రభావితం చేసే అంశం కావచ్చు. ఇప్పుడు తలెత్తే ప్రశ్న ఒక్కటే –జగన్ కి కూడా గాలి జనార్ధన్ రెడ్డి గతి తప్పదా ? జగన్ పై ఉన్న కేసులు, ఆయన నాయకత్వంపై వచ్చిన విమర్శలు, కుటుంబ విభేదాలు, పార్టీ సభ్యుల నిరసనలు %–% ఇవన్నీ చూసినప్పుడు, అది పునరావృత రాజకీయ కథగా మారే ప్రమాదం ఉంది. జగన్ భవిష్యత్తు కష్టతరంగా మారితే, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం ఎవరి చేతుల్లోకి వెళ్తుంది? కుటుంబంలో వారసత్వానికి ఎటువంటి భరోసా లేదు – భారతి ఆరోపణల మధ్య, షర్మిల రాజకీయంగా దూరం, విజయమ్మ వేరుపడటం చూస్తే, పార్టీ భవిష్యత్తు ఖచ్చితంగా గందరగోళంగా మారే అవకాశం ఉంది. అంబటి రాంబాబు, పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి వంటి నాయకులు సీనియర్లు అయినా, పౌర మద్దతు పరంగా జగన్ స్థాయిలో లేరు.

జగన్ కుటుంబంలో విభేదాలు ఎక్కువగా బయటపడిన సందర్భం ు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు. ఈ కేసులో జగన్మోహన్ రెడ్డి భార్య భారతి పేరు కూడా ఆరోపణల జాబితాలో వాలిచిన నేపథ్యంలో రాజకీయంగా, నైతికంగా జగన్ స్థానం తీవ్రంగా దెబ్బతిన్నదనే చెప్పాలి. ఇది అతని పార్టీ పై ప్రభావం చూపుతోంది. వైఎస్ఆర్టీపీని షర్మిల ఏర్పాటు చేయడం, తెలంగాణలో కాంగ్రెస్లో చేరడం, తద్వారా జగన్కు ప్రత్యర్థిగా ఎదగడం, ఈ సంక్షోభాన్ని మరింత లోతుగా మార్చింది.జగన్ తర్వాత పార్టీని ఎవరు నడిపించగలరు? తల్లి విజయమ్మ రాజకీయంగా విరమించినట్లే, షర్మిల ప్రత్యర్థి శిబిరంలోకి వెళ్లిపోయారు. భారతి మీద అభియోగాలు పెరుగుతున్న వేళ ఆమె కూడా సహజంగా అర్హత కోల్పోతారు. మరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తదుపరి నాయకత్వం ఎవరు? ఇవి వైఎస్సార్ అభిమానులను కలవరపెడుతున్న ప్రశ్నలు.ఏదేమైనప్పటికీ రాజకీయ నేరస్తులపై న్యాయ వ్యవస్థ ఉక్కుపాదం మోపడం మాత్రం శుభసూచకమే!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఆపరేషన్ సిందూర్ -భారత్ ఉగ్రవాద సంహారం!

తేజస్వి
హైదరాబాద్

- భారత్ నుంచి పాకిస్తాన్ విడివడిన తర్వాత ఏడు భీకర దాడులు
- పహల్గాం ఉగ్రవాద దాడికి భారతదేశం ప్రతీకారం
- 23 నిమిషాల పాటు కొనసాగిన భారత వాయుసేన ఆపరేషన్
- ఏఏ ఎస్ ఎం హేమర్ బాంబులతో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలే లక్ష్యం
- దాడుల్లో మరణించిన మసూద్ అజర్ కుటుంబ సభ్యులు

ఆపరేషన్ సింధూర్ అనేది 2025 ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రవాద దాడికి భారతదేశం ప్రతీకారంగా చేపట్టిన సైనిక చర్య. ఈ దాడిలో 26 మంది పర్యాటకులు, ప్రధానంగా హిందూ మతస్థులు, ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు ప్రతిగా, భారత్ మే 7న పాకిస్తాన్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై గగనతల దాడులు నిర్వహించింది .

ఆపరేషన్ సింధూర్ మే 7, 2025న తెల్లవారుజామున ప్రారంభమైంది. భారత వాయుసేన 23 నిమిషాల పాటు కొనసాగిన ఈ ఆపరేషన్లో, రఫేల్ యుద్ధ విమానాలు స్కాల్ప్ మిస్సైళ్లు మరియు ఏఏ ఎస్ ఎం హేమర్ బాంబులతో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ స్థావరాలు పాక్ ఆక్రమిత కాశ్మీర్లోని ముజఫరాబాద్, కోట్లి మరియు పాకిస్తాన్లోని బహావల్పూర్, మురిద్కే, సియాల్కోట్, భింబర్ వంటి ప్రాంతాల్లో ఉన్నాయి .భారత ప్రభుత్వం ప్రకారం, ఈ దాడుల లక్ష్యం లష్కరే తోయిబా (ఎల్ ఈటి) మరియు జైష్-ఎ-మహ్మద్ (జేఈఎం) వంటి ఉగ్రవాద సంస్థల శిబిరాలు. ముఖ్యంగా, బహావల్పూర్లోని జైష్-ఎ-మహ్మద్ ప్రధాన కార్యా ల యం మరియు మురిద్కేలోని లష్కరే తోయిబా కేంద్రాలు ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. ఈ దాడుల్లో మసూద్ అజర్ కుటుంబ సభ్యులు సహా పలువురు ఉగ్రవాదులు హతమయ్యారని భారత వర్గాలు పేర్కొన్నాయి .

**భారత్ దాడి చేసిన తొమ్మిది కేంద్రాలు :**

**బహావల్పూర్:** ఇది జైషే ఈ మొహమ్మద్ ప్రధాన కార్యాలయం. పాకిస్థాన్లోని పంజాబ్లో బహావల్పూర్ ఉంది. ఈ ఆపరేషన్లో ఇదే ప్రధాన టార్గెట్. జైషే ఈ మొహమ్మద్ ప్రధాన కార్యాలయం ఈ సిటీలోనే ఉన్నది. ఆ ఉగ్ర సంస్థకు మసూద్ అజార్ నేతృత్వం వహిస్తున్నారు. ఇండియాలో జరిగిన అనేక ఉగ్ర దాడులకు ఆ సంస్థతో లింకు ఉన్నది. 2001లో పార్లమెంట్పై జరిగిన దాడి, పుల్వామా సూసైడ్ బాంబింగ్కు లష్కరే సంస్థే ప్రధాన కారణం.

**ముర్దికే:** ఇది లష్కరే తోయిబా బేస్ క్యాంపు శిక్షణ కేంద్రం. లాహోర్కు ఉత్తరం వైపున 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. లష్కరే తోయిబాకు ఇదో ముఖ్య కేంద్రం. ఇక్కడే లష్కరే కు చెందిన జమాత్ ఉద్ దవా వింగ్ ఉంది. సుమారు 200 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. ముర్దికే కేంద్రంలో శిక్షణ ప్రాంతాలు, లాజిస్టిక్ సపోర్టు కేంద్రాలు, ఉపదేశ కేంద్రాలు ఉన్నాయి. 2008 ముంబై దాడులకు చెందిన ఉగ్ర శిక్షణ ఇక్కడే జరిగినట్లు భావిస్తున్నారు.

**కోట్లీ:** ఇది బాంబర్ ట్రైనింగ్, టెర్రర్ లాంచ్ బేస్. పాక్ ఆక్రమిత కశ్మీర్లో కోట్లీ కేంద్రం ఉన్నది. సూసైడ్ బాంబర్లు, చొరబాటుదారులకు ఇక్కడే శిక్షణ జరుగుతుంది. ఇక్కడ ఒకేసారి 50 మంది ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చే సామర్థ్యం ఉన్న వసతులు ఉన్నాయి.

**గుల్పూర్:** రాజౌరీ, పూంచ్ జిల్లాల్లో జరిగే దాడులకు ఈ కేంద్రం లాంచ్ప్యాడ్లా పనిచేస్తుంది. జమ్మూకశ్మీర్లోని ఆ రెండు జిల్లాల్లో జరిగే దాడులకు గుల్పూర్ను ఉగ్రవాదులు కేంద్రంగా మార్చుకున్నట్లు గుర్తించారు. 2023, 2024 సంవత్సరాల్లో ఇక్కడ నుంచే ఎక్కువ దాడులు జరిగాయి. భారతీయ భద్రతా కాన్వాయ్లు, పౌర కేంద్రాలను ఇక్కడ నుంచి ఉగ్రవాదులు టార్గెట్ చేసినట్లు భావిస్తున్నారు.

**సవాయి:** కశ్మీర్ లోయల్లో జరిగే దాడులకు ఇక్కడ ఉన్న లష్కరే క్యాంపుకు లింకు ఉన్నది. ఉత్తర కశ్మీర్లో జరిగే దాడులకు సవాయి క్యాంపుతో లింకు ఉన్నట్లు గుర్తించారు. సోన్మార్గ్, గుల్మార్గ్, పెహల్గామ్లో జరిగే దాడుల్లో సవాయి ఉగ్ర క్యాంపుతో లింకు ఉన్నది.

**సర్జల్, బర్నాలా:** చొరబాటుదారులకు ఇవి కేంద్రాలు.. అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖకు దగ్గరగా ఉన్నాయి. సర్జల్, బర్నాలా కేంద్రాలు.. చొరబాటుదారులకే ముఖ్య కేంద్రాలుగా భావిస్తున్నారు.

**మెహమూనా ఉగ్ర కేంద్రం:** హిజ్బుల్ ముజాహిద్దిన్ ఇక్కడ ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. సియాల్కోట్ కు సమీపంలో ఈ క్యాంపు ఉన్నది. ఉగ్ర సంస్థ హిజ్బుల్ ముజాహిద్దిన్ దీన్ని వాడుతున్నది. కశ్మీర్లో చాన్నాళ్ల నుంచి ఈ క్యాంపు యాక్టివ్గా ఉన్నది. నిజానికి ఈ గ్రూపు ప్రస్తుతం తన కార్యకలాపాలను తగ్గించినా.. దాని ఆనవాళ్లు ఉన్నాయన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**బిలాల్ క్యాంపు..** జేషే మొహమ్మద్కు చెందిన మరో ల్యాంచ్ప్యాడ్ ఇది. దీన్ని కూడా గత రాత్రి దాడిలో ధ్వంసం చేశారు. చొరబాటుకు పాల్పడడానికి ముందు ఉగ్రవాదులు ఇక్కడే బస చేస్తారు. భారతీయ




భూభాగంలోకి చొరబాడేందుకు ఈ క్యాంపును తుది ట్రాన్సిట్ పాయింట్గా భావిస్తారు.

**ఇక ఈ నేపథ్యంలో గతంలో భారత్ పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధాలు, దాడులను చూద్దాం.**

భారత్ నుంచి పాకిస్తాన్ విడివడిన తర్వాత ఇప్పటికి చెప్పుకోదగిన 7 దాడులు జరిగాయి. 1947లో భారత్ విభజన జరిగిన తర్వాత ఏకంగా మూడు యుద్ధాలు జరిగాయి. మిగతావన్నీ దాడులుగా పరిగణించ వచ్చు. 1947 తర్వాత భారత్ పాకిస్తాన్పై చేసిన ప్రధానమైన దాడుల (స్ట్రైక్స్ ) లేదా సైనిక చర్యలు (మిలిటరీ స్ట్రైక్స్ ) క్రింది విధంగా ఉన్నాయి. ఇవన్నీ అధికారికంగా ప్రకటించినవే.

**భారత్ పాకిస్తాన్పై చేసిన ముఖ్యమైన దాడులు ఇవే.**

**మొత్తం ప్రధానమైన దాడులు: 7**

మూడు యుద్ధాలు (1947-48, 1965, 1971) ఒక పరిమిత యుద్ధం

**1. 1947-48 – మొదటి ఇండో-పాకిస్థాన్ యుద్ధం.** ఇది కాశ్మీర్ కోసం జరిగింది. పాకిస్తాన్ తొలుత దాడి చేసి ఆ తర్వాత మట్టికరిచింది. భారత సైన్యం జమ్మూ కాశ్మీర్ రక్షణ కోసం యుద్ధం చేసి గెలిచింది.

**2. 1965 – రెండో ఇండో-పాకిస్థాన్ యుద్ధం.** పాకిస్తాన్ 'ఆపరేషన్ జిబ్రాల్టర్' ద్వారా కాశ్మీర్లోకి చొరబడింది. పాక్ దాడిని భారత్ సమగ్రంగా తిప్పికొట్టింది. పాక్ పై విజయం సాధించింది.

**3. 1971 – మూడో ఇండో-పాకిస్థాన్ యుద్ధం.** ఇది బంగ్లాదేశ్ విముక్తి ఉద్యమం. తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్) ప్రజలపై దురాగతాలు సాగిస్తున్న నేపథ్యంలో ఈ యుద్ధం జరిగింది. బంగ్లా విముక్తి పోరాట యోధుల తరపున భారత్ నిలబడింది. శరణార్థుల సమస్య నేపథ్యంలో భారత సైన్యం దాడి చేసి బంగ్లాదేశ్ను విముక్తం చేసింది.

**4. 1999 – కార్గిల్ యుద్ధం.** పాకిస్తాన్ సైనికులు, ముజాహిదీన్లు (ఉగ్రవాదులు) సరిహద్దు రేఖ దాటి వచ్చి (ఎల్ ఓ సి ) కార్గిల్లో స్థావరాలు ఏర్పాటు చేశారు. భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్' పేరుతో వారిని వెనక్కి తరిమి కొట్టింది.

(1999 కార్గిల్) మూడు ప్రత్యేక దాడులు (2016, 2019, 2025) ఇవి ప్రభుత్వ అధికారికంగా ప్రకటించినవి.

మాక్ డ్రిల్స్ : విపత్తులు ఏ సమయంలోనైనా సంభవించవచ్చు, అవి సహజ విపత్తులు కావచ్చు లేదా మానవ నిర్మిత సంఘటనలు కావచ్చు. భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, వరదలు, ఉగ్రవాద దాడులు వంటి సంఘటనల సమయంలో సన్నద్ధత, సమర్థవంతమైన ప్రతిస్పందన చాలా ముఖ్యమైనవి. ఇలాంటి పరిస్థితుల్లో మాక్ డ్రిల్స్ ఒక కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి అత్యవసర పరిస్థితులను అనుకరించి రూపొందించ బడిన శిక్షణా కార్యక్రమాలు, ఇవి ప్రజలు, సంస్థలు, మరియు అధికారులు ఎంత స్థాయిలో స్పందించగలరో పరీక్షిస్తాయి.

మాక్ డ్రిల్ అనేది ఒక రకాల శిక్షణ కార్యక్రమం, ఇది అత్యవసర పరిస్థితుల్లో మనం ఎలా స్పందించాలో తెలుసుకోవడంపై దృష్టి పెట్టి నిర్వహించబడుతుంది. దీని ద్వారా విపత్తు సమయంలో ప్రజలు, సంస్థలు, అధికారులు ఎలా సమర్థంగా స్పందించవచ్చు అనేది ప్రాక్టికల్గా పరీక్షించబడుతుంది. భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, వరదలు, ఉగ్రవాద దాడులు వంటి వివిధ సందర్భాలు అనుకరించి ఈ శిక్షణలు నిర్వహించబడతాయి. ఇది ప్రజలు, సంస్థలు, మరియు అధికారుల సన్నద్ధతను మెరుగుపరిచే లక్ష్యంతో చేస్తారు.

ఈ మాక్ డ్రిల్స్ యొక్క ముఖ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయి. మొదటగా, ఇవి ప్రజలకు అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పిస్తాయి, తద్వారా వారు గందరగోళంలో పడకుండా సమయానికి ప్రతిస్పందించగలుగుతారు. ఉదాహరణకు, భూకంప మాక్ డ్రిల్ సమయంలో భద్రతా ప్రదేశాలకు చేరడం, తలను కాపాడుకోవడం వంటి ప్రాథమిక చర్యలు పాఠ్యాలు అవుతాయి. రెండవది, ఈ డ్రిల్స్ అగ్నిమాపక, పోలీసు, వైద్య బృందాల సమన్వయాన్ని మెరుగుపరుస్తాయి, ఇది వ్యాసం సమయంలో అత్యవసర సేవలు సమర్థవంతంగా అందించడంలో సహాయపడుతుంది.

ఇక, మాక్ డ్రిల్స్ ద్వారా సంస్థలు మరియు సమాజాలు తమ విపత్తు నిర్వహణ ప్రణాళికలను పునరాలోచించుకుని వాటి లోపాలను సరిచేయగలుగుతాయి. ఇది భవిష్యత్తులో సంభవించే వివిధ సంఘటనలకు సమర్థవంతంగా స్పందించేందుకు సహాయపడుతుంది. ప్రభుత్వాలు ఈ తరహా డ్రిల్స్ నిర్వహించడం ద్వారా ప్రజల భద్రతను మరియు సమర్థవంతమైన ప్రతిస్పందన వ్యవస్థలను ఏర్పాటుచేస్తాయి. భారతదేశంలో, విపత్తులు సాధారణంగానే సంభవిస్తుంటాయి. భూకంపాలు, వరదలు, సునామీలు వంటి సహజ విపత్తులు తరచూ జరుగుతుంటాయి. వాటిని ఎదుర్కొనడానికి ప్రభుత్వాలు జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్డిఎంఏ) ద్వారా సన్నద్ధతను ప్రోత్సహించేందుకు మాక్ డ్రిల్స్ నిర్వహిస్తుంటాయి. ఈ డ్రిల్స్ ప్రభుత్వానికి ప్రజల మధ్య అవగాహన పెంచడానికి, భద్రతా వ్యవస్థను మెరుగుపర్చడానికి సహాయపడతాయి.

ఈ శిక్షణా కార్యక్రమాలు ప్రజలతో సహా అన్ని ప్రాంతాల్లో విపత్తుల సమయంలో సమర్థవంతంగా స్పందించే సామర్థ్యాన్ని పెంచతాయి. పాఠశాలలు, కార్యాలయాలు, గ్రామీణ ప్రాంతాలు ఈ డ్రిల్స్ ద్వారా తమ బాధ్యతలను తెలుసుకుంటాయి. ఇది సమాజంలో ఐక్యతను మరి యు సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. విపత్తు సమయంలో పొరుగువారుతో సహా, స్థానిక సంస్థలు కలిసి పనిచేయడానికి అవగాహన పెరుగుతుంది. దీర్ఘకాలంలో, ఈ శిక్షణా కార్యక్రమాలు సమాజాన్ని మరింత సుస్థిరమైన, బలమైన వ్యవస్థగా మార్చగలుగుతాయి.మాక్ డ్రిల్స్ కేవలం శిక్షణ కాదు, అవి ప్రజల జీవితాలను కాపాడేందుకు, సమాజాన్ని రక్షించేందుకు అత్యంత కీలకమైన చర్యలు. భారత్ ఆపరేషన్ సిందూర్ తో పహల్గాం దాడిలో అసువులు బాపిన వారికి అరుదైన నివాళి ఘటించింది

**5. 2016 – సర్జికల్ స్ట్రైక్స్.** యూరి దాడిలో 19 భారత జవాన్లు మృతి చెందారు. (యూరి దాడి ) 18 సెప్టెంబర్ 2016న జమ్మూ -కశ్మీర్ రాష్ట్రంలోని బారాములా జిల్లాలోని యూరి సైనిక స్థావరంపై జరిగింది. పాక్ ప్రేరిత జైష్-ఎ-మొహమ్మద్ ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 19 మంది భారత జవాన్లు వీరమరణం చెందారు. దాదాపు 30 మందికి పైగా గాయాలయ్యాయి. 1990ల తర్వాత భారత సైనిక స్థావరంపై జరిగిన అత్యంత ఘోరమైన దాడి ఇది. దీనికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకుంది. భారతీయ సైన్యంలో ప్రత్యేక దళాలు . భారత సైన్యం ఎల్ ఓ సి దాటి, ప్రజలకు తెలిసేలా దాడి చేయడం ఇదే తొలిసారి. సర్జికల్ స్ట్రైక్స్ అన్న పదాన్ని భారత ప్రభుత్వం అధికారికంగా వాడిన తొలి సందర్భం కూడా ఇదే. 2016 సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై తన మారిన దృక్పథాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. భారత సైన్యం పాక్ ఆక్రమిత కాశ్మీర్లో ఉగ్ర స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించి విజయం సాధించింది.

**6. 2019 – బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్.** పుల్వామా ఉగ్రదాడిలో 40 మంది సి ఆర్ పి ఎఫ్ జవాన్లు చనిపోయారు. బాలాకోట్లో జైష్-ఎ-మొహమ్మద్ శిబిరంపై భారత్ సైన్యం వైమానిక దాడి చేసి ఉగ్ర వాదుల ఆటకట్టించింది.

**7. 2025 ఆపరేషన్ సింధూర్..** పహల్గాం దాడికి భారతదేశం ఇచ్చిన జవాబు ఇది. 2025 ఏప్రిల్ 22న, పహల్గాం సమీపంలో మినీ స్విట్జర్లాండ్ గా పిలిచే బైసారన్ లోయ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి 27మందిని పొట్టనబెట్టుకున్నారు.

**8.ఆపరేషన్ సిందూర్ :** అటవీ ప్రాంతం నుంచి చొచ్చుకొచ్చిన నలుగురు ఉగ్రవాదులు విచ్చలవిడిగా కాల్పులు జరిపి 26 మందిని హత్య చేశారు. మృతుల్లో ఎక్కువ మంది పౌరులు, ఓ 70 ఏళ్ల పింఛన్దారుడు, ఓ నేపాలీ పౌరుడు కూడా ఉన్నారు. ఈ దాడికి పాక్లో స్థావరాలున్న లష్కరే తోయిబా బాధ్యత వహించినట్టు నిఘా సంస్థలు నిర్ధారించాయి.ఈ దాడి దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా తీవ్ర సంచలనం రేపింది. "ఈ దాడికి బాధ్యులైన వారిని వదిలిపెట్టం న్యాయం ఖచ్చితంగా జరగాలి" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించిన నేపథ్యంలో మే 7న ఈ దాడి జరిగింది. అర్ధరాత్రి దాటిన తర్వాత 1:44 గంటలకు ఈ దాడి జరిగింది. ఈ దాడికి "ఓపరేషన్ సిందూర్" అనే పేరు పెట్టారు. ఈ దాడిలో స్కాల్ప్ మిస్సైల్,హెమర్ బాంబులు, లాయిటరింగ్ మునిషన్స్ (గగనతలంలో తేలుతూ లక్ష్యాన్ని గుర్తించి దాడి చేసే డ్రోన్లు) వంటి ఆధునిక ఆయుధాలను ప్రయోగించారు.లష్కరే తోయిబా, జైష్-ఎ-మొహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి పాక్ మద్దతు కలిగిన ఉగ్రవాద సంస్థల శిక్షణా శిబిరాలు, ఆపరేషన్ కేంద్రాలు ధ్వంసమయ్యాయి. ఎన్ డి టివి కథనం ప్రకారం – "ఆపరేషన్ సిందూర్ మొదటి దశ మాత్రమే." ఇంకా మరికొన్ని దాడులు జరిగే అవకాశం లేకపోలేదు.

## భారత్, పాక్ ల మధ్య సామరస్యమే లక్ష్యం ఇరాన్ ఆకాంక్ష

ఇరాన్ పశ్చిమ ఆసియాలో ఉన్న దేశం. దీనిని మునుపు పర్షియా అని పిలిచేవారు. ఇరాన్ లో 1979లో రాజరికం రద్దు అయింది. రాజధాని టెహరాన్. కరెన్సీ రియాల్, భాష పర్షియన్, మతం ఇస్లాం. ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. ఇవేకాక వరి, గోధుమ, పండ్లు, పంచదార ముఖ్య పంటలు. ఇరాన్ పెట్రోల్ ఉత్పత్తి చేసే ప్రధాన దేశం. ఇరాన్ లో తివాచీలు ప్రపంచ ప్రసిద్ధి పొందినవి. తివాచీ ల ద్వారా గణనీయ ఆదాయం వస్తోంది. రంగు, రంగు ల తివాచీలు ఇరాన్ లో లభ్యం. ఇటీవల పహల్గం ఉద్రిక్తతలు పాక్, భారత్ ల మధ్య ఏర్పడిన దరిమిల ఇరాన్ సయోధ్యకు నడుం బిగించింది. స్వతహగ పాక్ కు మిత్ర దేశామైన భారత్ తో కూడా ఇరాన్ కు మంచి సంబంధాలు ఉన్నాయి. భారత్ చర్యతో పాక్ ఉక్కిరి, బిక్కిరి అవుతున్న తరుణం లో రెండిటి మధ్య రాజీకి ఇరాన్ సయోధ్య ప్రాధాన్యత సంతరించుకుంది. భారత్ దాడి చేయకుండానే పాక్ ను నిలువ రించింది.ఇటలీ లో ఆసియా డెవలప్మెంట్ బ్యాంకు సమావేశం లో ఆ బ్యాంకు చీఫ్ తో భారత ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ భేటీ కావడం, పాక్ నిధులు ఇవ్వకుండ స్తంబింప చేయడంలో భారత్ విజయం సాధించింది. పాక్ కు ఎక్కువ నిధులు ఆసియా డెవలప్మెంట్ బ్యాంకు నుంచి వస్తాయి. భారత్ చర్యతో పాక్ కు నిధులు ఆగిపోయాయి. దీనితో దాదాపు పాక్ కు గడ్డు కాలం దాపురించింది. ఒక్క తూట పేలకుండానే భారత్, పాక్ ను అడ్డుకుంది. దీనితో పాక్ పరిస్థితి దిగ జారిపోయింది.అందుకేనేమో భారత్ తో సయోధ్యకు ఇరాన్ ను దించిందనే అనుమానాలు రెక్కేత్తిస్తున్నాయి. దానికి తోడు ఇరాన్, పాక్ లో తమకు మిత్రులు ఉన్నారని, వారితో సంభాషించి రెండు దేశాల మధ్య సంయమనం కు కృషి చేస్తామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరా గ్చి చెప్పడం గమనార్హం. పాక్ అధ్యక్ష, ప్రధాని, విదేశాంగ మంత్రులతో భేటీ అయి భారత్ తో సయోధ్యకు తన వంతు కృషి చేస్తానని, ఉగ్ర వాదం ఎన్నటికీ మంచిది కాదని నొక్కి చెప్పారు. పాక్, ఇరాన్ మధ్య సంబంధాలు సమీక్షించు కుంటామని అందుకు ఇస్లామా బాద్ లో చర్చలకు శ్రీ కారం చుడతామని అబ్బాస్ చెప్పారు. రెండు దేశాలు సయోధ్యతోనే అభివృద్ధి సాధ్యమని అందుకు మే నెల 7,8 తేదీలలో భారత్ కు వస్తున్నారు. పాకే, భారత్ తో సయోధ్యకు కృషి చేయమని ఇరాన్ ను పుసి గొల్పిందని ఓ భోగట్టా. కాని భారత్ మాత్రం పాక్ ను తొక్కాలనే ఉద్దేశం తోనే ఉంది. అందుకే పాక్ కు ఎక్కువ నిధులు ఇస్తున్న ( %గా. ఐ. దీ, ×. వీ. భీ% ) ఆసియా డెవలప్మెంట్ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ ) నుంచి పాక్ కు నిధులు రావడం దాదాపు మృగ్యం. ఇప్పటికైనా పాక్ దారిలోకి వస్తే సరి, లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు. భారత్ చేసి చూపిస్తుంది. అంతే కాని పాక్ మాదిరి బెదిరింపులు, తాటాకు చప్పట్లకు ఏ మాత్రం కలత చెందదు. పాక్ కు ఇరాన్ మిత్ర దేశం అయినా పహల్గం దాడి సహించడం లేదు. పాక్ పై చర్యలకు భారత్ సమాయత్తమైన వేళ భారత్ ను మిత్రత్వం తో పాక్ పై దాడి చేయకుండా రాజీ చేయాలనే ఇరాన్ ఆకాంక్ష గా తోస్తోంది. భారత్, పాక్ పై దాడి చెస్తే మాత్రం పాక్ మిగలదు అనే విషయం ఇరాన్ కు తెలుసు. మరి ఇరాన్ దౌత్యం ఏ మేరకు సత్ఫలితాలు ఇస్తుందో చూడాలి.

..... **కనుమ ఎల్లారెడ్డి93915 23027.**

## ఆపరేషన్ సిందూరం... శత్రువుకి బలమైన సందేశం

భారత దేశం తలపెట్టి, ముప్పావు గంటలోనే ముగించిన,సైనిక చర్య ఆపరేషన్ సిందూర్ అభినందనీయం. రెండు వారాల క్రితంకాశ్మీరు లోని పహల్గాం లో అమాయక పర్యాటకులపై దాడికి తెగబడ్డ పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల మూలాల్ని అంతం చేసే తలంపు తో తలపెట్టిన ఈ సైనిక చర్య భారత్ శక్తియుక్తులను తెలిపేది.తీవ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు తాజా హెచ్చరిక లాంటిది.

భారత దేశానికి వ్యతిరేకంగా తీవ్రవాదాన్ని ప్రోత్సహించడం పాకిస్తాన్ కు కొత్త కాదు.1947 నుండి ఇప్పటికి నాలుగు సార్లు యుద్ధానికి తెగబడినా, లెక్కకు మిక్కిలి సార్లు భారత్ పైకి ఉగ్రవాదుల్ని ఉసిగొల్పినా భారత్ సంయమనం కోల్పోలేదు.ఆయా యుద్ధాల్లో విజయం సాధించినా, పాకిస్తాన్ ని కట్టడి చెయ్యడం వరకే పరిమితమైంది తప్పితే,ఇంకా ముందుకు పోయి పాదాక్రాంతం చేద్దామని భావించలేదు.అంతర్జాతీయ నియ మాల్ని, నీతిని తప్పి ప్రవర్తించలేదు.అయితే ఈసారి గట్టిగా బుద్ధి చెప్పాలని నిర్ణయించుకుంది.ఎందుకంటే పహల్గాం లో జరిగిన దాడి మామూలు దాడి కాదు.ఎంతో దుర్బుద్ధి తో జరిగినది. కాశ్మీరు లో సాధారణ స్థితి నెలకొన్న వేళ,పర్యాటకులపై విరుచుకుపడి 26 మంది ప్రాణాలు తీయడం అంటే కేవలం అప్పటికప్పుడు జరిగిన ఉగ్రవాద చర్య మాత్రమే కాదు.దేశ సార్వభౌమత్వానిపై జరిగిన దాడి.తద్వారా అటు స్థానిక,దేశీయ ఆర్థికంపై తక్షణ దాడి చెయ్యడమే కాకుండా, మారిన ప్రపంచ వాణిజ్య చిత్రం నేపథ్యంలో భారత్ వైపు చూస్తున్న పరిశ్రమలు రాకుండా చెయ్యడం,సురక్షితం కాదని నిరూపించి భారత్ ఎదుగుదల కి అడ్డం పడడం ఆ ఉగ్రవాదులకు,వెనుక నుండి నడిపిస్తున్న పాకిస్తాన్ కున్న ఏకైక వ్యూహం.అందుకనే ఈ సారి భారత్ మరింత సీరియస్ గా స్పందించింది.1971 తర్వాత తొలిసారిగా మూడు సైనిక దళాలు కలిసి నిర్వహించిన ఆపరేషన్ ఇది.పాకిస్తాన్ లో,పాక్ ఆక్రమిత కాశ్మీరు లో తొమ్మిది చోట్ల ఉగ్రవాదుల స్థావరాలపై మెరుపు దాడి చేసి గంట లోపే పదుల సంఖ్యలో ఆ ముష్కరుల్ని మట్టుబెట్టాయి.వారి స్థావరాలను, పరికరాన్ని ధ్వంసం చేసి విజయవంతం గా తిరిగి




వచ్చాయి.ఇదంతా భారత భూభాగం దాటకుండా నిర్వహించడమే కాకుండా,సూటిగా, టార్గెట్ చేధించడం, పౌరులకు నష్టం కలిగించక పోవడం భారత్ నీతికి,సామర్థ్యానికి నిదర్శనం.అందుకనే ప్రపంచ దేశాలు కూడా మద్దతుగా ఉన్నాయి.పాకిస్తాన్ సైనిక,పౌర పాలకులు ఇకనైనా తమ తీరు మార్చుకోకపోతే,మరింత తీవ్ర పరిణామాలు చూడాల్సివస్తుందన్న హెచ్చరిక ఈ సైనిక చర్య లో ఉంది.ఆ సందేశం అర్థం చేసుకుని ఉగ్రవాదుల్ని వదులుకోవడమా,లేదా భారత్ తో తలపడి సర్వ నాశనాన్ని కొనితెచ్చుకోవడమా అన్నది ఆ దేశపు విజ్ఞతపై ఆధారపడి ఉంది.ఆపరేషన్ సిందూర్ విజయానికి కారణమైన భారత ప్రధాని,ప్రభుత్వం,సైన్యం అభినందనీయులు. సెల్యూట్స్.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. 9440836931.**

## వెంకట్ జగదీష్ నల్లూరికి హైబిజ్ టీవీ లెజెండరీ అవార్డు

ఓటిఎస్ అడ్వర్టైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ జగదీష్ నల్లూరికి మీడియా మరియు ప్రకటనల పరిశ్రమకు చేసిన అత్యుత్తమ కృషిని గుర్తించి, హైబిజ్ టీవీ మీడియా అవార్డ్స్ 2025లో లెజెండరీ అవార్డు లభించింది. ఈ అవార్డును తెలంగాణ ప్రభుత్వ నీటిపారుదల శాఖ గౌరవ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రదానం చేశారు.నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవంతో, వెంకట్ జగదీష్ ప్రాంతీయ ప్రకటనల దృశ్యాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన నాయకత్వంలో, మౌలిక సదుపాయాలు, పాలన, విద్య మరియు ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలలో సమగ్ర ప్రచారాలను నడిపిస్తూ, ప్రముఖ ఏజెన్సీగా ఉద్భవించింది.

తన కెరీర్ మొత్తంలో, ఆయన జాతీయ మరియు ప్రాంతీయ ప్రాముఖ్యత కలిగిన అనేక అధిక-ప్రభావ ప్రచారాలకు నాయకత్వం వహించారు, బలవంతపు కథ చెప్పడం మరియు వ్యూహాత్మక బ్రాండ్ నాయకత్వం ద్వారా ప్రజల మనోభావాలను మరియు విధాన కమ్యూనికేషన్ను ప్రభావితం చేశారు.

ఈ సందర్భంగా వెంకట్ జగదీష్ మాట్లాడుతూ, “హైబిజ్ టీవీ నుండి ఈ అవార్డును అందుకోవడం గౌరవంగా ఉంది. ఈ గుర్తింపు నాకు దక్కినట్లే, ఓటిఎస్ లోని నా బృందానికి కూడా దక్కుతుంది. పురోగతి, అవగాహన మరియు పరివర్తన కోసం మీడియాను ఒక శక్తిగా ఉపయోగించుకోవడానికి మేము కట్టుబడి ఉన్నాము” అని అన్నారు.

హైబిజ్ టీవీ మీడియా అవార్డులు మీడియాలో అత్యుత్తమ ప్రతిభ మరియు ఆవిష్కరణలను జరుపుకుంటాయి, ఈ రంగానికి గణనీయమైన మరియు శాశ్వత కృషి చేసిన వ్యక్తులను గుర్తిస్తాయి.



## బీరంగూడలో రామరాజ్ షోరూమ్ ప్రారంభం



రామ్‌రాజ్ కాటన్ కంపెనీ తన తదుపరి కొత్త షోరూమ్‌ను తెలంగాణ రాష్ట్రంలోని బీరామ్‌గూడలో ప్రారంభించింది. తెలంగాణ మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్, పార్థ సారథి షోరూమ్‌ను ప్రారంభించగా ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ తెలుగు శాఖ హెచ్ఓడి ప్రొఫెసర్. కాసిరెడ్డి వెంకట్ రెడ్డి దీపప్రజ్వలన చేసారు. సపల ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధ్యక్షుడు పైడి యెల్లా రెడ్డి మొదటి కొనుగోలు చేయగా రామ్‌రాజ్ షోరూమ్ అధికారులు సభకు స్వాగతం పలికారు.

## యమహా ఏరోక్స్ 155 వెర్షన్ ఎస్ వచ్చేసింది



ఇండియా యమహా మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ , దాని ప్రీమియర్ బ్రాండ్ ప్రచారం - ది కాల్ ఆఫ్ ది బ్లూ కింద, 2025 ఏరోక్స్ 155 వెర్షన్ %ూ% మోడల్ కోసం అద్భుతమైన కొత్త రంగులను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. అధునాతన స్మార్ట్ కీ టెక్నాలజీతో కూడిన మ్యాక్సీ-స్పోర్ట్స్ స్కూటర్ ఐకానిక్ - రేసింగ్ బ్లూ మరియు విభిన్నమైన - ఐస్ ఫ్లూ వెర్మిలియన్ షేడ్ మరియు కొత్త విజువల్ అప్పీల్లో అందుబాటులో ఉంటుంది. నేటి పట్టణ యువత జీవనశైలిని అభినందిస్తూ, ఏరోక్స్ 155 నిజంగా యమహా యొక్క పనితీరు, శైలి మరియు ఆవిష్కరణల స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది.

కొత్త ఐస్ ఫ్లూ వెర్మిలియన్ షేడ్తో పాటు, రేసింగ్ బ్లూ కలర్లోని ఏరోక్స్ 155 వెర్షన్ %ూ% రిఫ్రెష్ చేసిన గ్రాఫిక్స్ను కలిగి ఉంది, దాని స్పోర్టీ అప్పీల్ను పెంచుతుంది. యమహా రేసింగ్ ప్రతిబింబించే బాడీ మరియు సైడ్ ఫెయిరింగ్లపై నవీకరించబడిన విజువల్స్తో. మెటాలిక్ బ్లాక్ ఆప్షన్ స్టాండర్డ్ వేరియంట్లో అందుబాటులో ఉంది. మొత్తం ఏరోక్స్ శ్రేణి ఇప్పుడు ఓబిడి-2బికి అనుగుణంగా ఉంది,

## నేడు వర్చువల్ గెలాక్సీ ఇన్ఫోటెక్ ఐపిఓ ఆరంభం

హైదరాబాద్ : బిఎఫ్ ఎస్ ఐ రంగానికి సేవలందిస్తున్న హైబ్రిడ్మ శాస్ రియు ఎంటర్ప్రైజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఒకటైన వర్చువల్ గెలాక్సీ ఇన్ఫోటెక్ లిమిటెడ్, దాని ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ మే 09, 2025న సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభ మవుతుందని ప్రకటించింది. మే 14, 2025న ముగుస్తుంది. కంపెనీ ఈ ఆఫర్ నుండి ₹93.29 కోట్లు సేకరించాలని భావిస్తోంది మరియు ఎన్ ఎస్ ఈ ఎమర్జ్ ప్లాట్‌ఫామ్‌లో జాబితా చేయబడాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఇష్యూ ధర బ్యాండ్ ఒక్కో షేరుకు ₹135-142గా నిర్ణయించబడింది మరియు లాట్ సైజు 1,000 ఈక్విటీ షేర్లుగా ఉంటుంది. జూలై 2024లో జరిగిన ప్రీ-ఐపీఓ నిధుల రౌండ్‌లో కంపెనీ మార్క్యూ పెట్టుబడిదారుల నుండి ₹21.44 కోట్లు సేకరిం చింది. స్మార్ట్ హోరిజన్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా మరియు మాషిట్ల సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఆఫర్‌కు రిజిస్ట్రార్‌గా ఉంది.

## ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ వృద్ధి 25 వేల కోట్లు పైమాటే

ముంబై, : ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 2025 మార్చి 31తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఎండి-సిఈఓ రిషి ఆనంద్ మాట్లాడుతూ మేము ఈ ఆర్థిక సంవత్సరాన్ని బలమైన నోట్తో ముగించాము, తక్కువ ఆదాయం ఉన్న హౌసింగ్ ఫైనాన్స్ రంగంలో మా నాయకత్వ స్థానాన్ని కొనసాగిస్తూనే ప్రతి త్రైమాసికంలో స్థిరంగా ఘన పనితీరును అందిస్తున్నాము. మేమురూ 25,531 కోట్ల ఏయుఎం ని చేరుకున్నాము, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 21% గణనీయమైన పెరుగుదల. చెల్లింపులు రూ 8,192 కోట్ల వద్ద బలంగా ఉన్నాయి, ఇది 16% వార్షిక వృద్ధి, ఇది దేశంలో తక్కువ ఆదాయ గృహ ఫైనాన్స్ డిమాండ్ గతంలో కంటే బలంగా ఉందని సూచిస్తుంది. 25 ఆర్థిక సంవత్సరానికి పాట్ రూ. 912 కోట్లుగా ఉంది, ఇది 24 ఆర్థిక సంవత్సరం కంటే 22% గణనీయమైన వృద్ధి. అన్నారు.

## 1.3 ట్రిలియన్ల గ్లోబల్ క్లైమేట్

న్యూఢిల్లీ : వాతావరణ ప్రమాదాలు పెరుగుతున్న కొద్దీ, కొత్త పెట్టుబడి సరిహద్దు ఉద్భవిస్తోంది - స్థితిస్థాపకత. వాతావరణ అనుకూలత మరియు స్థితిస్థాపకత పరిష్కారాల అవసరం వేగంగా పెరుగుతోంది. అయినప్పటికీ పెరుగుతున్న డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రైవేట్ పెట్టుబడి పరిమితంగానే ఉంది. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ మరియు టెమాసెక్ నుండి వచ్చిన కొత్త నివేదిక, ది ప్రైవేట్ ఈక్విటీ ఆపర్చునిటీ ఇన్ క్లైమేట్ అడాప్టేషన్ అండ్ స్థితిస్థాపకత ప్రైవేట్ ఈక్విటీ తదుపరి వృద్ధి మరియు ప్రభావానికి నాయకత్వం వహించడానికి సకాలంలో మరియు బలవంతపు అవకాశాన్ని హైలైట్ చేస్తుంది.“అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, ముఖ్యంగావాతావరణ దుర్బలత్వంలో ముందంజలో ఉన్నాయి, అందువల్ల ప్రైవేట్ ఈక్విటీ పరిశ్రమకు వాతావరణ అనుకూలత మరియు స్థితిస్థాపక అవకాశాన్ని అందిస్తున్నాయి. తుఫాను నీటి పారుదల మౌలిక సదుపాయాలు మరియు వాతావరణ-స్థితిస్థాపక నిర్మాణ సామగ్రి కోసం పెరుగుతున్న డిమాండ్ నుండి వ్యవసాయంలో అబియోటిక్ ఒత్తిడి-రక్షణ పెరుగుతున్న స్వీకరణ వరకు, భారతదేశం విభిన్న విలువ సమూహాల ఏర్పాటును చూస్తోంది. ప్రైవేట్ ఈక్విటీ పర్యావరణ వ్యవస్థ బలమైన యూనిట్ ఎకనామిక్స్‌ను వాస్తవ-ప్రపంచ స్థితిస్థాపక ఫలితాలతో కలిపే ఓపెనింగ్ టు స్కేల్ పరిష్కారాలను కలిగి ఉంది - అది అధునాతన నీటి మీటరింగ్, టెక్-ఎనేబుల్డ్ ఈఎంఎస్ సేవలు లేదా బయో-స్టిమ్యులెంట్ అగ్రి-ఇన్‌పుట్‌లలో అయినా. నిబంధనలు మరియు ప్రజా సేకరణ వేగవంతం అవుతున్న కొద్దీ, భారతదేశం యొక్క వాతావరణ స్థితిస్థాపకత కథలో పెట్టుబడి పెట్టడానికి కేసు కేవలం బలవంతం కాదు - ఇది కార్యాచరణకు అనుకూలంగా ఉంటుంది” అని బిసిజి, ఏపిఏసి లీడర్ - కార్పొరేట్ ఫైనాన్స్ స్ట్రాటజీ శ్రీమతి కాంచన్ సమతాని అన్నారు.

# దలాల్ స్ట్రీట్‌కు ఉద్రిక్తతల సెగ

### అరగంటపాటు నిలిచిన పాక్ స్టాక్ ఎక్ఛేంజ్ - ఆఖరి అరగంటలో వెల్లువెత్తిన అమ్మకాలు



ముంబయి: భారత్- పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు దలాల్ స్ట్రీట్ కు తాకాయి. ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో నిర్వహించిన భారత సైనిక చర్యను జీర్ణించుకోలేని పాక్.. భారత్లోని సరిహ ద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. దీంతో ఆ దేశంలో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడుల్లో లాహోర్లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ వార్తల నేపథ్యంలో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. ఉద్రిక్తతల నేపథ్యంలో చివరి గంటలో అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 400 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 24,300 దిగువకు చేరింది.

అంతర్జాతీయంగా మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో ఉదయం 80,912.34 పాయింట్ల (క్రితం ముగింపు 80,746.78) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత స్వల్ప శ్రేణిలో లాభనష్టాల మధ్య చలించింది. చివరి గంటలో అమ్మకాల ఒత్తిడిని సెన్సెక్స్ 411.97 పాయింట్ల నష్టంతో 80,334.81 వద్ద ముగిసింది. నిఫ్టీ 140 పాయింట్ల నష్టంతో 24,273.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.72గా ఉంది. నిఫ్టీ మిడ్క్యాప్ సూచీ 1.95 శాతం పతనం అవ్వగా.. నిఫ్టీ స్మాల్క్యాప్ సూచీ 1.43 శాతం మేర క్షీణించింది.

సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. హెచ్సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, టాటా మోటార్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 61.95 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,348 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

అరగంట పాటు నిలిచిన పాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్ భారత్ దెబ్బకు పాక్ స్టాక్ మార్కెట్ కుదేలవుతోంది. ‘ఆపరేషన్ సిందూర్’తో నిన్న భారీగా పతనమైన పాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్.. నేడు అర గంట పాటు నిలిచిపోయింది. కరాచీ సమీపంలో భారత సైనిక బలగాలు విరుచుకు పడ్డాయన్న సమాచారంతో వ్యాపించడంతో ఈ పరిస్థితి నెలకొంది. ట్రేడింగ్ నిలిపివేతకు ముందు కేఎస్ఈ 100 సూచీ దాదాపు 6,948 పాయింట్ల (6.32 శాతం) నష్టంతో 103, 060 వద్ద నిలిచింది. కాసేపటికే ట్రేడింగ్ ప్రారంభమైనప్పటికీ నష్టాలు కొనసాగాయి.

## సరికొత్త కరేరా ఐవేర్ ఆవిష్కరించిన పాట్ కమ్మిన్స్



90 సంవత్సరాలకు పైగా సన్ గ్లాసెస్, ప్రిస్క్రిప్షన్ ఫ్రేమ్‌లు, అవుట్‌డోర్ ఐవేర్, గాగుల్స్ మరియు హెల్మెట్‌లను సృష్టించడం, ఉత్పత్తి చేయడం మరియు పంపిణీ చేస్తున్న ఐవేర్ కారెరా ప్రపంచవ్యాప్త ఆటగాడు, సఫిలో గ్రూప్‌లో భాగమైన కారెరా ఐవేర్, ఆస్ట్రేలియన్ క్రికెట్ టెస్ట్ మరియు వన్డే ఇంటర్నేషనల్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌తో కలిసి ప్రత్యేకమైన కో-బ్రాండెడ్ కలెక్షన్‌ను ప్రకటించడానికి గర్వంగా ఉంది. ఈ అత్యు త్తమ సహకారం బ్రాండ్ స్ఫూర్తిని ప్రతిబింబి స్తుంది, “వైవిధ్యం తీసుకురావడానికి ధైర్యం చేసే పోటీ ఆత్మల మనస్సు మరియు ఆకర్షణ” అనే నినాదంలో పొందుపరచబడింది.

ఈ సందర్భంగా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ “నా శ్రేష్ఠత పట్ల మక్కువను పంచుకునే బ్రాండ్ కారెరాతో భాగస్వామ్యం కావడం నాకు చాలా ఆనందంగా ఉంది” అని పాట్ అన్నారు. “బ్రాండ్ రాయబారిగా విజయవంతమైన సంవత్సరం తర్వాత, ధైర్యంగా ఉండటానికి ప్రేక్షకుల నుండి ప్రత్యేకంగా నిలబడ టానికి మా భాగస్వామ్య దృక్పథానికి నిజమైన ప్రతిబింబం అయిన నా స్వంత కరెరా పాట్ కమ్మిన్స్ కలెక్షన్‌ను కలిగి ఉండ టం నాకు నిజంగా గర్వంగా ఉంది. నేను కారెరా విలక్షణమైన శైలిని ఆరాధిస్తాను మరియు ఈ డిజైన్ల ద్వారా మేము కార్యాచ రణ, శైలి మరియు క్రాఫ్ట్‌మ్యాన్‌షిప్ యొక్క పరిపూర్ణ సమతుల్యతను సాధించాము. క్రికెట్ లో మాదిరిగానే, ప్రతి వివరాలు ముఖ్యమైన చోట, కళ్లజోడు శైలి మరియు అధునాతనత మైదానం వెలుపల గణనీయమైన తేడాను కలిగిస్తాయని నేను నమ్ముతున్నాను”. అని అన్నారు.

## నిర్మాన్ తో క్వాలిజీల్ డిజిటల్ యాక్సెస్ సీఎస్ఆర్ కార్యక్రమం



ఐ -ఆధారిత ఆధునిక నాణ్యత ఇంజనీరింగ్ మరియు డిజిటల్ పరివర్తన పరిష్కారాలలో ప్రపంచ అగ్రగామి అయిన క్వాలిజీల్, నిర్మాన్ ఆర్గనైజేషన్ భాగస్వామ్యంతో ఒక ముఖ్యమైన సీఎస్ఆర్ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, క్వాలిజీల్ హైదరాబాద్లోని పేద యువతకు ల్యాప్టాప్లను పంపిణీ చేసింది, ఇది సమ్మిళిత అభివృద్ధి , డిజిటల్ సాధికారత పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించింది.

ఈ కార్యక్రమం రెండు సంస్థల సీనియర్ నాయకత్వం సమక్షంలో జరిగింది. వెనుకబడిన సమాజాల్లోని వ్యక్తుల మధ్య డిజిటల్ అంతరాన్ని తగ్గించడం, వారి విద్య , వృత్తిపరమైన ప్రయాణాలను ప్రోత్సహించగల సాంకేతికతకు అవకాశాలను అందించటం ఈ కార్యక్రమం చేస్తోంది.

ఈ కార్యక్రమంలో క్వాలిజీల్ సహ వ్యవస్థాపకుడు భారత కార్యకలాపాల అధిపతి మధు మూర్తి రోణంకి మాట్లాడుతూ, “క్వాలిజీల్ వద్ద , సాంకేతికత ఒక అవరోధంగా కాకుండా అనుసంధానంగా ఉండాలని మేము కోరుకుంటు న్నాము. ఈ కార్యక్రమం ద్వారా, ఉత్సుకతను రేకెత్తించడం, అవకాశాలను అందించడం , ప్రాథమిక స్థాయి నుండి భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రతిభను ప్రోత్సహించటం చేయాలని మేము కోరుకుంటున్నాము ” అని అన్నారు. నిర్మాన్ ఆర్గనైజేషన్ భాగస్వామ్యాల అధిపతి నిఖిల్ గంపా మాట్లాడుతూ, “క్వాలిజీల్తో ఈ భాగస్వామ్యం ఒక విరాళం కంటే ఎక్కువ. ఇది యువత సామర్థ్యం పై పెట్టుబడి. మా లబ్ధిదారులకు ఈ అవకాశాన్ని కల్పించినందుకు క్వాలిజీల్కు కృతజ్ఞులం”అని అన్నారు

## మామిడిపండ్లు, మ్యాచ్‌లు మెగా సేవింగ్స్

బెంగుళూరు : సూర్యుడి వేడి పెరుగుతున్న కొద్దీ, మీ కార్ట్ %-% ఇంకా మీ సేవింగ్స్ %-% రెండిటినీ, సీజన్ యొక్క డిలైట్స్‌హోలో ఉత్తమమైనవాటితో నింపుకోండి. రసభరితమైన, తోటల నుండి తాజాగా వచ్చిన మామిడి పండ్లను నింపుకుంటున్నా లేదా మీరు మెచ్చిన స్నాక్స్‌హోతో ఐపిఎల్ మ్యాచ్ పార్టీల కోసం సంసిద్ధమవుతున్నా, అమెజాన్ ఫ్రెష్ అందిస్తోంది 2 గంటల్లోనే డెలివర్ చేయగలిగే సౌలభ్యంతో పాటు స్లాటెడ్ డెలివరీ సౌకర్యంతో పాటుగా చేరుస్తుంది. వారం వారం సూపర్ వాల్యూ డేస్‌హో తో, ప్రతి శుక్రవారం నుండి ఆదివారం వరకు లైవ్‌హోగా, కస్టమర్లు గొప్ప డీల్సును మరియు వాల్యూ ఆఫర్లను పొంది ఆనందించవచ్చు. తద్వారా, కిరాణా సరుకుల అవసరాల పై భారీగా సొమ్ము ఆదా అవుతుంది. అమెజాన్ ఫ్రెష్ వారి ప్రత్యేకంగా రూపొందించిన మ్యాంగో మానియా స్టోర్ తో సీజన్‌హోలో అత్యంత తియ్యని రుచులను ఆస్వాదించి, 10కి పైగా మామిడి రకాలు, డెసర్ట్స్, క్యాండీలు, డ్రింకులు ఇంకా మరిన్నింటి పై భారీగా సొమ్మును ఆదా చేసుకోండి.

## ఏంజెల్ వన్ నిఫ్టీ 50 ఈటీఎఫ్ ఆవిష్కరణ

ముంబై: ఏంజెల్ వన్ లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన ఏంజెల్ వన్ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ కొత్తగా ఏంజెల్ వన్ నిఫ్టీ 50 ఇండెక్స్ ఫండ్ మరియు ఏంజెల్ వన్ నిఫ్టీ 50 ఈటీఎఫ్ పేరిట రెండు ప్యాసివ్ ఫండ్స్ను ఆవిష్కరించింది. 2025 మే 5న ప్రారంభమైన ఈ న్యూ ఫండ్ ఆఫరింగ్స్ (ఎన్ఎఫ్వోలు) 2025 మే 16 వరకు సబ్స్క్రిప్షన్కి అందుబాటులో ఉంటాయి.

నిఫ్టీ 50 ఇండెక్స్ను ట్రాక్ చేసే విధంగా ఈ రెండు ఫండ్స్ డిజైన్ చేయబడ్డాయి. టెలికం, ఆయిల్ అండ్ గ్యాస్, ఆర్థిక సేవలు, హెల్త్కేర్ మరియు ఆటోమొబైల్ వంటి 15 కీలక రంగాలకు చెందిన భారత్లోని టాప్ 50 లార్జ్-క్యాప్ కంపెనీల్లో ఇన్వెస్ట్ చేసే అవకాశాలను యూనిట్ హోల్డర్లకు ఇవి కల్పిస్తాయి. సరళత్వం, స్థిరత్వం, తక్కువ వ్యయాలతో పనిచేసే సామర్థ్యాలపై ప్రధానంగా దృష్టి పెడుతూ ఈ ఫండ్స్, భారత వృద్ధి గాథలో పాలుపంచుకునేందుకు మదుపరులకు చక్కని పెట్టుబడుల అవకాశాన్ని కల్పిస్తాయి. ఇండెక్స్ టోటల్ రిటర్న్ను దాదాపుగా ప్రతిఫలించే విధమైన రాబడులను (వ్యయాలకు ముందు) అందించడం ద్వారా ఇండెక్స్ పనితీరును ప్రతిబింబించాలనేది ఈ స్కీముల లక్ష్యం.

“లార్జ్ క్యాప్ ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేయాలంటే పలు మార్గాలు ఉన్నాయి. నేరుగా స్టాక్స్లో ఇన్వెస్ట్ చేయొచ్చు. అలాగే, యాక్టివ్ లేదా ప్యాసివ్ స్కీముల ద్వారా మ్యుచువల్ ఫండ్ మార్గంలోనైనా పెట్టుబడులు పెట్టొచ్చు. లార్జ్ క్యాప్ సెగ్మెంట్లో పెట్టుబడులు పెట్టదలచుకుంటే, స్టాక్ల ఎంపికపరమైన రిస్కుల బాదరబందీ లేకుండా నిఫ్టీ 50 ఇండెక్స్ను ట్రాక్ చేసే ఇండెక్స్ ఫండ్ లేదా ఈటీఎఫ్లలో ఇన్వెస్ట్ చేయడమనేది లాజికల్గా సరైన ఎంపిక కాగలదు” అని ఏంజెల్ వన్ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %డ% సీఈవో హేమేన్ భాటియా తెలిపారు.

## భారత్ బెస్ట్-సెల్లింగ్ ఈవీగా ఎంజి విండ్సర్ ప్రో



గురుగ్రామ్ : ఎంజి మోటార్ ఇండియా ఎంజి విండర్స్ ని ప్రారంభించింది. కొత్త బ్యాటరీ ప్యాక్ తో పాటు కొత్త టెక్ మరియు భద్రతా ఫీచర్ల యొక్క చేరికతో వ్యాపార తరగతి ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. ప్రారంభమైన నాటి నుండి ఎం.జి విండర్స్ కస్టమర్ ప్రతిస్పందనను పొందింది మరియు %ూ=ూ% సీరీస్ చేరిక దీని మార్కెట్ సామర్థ్యాన్ని మరింత శక్తివంతం చేస్తుంది. ఆకర్షణీయమైన పరిచయపు బాస్ ధర రూ. 12.49%ూ%ం రూ. 4.5/కిమీ మరియు ఎక్స్%-%షోరూం ధర రూ. 17,49,800కి (మొదటి 8,000 బుక్కింగ్స్ పై చెల్లుతుంది) జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్, అనురాగ్ మెహ్ రోత్రా మాట్లాడుతూ, “భారతదేశపు 4వీల్స్ -ఈవీ శ్రేణి అభివృద్ధిని వేగవంతం చేయడంలో ఎంజి విండర్స్ కొనుగోలు చేసిన కస్టమర్లు అందించిన సానుకూలమైన ప్రచారంతో దీనిని వేగంగా స్వీకరిస్తున్నారు, ఇది మెట్రో నగరాలను మించి టియర్ 2 మరియు 3 మార్కెట్లలో కూడా చేరింది. సంప్రదాయానికి భిన్నంగా ఉండే ఉత్పత్తిని పరిచయం చేయడం ద్వారా, మేము కొత్త బయ్యర్లతో విజయవంతంగా సంబంధాన్ని కలిగి ఉన్నాము. మా భాగస్వాములతో పాటు, సరైన టెక్నాలజీతో సరైన సమయంలో సంబంధిత ఆవిష్కరణలను అందచేయడం ద్వారా భారతదేశపు ఆటో దృశ్యాన్ని పునర్నిర్వచించడానికి మేము కట్టుబడ్డాము. ఎంజి విండర్స్ పిఆర్ఓ విడుదల అనేది విస్తరించబడిన ఎంపికలను కేటాయించడానికి, సాధారణంగా ఈవీలలో గొప్ప ఆత్మవిశ్వాసం కలిగించడానికి మరియు సుస్థిరమైన ప్రయాణం యొక్క భవిష్యత్తులోకి ఆత్మవిశ్వాసంతో ప్రవేశించడానికి మరింతమంది కస్టమర్లను ఆహ్వానించడానికి మా నిబద్ధతను సూచిస్తోంది.” అన్నారు.

## రామరాజ్ కాటన్ ప్రజా సంక్షేమ ప్రాజెక్టు



తిరువణ్ణామలై : భారతదేశంలోని సాంప్రదాయ మరియు సాంస్కృతిక ధోతీ ఉత్పత్తిలో అగ్రగామి సంస్థ అయిన రామరాజ్ కాటన్, తిరువణ్ణామలైలోని అరుణాచల పర్వతాన్ని చుట్టుముట్టే 14 కిలోమీటర్ల గిరివలం మార్గం వెంట రక్షణ కంచె ఏర్పాటును విజయవంతంగా పూర్తి చేసింది. రూ. 35 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ చొరవ యాత్రికుల భద్రతను పెంచడం మరియు చుట్టుపక్కల వ్యవసాయ భూములను వన్యప్రాణుల చొరబాటు నుండి రక్షించడం లక్ష్యంగా పెట్టుకుంది.గిరివలం మార్గం ఆధ్యాత్మికంగా ముఖ్యమైన మార్గం, దీనిని వారి మతపరమైన ఆచారాలలో భాగంగా ప్రతిరోజూ వేలాది మంది భక్తులు నడుస్తారు. ఇటీవలి కాలంలో, ఈ మార్గంలో పెరిగిన వన్యప్రాణుల సంచారం యాత్రికులకు భద్రతా ప్రమాదాలను కలిగిస్తుంది మరియు వ్యవసాయ భూమికి నష్టం కలిగించింది. కొత్తగా ఏర్పాటు చేసిన కంచె ఈ సమస్యలను పరిష్కరిస్తుంది, భక్తులు మరియు రైతులకు సురక్షితమైన వాతావరణాన్ని అందిస్తుంది. కె.ఆర్. “పవిత్ర స్థలాలను రక్షించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం” అని రాంరాజ్ కాటన్ వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్ నాగరాజన్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా, మేము ఆధ్యాత్మిక శ్రేయస్సు, వ్యవసాయ భద్రత మరియు పర్యావరణ సమతుల్యతను ఒకచోట చేర్చాము. ఈ కంచె యాత్రికులను కాపాడుతుంది, రైతులకు మద్దతు ఇస్తుంది మరియు వన్యప్రాణులు దాని సహజ ఆవాసాలలో ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉండటానికి వీలు కల్పిస్తుంది. రామరాజ్ అంటే ఇలాంటి సామరస్యపూర్వక జీవనం.”ఈ ప్రాజెక్ట్ను విజయవంతంగా అమలు చేయడంలో సహాయపడిన నేషనల్ హిందూ టెంపుల్స్ ఫౌండేషన్, దాని జాతీయ కార్యదర్శి శ్రీ సురేష్ మరియు అటవీ శాఖ అధికారులకు రాంరాజ్ కాటన్ తన హృదయపూర్వక ప్రశంసలు మరియు అభినందనలు తెలియజేస్తోంది.

## ఒప్పో ఎఫ్ 29 సిరీస్ 28% అమ్మకాల వృద్ధి



హైదరాబాద్ - ఒప్పో ఇండియా కొత్తగా విడుదల చేసిన ఎఫ్ 29 సిరీస్ కి అద్భుతమైన మార్కెట్ స్పందన లభించింది. హైదరాబాద్లో జరిగిన మొదటి 21 రోజుల విక్రయాల అవధిలో, ఎఫ్ 29 సిరీస్ ఒప్పో ఎఫ్ 27 ప్రో కన్నా 28% అమ్మకాల వృద్ధిని సాధించింది. ఇది ఈ ప్రాంతంలో దానికి పెరుగుతున్న ప్రజాదరణను, దృఢమైన డిమాండ్ను తెలియజేస్తోంది.

ఒప్పో ఎఫ్ 29 సిరీస్ భారతదేశ పెరుగుతున్న గిగ్ ఎకానమీని దృష్టిలో ఉంచుకుని తయారు చేశారు. డ్రైవర్లు, డెలివరీ భాగస్వాములు, హోం-సర్వీస్ నిపుణులు, చిన్న వ్యాపార యజమానులకు ఇది తోడుగా ఉంటుంది. మిలిటరీ-గ్రేడ్ దృఢత్వం, అధునాతన కనెక్టివిటీ, దీర్ఘకాలిక బ్యాటరీ శక్తిని కలిపి, %ఖ%29 సిరీస్ సన్నని, స్టైలిష్ డిజైన్లో ఏదైనా సవాలును స్వీకరించేలా తయారు చేశారు.

## భారత్ లో చిన్న వ్యాపారులకు చేయూత

ప్రపంచంలోని అతిపెద్ద అకౌంటింగ్ సంస్థ సిపిఏ ఆస్ట్రేలియా నిర్వహిం చిన 16వ ఆసియా-పసిఫిక్ స్మాల్ బిజినెస్ సర్వే ఫలితాల ప్రకారం, భారతదేశ చిన్న వ్యాపార రంగం ఆసియా-పసిఫిక్లో అత్యంత డైనమిక్ మరియు ఆశాజనకంగా ఉంది. దేశంలోని 78 శాతం చిన్న వ్యాపా రాలు గత సంవత్సరం వృద్ధి చెందాయని సర్వే ఫలితాలు వెల్లడిస్తున్నాయి, ఇది దేశం మహమ్మారి తర్వాత బలమైన కోలుకోవడాన్ని ప్రతిబింబిస్తుంది. సిపిఏ ఆస్ట్రేలియాలో సర్టిఫైడ్ ప్రాక్టీసింగ్ అకౌంటెంట్ ప్రఫుల్ల చాజెద్ ఇలా మాట్లాడుతూ “ఈ ఊపు శక్తివంతమైన వ్యాపార వాతావరణం, ఆవిష్కరణపై బలమైన ప్రాధాన్యత మరియు వేగవంతమైన డిజిటల్ పరివర్తన ద్వారా నడపబడింది.” వ్యాపార విశ్వాసం ఎక్కువగా ఉంది, 86 శాతం మంది ప్రతివాదులు ఈ సంవత్సరం తమ వ్యాపారం పెరుగుతుందని ఆశిస్తున్నారు. మరో ముఖ్యమైన ధోరణి భారతదేశంలోని చిన్న వ్యాపారాల ఎగుమతి దృష్టి పెరుగుతోంది, ఈ సంవత్సరం 64 శాతం మంది విదేశీ అమ్మకాలలో పెరుగుదలను ఆశిస్తున్నారు, సర్వే చేయబడిన చాలా మార్కెట్ల కంటే ఇది ఎక్కువ.“భారతదేశంలోని సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు వేగంగా మారుతున్న ఆర్థిక వాతావరణంలో బలంగా పనితీరును కొనసాగిస్తున్నాయి” అని చాజెద్ అన్నారు,

## టైటాన్ వాచీలు కొత్త ఆటోమేటిక్స్ కలెక్షన్



ఖచ్చితత్వానికి అమిత ప్రాధాన్యతనిస్తూనే తమ శైలి ద్వారా స్వీయ వ్యక్తీకరణను కోరుకునే పురుషుల కోసం రూపొందించబడింది. యాంత్రిక ప్రపంచం యొక్క నిర్మాణం పట్ల మనిషికి ఉన్న ఆకర్షణ అందరికీ తెలిసిందే! టైటాన్ వాచెస్ తమ తాజా ఆటోమేటిక్స్ కలెక్షన్‌ను విడుదల చేయటం ద్వారా ఈ ఆకర్షణకు సరికొత్త రూపం అందించింది. ప్రతి కదలికతో శైలిని మరింత ఆకర్షణీయంగా మారుస్తోం ది. కలెక్షన్ లోని ప్రతి గడియారం ఆకర్షణీయమైన స్కెలెటల్ డయల్‌ను కలిగి ఉంటుంది, ఇది సంక్లిష్టమైన ఇంజనీరింగ్ శైలి యొక్క స్ఫూర్తిగా మారుతుంది. సమగ్రమైన బ్రాస్‌లెట్‌ల నుండి డ్యూయల్-ఫినిష్ సాలిడ్ లింక్ స్ట్రాప్‌ల వరకు, ప్రతి డిజైన్ విభిన్న వ్యక్తిత్వాలను ప్రతిబింబించేలా ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. 21 జ్యువెల్ బేరింగ్‌లు, గంటకు 21,600 బీట్‌ల వైబ్రేషన్ ఫ్రీక్వెన్సీ మరియు ఆకట్టుకునే 42-గంటల శక్తి నిల్వతో, ఈ కలెక్షన్ ఖచ్చితత్వం, నైపుణ్యం మరియు పనితీరుపై దృష్టి పెడుతుంది, కదలికలోని ప్రతి టిక్‌ను అభినందించే అభిమానుల కోసం తయారు చేయబడింది.

ఈ ఆవిష్కరణ గురించి టైటాన్ వాచెస్ మార్కెటింగ్ హెడ్ అపర్ణ రవి మాట్లాడుతూ, “టైటాన్ ఆటోమేటిక్స్ కలెక్షన్ మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, అధునాతనమైన, విలాసవంతమైన హొరాలజీ మరియు సమకాలీన శైలి యొక్క సామరస్యపూర్వక సమ్మేళనంను సూచించే టైమ్‌పీస్‌ల ద్వారా ఆవిష్కరణ పట్ల టైటాన్ యొక్క నిబద్ధతను బలోపేతం చేస్తుంది. స్వీయ-వ్యక్తీకరణ మరియు పనితనం ప్రతిబింబంగా తమ వాచ్‌ను చూసే వివేకం, శైలి-స్పృహ కలిగిన వ్యక్తులను లక్ష్యంగా పెట్టుకున్న ఈ టైమ్‌పీస్‌లు మీ కంటే ముందే మాట్లాడతాయి” అని అన్నారు.

# హైజాక్ మాస్టర్ మైండ్ అబ్దుల్ రవూఫ్ అజహర్ హతం..!

ఢిల్లీ: ఆపరేషన్ సిందూర్లో భారత్ చిరకాల ప్రతీకారం కూడా తీరింది. 1999లో ఇండియన్ ఎయిర్లైన్స్ విమానం ఐసీ–814 హైజాక్కు మాస్టర్మైండ్, జైషే ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అజహర్ కూడా హతమయ్యాడు.
బహావల్పుర్లోని మర్కజ్ సుబాన్ కాంప్లెక్స్పై భారత్ విరుచుకుపడింది. ఈ దాడిలో జైషే మొహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు కలిపి 14 మంది మరణించారు. వీరిలో రవూఫ్ అజహర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దాడిలో అజహర్ సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతడి భార్య సహా పలువురు మృతి చెందినట్లు చెబుతున్నారు.
రవూఫ్ అజహర్ పలు ఉగ్రదాడుల్లో నిందితుడు. వాల్స్ట్రీట్ జర్నల్ పత్రిక జర్నలిస్టు డేనియల్ పెర్ల్ హత్యలో ఇతడు కూడా ఉన్నాడు. 2002లో ఉగ్రవాదంపై రీసెర్చి చేస్తున్న పెర్ల్ కొంత మంది మతపెద్దలను కలిసేందుకు పాక్లోని కరాచీకి వెళ్లాడు. కాందహార్ హైజాక్ సందర్భంగా ఉగ్రవాదులు విడిపించిన ఒమర్ షేక్ ఓ హోటల్ నుంచి పెర్ల్ను కిడ్నాప్ చేసి హత్య చేశాడు.
1999లో జరిగిన ఐసీ814 విమాన హైజాక్లో కూడా రవూఫ్ అజహర్ హస్తం ఉంది. ఐదుగురు పాక్ ఉగ్రవాదులు నేపాల్లో ఇండియన్ ఎయిర్లైన్స్ విమానాన్ని హైజాక్ చేసి కాందహార్కు చేర్చారు. అక్కడి నుంచి భారత ప్రభుత్వంతో చర్చలు జరిపి.. భారత జైళ్లలో ఉన్న మసూద్ అజహర్, అహ్మద్ ఒమర్ సయీద్ షేక్, ముస్తాక్ అహ్మద్ జర్గర్ అనే ఉగ్రవాదులను విడిపించుకొని తీసుకెళ్లారు. ఆ తర్వాతే మసూద్ అజహర్ జైషే ఉగ్రవాద సంస్థను స్థాపించాడు.
ఇక 2001లో జరిగిన పార్లమెంట్పై దాడి, 2016లో పఠాన్ కోట్ దాడి, 2019లో పుల్వామా బాంబింగ్ వంటి ఉగ్ర ఘటనల్లో రవూఫ్ ప్రమేయం ఉంది. ప్రస్తుతం జైషే మొహమ్మద్ కీలక కమాండర్గా వ్యవహరిస్తున్నాడు.





పాకిస్థాన్ రెచ్చగొడితే

## మా జవాబు గట్టిగానే ఉంటుంది

**భారత్ పై జరిగే ఏ సైనిక దాడికైనా తీవ్ర స్పందన**

**తేల్చిచెప్పిన విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్**



న్యూఢిల్లీ : పాకిస్థాన్ శత్రు పరిస్థితిని మరింత దిగజార్చే ఉద్దేశం భారత్కు లేదని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. తమ దేశంపై సైనిక దాడులు జరిగితే గట్టి స్పందన ఉంటుందని చెప్పారు. అనాగరికమైన పహల్గాం ఉగ్రవాద దాడి కారణంగా భారత్ బుధవారం ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై దాడులు చేయవలసి వచ్చిందని తెలిపారు. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చితో జరిగిన సమావేశంలో జైశంకర్ పలు వ్యాఖ్యలు చేశారు. "పరిస్థితిని మరింత దిగజార్చే ఉద్దేశ్యం మాది కాదు. అయితే, మనపై సైనిక దాడులు జరిగితే, దానికి చాలా గట్టి స్పందన వస్తుందనడంలో సందేహం లేదు. పొరుగు దేశంగా, సన్నిహిత భాగస్వామిగా పరిస్థితిని ఇరాన్ బాగా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం" అని జైశంకర్ అన్నారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఇరాన్ విదేశాంగ మంత్రి గతరాత్రి ఢిల్లీకి వచ్చారు.

# ఆపరేషన్ సిందూర్ ఆగదు

**■ 100మంది ఉగ్రవాదులు హతం ■ అఖిలపక్ష భేటీలో రాజ్నాథ్ సింగ్**

**■ అండగా ఉంటామన్న రాహుల్, ఖర్గే ■ సమావేశానికి హాజరైన పలువురు నేతలు**

న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్లో 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ పేరిట గట్టిగా బదులిచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఆ ఆపరేషన్ గురించి వివరించేందుకు గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన అఖిలపక్ష భేటీకి పలువురు నేతలు హాజరయ్యారు. ఆ సమయంలో ఆపరేషన్ సిందూర్పై రక్షణ మంత్రి రాజ్నాథ్ రాజకీయ పార్టీలకు వివరించారు.
అయితే పహల్గాం ఉగ్రదాడి తర్వాత అఖిలపక్ష భేటీ జరగడం ఇది రెండోసారి. కేంద్రం తరఫున మంత్రులు రాజ్నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్.జైశంకర్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సందీప్ బందోపాధ్యాయ్, టీఆర్ బాలు తదితరులు పాల్గొన్నారు. రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఆయనే ప్రధాని మోదీ సందేశాన్ని వినిపించారు.
"తొమ్మిది ఉగ్ర స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు నిర్వహించాం. దాదాపు 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం. దీనికి సంబంధించిన మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నాం. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుందన్న ఈ ఆపరేషన్కు సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడే వెల్లడించలేం. ఈ ఉద్రిక్తతలను పెంచాలన్న ఉద్దేశం మాకు లేదు. కానీ పాక్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే మాత్రం వెనక్కి తగ్గేదే లేదు" అని తెలిపారు.

**ప్రతిపక్షాలు అత్యంత పరిణతితో!**

అఖిలపక్ష సమావేశం అనంతరం కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ వివరాలు, ప్రభుత్వ ఉద్దేశాలను రక్షణమంత్రి ప్రతిపక్ష నేతలకు వివరించారని తెలిపారు. ఇది కొనసాగుతున్న ఆపరేషన్ గనుక సాంకేతిక అంశాలను ఆయన వెల్లడించలేకపోయారని అన్నారు. ప్రతిపక్షాలు అత్యంత పరిణతితో వ్యవహరించాయని కొనియాడురు. ఈ అంశంలో రాజకీయాలకు తావు లేదని రిజిజు వెల్లడించారు.



**ఐక్యంగా నిలబడుతాం: రాహుల్**

ఆపరేషన్ సిందూర్పై ప్రతిపక్షాలు ఐక్యంగా నిలిచి ప్రభుత్వానికి అండగా ఉంటున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. దేశం కోసం కేంద్రం తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, కొనసాగుతోందని రాజ్నాథ్ సింగ్ చెప్పారని రాహుల్ పేర్కొన్నారు.
మరోవైపు, ఆపరేషన్ సిందూర్పై సందేశం ఇవ్వాడానికి పార్లమెంటు సమావేశాన్ని నిర్వహించాలని రాహుల్ డిమాండ్ చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వెల్లడించారు. సమావేశానికి మోదీ హాజరు కాకపోవడం పట్ల ఖర్గే నిరాశ వ్యక్తం చేశారు. "ప్రధాని పాల్గొని ఉగ్రవాదంపై చర్య గురించి క్లుప్తంగా మాట్లాడాలని మేం కోరుకున్నాం. ధైర్యసాహసాలు ప్రదర్శించిన జవాన్లకు మేం వందనం చేస్తున్నాం" అని ఖర్గే అన్నారు.

# పాకిస్తాన్‌కి చీనాబ్ నది వరద..

**బాగ్లిహార్ డ్యాం గేట్లు ఎత్తేసిన భారత్..**

**దాయాది దేశంలో భయం భయం..**



న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఉగ్రదాడికి ప్రతీకారంగా "ఆపరేషన్ సిందూర్" చేపట్టింది. పాకిస్తాన్, పీఓకే లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ దాడిలో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్ర కార్యాలయాలతో పాటు శిక్షణా శిబిరాలు ధ్వంసం అయ్యాయి. దాదాపుగా 100 మంది వరకు ఉగ్రవాదులు హతమయ్యారు.
ఇదిలా ఉంటే, ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో "సింధు జలాల ఒప్పందం" నిలుపుదల ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా, చీనాబ్ నదిపై భారత్ నిర్మించిన సలాల్, బాగ్లిహార్ డ్యాముల గేట్లను మూసివేయడంతో పాకిస్తాన్లోని నది ఎండిపోయింది. తాజాగా, భారత్ బాగ్లీహార్ డ్యామ్ గేట్లు ఎత్తేయడంతో ఒక్కసారిగా వరద నీరు పాకిస్తాన్కి వెళ్తోంది. దీంతో మరోసారి, పాకిస్తాన్లో భయం పుట్టింది. అయితే, జమ్మూ కాశ్మీర్ లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీటి మట్టాలు పెరగడంతో గేట్లు ఎత్తేసినట్లు తెలుస్తోంది. ఉద్దేశపూర్వకంగా భారత్ ఈ చర్య చేపట్టలేదని తెలుస్తోంది.



# సరిహద్దులో రాకెట్ శకలాలు!

**భయం గుప్పిట్లో రాజస్థాన్, పంజాబ్ ప్రజలు**

జైపూర్ : రాజస్థాన్, పంజాబ్ సరిహద్దులో రాకెట్ శకలాలను పోలిన బాంబు లాంటి వస్తువులు కలకలం రేపాయి. ఖజువాలా సబ్డివిజన్ పోగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భాటియాన్ గ్రామ సమీపంలో గల ఇసుక దిబ్బల్లో బాంబు లాంటి వస్తువులను స్థానికులు గుర్తించారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అనంతరం ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. పూగల్ ఎస్డీఎమ్ రాజేంద్ర ఖిన్చర్, తహసీల్దార్ దివ్య బిష్ణోయ్ కూడా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కాగా, పాకిస్థాన్లోని ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ జరిపిన ఆపరేషన్ సిందూర్ జరిగిన వేళ, రాత్రిపూట పెద్ద పేలుడు శబ్దం వినిపించినంట్లు స్థానికులు చెప్పారు. ఈ విషయంపై ఖజువాలా సీఐ అమర్జీత్ చావ్లా వివరాలు వెల్లడించారు. ఇసుక దిబ్బల్లో బాంబు లాంటి వస్తువులు చెల్లాచెదురుగా ఉన్న ముక్కలు కనిపించాయని తెలిపారు. ఘటనాస్థలికి చుట్టూ కిలోమీటరు పరిధిలో ముక్కలు పడిఉన్నాయని చెప్పారు. అంతేకాకుండా ఇసుకలో రెండు లోతైన గుంతలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు.

**'గ్రామస్థులు జాగ్రత్తగా ఉండండి'** బాంబు లాంటి వంటి వస్తువులు తమ గ్రామ సీపంలో ఉండటం వల్ల స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దీంతో పోలీసులు, స్థానిక అధికారులు వారిని జాగ్రత్తా ఉండాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద వస్తువు చూసినా, వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.
రాజస్థాన్లోనే కాకుండా పంజాబ్, జమ్ముకశ్మీర్ సరిహద్దు గ్రామాల్లో క్షిపణి/బాంబు శకలాల వంటి వస్తువులు కనిపించాయి. పంజాబ్లోని జెతువాల్, మఖాన్ విండి, పంధేర్ గ్రామాల్లో ఈ శకలాలను స్థానికులు గుర్తించారు. దీంతో స్థానికంగా ప్రజలు ప్రజాందోళనలకు గురయ్యారు. ఇక అమృత్ జిల్లాలోని ఓ సరిహద్దు గ్రామంలో కూడా ప్రొజెక్టైల్ శకలం ఆందోళనకు గురిచేసింది. జమ్ముకశ్మీర్లో బార్డర్ విలేజ్లో కూడా ఓ బాంబు శకలం కలకలం రేపింది. 'ఆపరేషన్ సిందూర్' పేరిట భారత సైన్యం చేపట్టిన మెరుపు దాడుల దెబ్బకు పాకిస్థాన్ విలవిల్లాడింది. పాక్, ఏఓకేలోని ఉగ్రకోటలు మట్టిదిబ్బలుగా మారాయి. జైషే మహ్మద్, లష్కరే తోయిబా ఉగ్రమూకల స్థావరాలు ధ్వంసం అయ్యాయి. అందుకు సంబంధించిన ఉపగ్రహ చిత్రాలు తాజాగా బయటికొచ్చాయి.

# పాకిస్తాన్‌కి భారత్..బిగ్ షాక్

**పాక్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం.. లాహోర్ లో ఈ ఉదయం డ్రోన్ అటాక్స్..చైనా హెచ్ క్యూ-9 క్షిపణి రక్షణ వ్యవస్థ నాశనం..**

న్యూఢిల్లీ "ఆపరేషన్ సిందూర్" దాడుల తర్వాత భారత్ మరోసారి పాకిస్తాన్కి షాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం కరాచీ, లాహోర్, సియాల్కోట్, రావల్పిండి సహా 10 నగరాలపై డ్రోన్ అటాక్స్ జరిగినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో పాకిస్తాన్ "గగనతల రక్షణ వ్యవస్థ" టార్గెట్ చేసినట్లు సమాచారం. దీంతో పాకిస్తాన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ పూర్తిగా ధ్వంసమైంది. పాకిస్తాన్ దాడులు చేస్తుందనే అనుమానం నేపథ్యంలో భారత్ ఈ రక్షణ వ్యవస్థల్ని నాశనం చేసినట్లు తెలుస్తోంది.
చైనా డెవలప్ చేసిన హెచ్ క్యూ-9 క్షిపణి రక్షణ వ్యవస్థ యూనిట్లు దెబ్బతిన్నాయని, లాహోర్లో పాక్ సైన్యానికి రక్షణ లేకుండా చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రష్యా ఎస్-300 వైమానిక రక్షణ వ్యవస్థ తరహాలో చైనా కాపీ వెర్షన్ హెచ్ క్యూ-9ని తయారు చేసింది. ప్రస్తుతం పాకిస్తాన్ వాడుతున్న ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఇదే కావడం గమనార్హం. దీనికి ముందు, ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత క్షిపణుల్ని హెచ్ క్యూ-9 వ్యవస్థ గుర్తించలేదు.
గురువారం ఉదయం, లాహోర్ లోని వాల్టన్ విమానాశ్రయం సమీపంలో వరుస పెద్ద పేలుళ్లు వినిపించడంతో సైరన్లు మోగాయని, ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారని వార్త కథనాలు వచ్చాయి. లాహోర్ కంటోన్మెంట్ ఉండే ప్రాంతంలో డ్రోన్ దాడులు జరిగినట్లు పాకిస్తాన్ చెబుతోంది. దీంతో లాహోర్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, లాహోర్ ఆర్మీ కంటోన్మెంట్ ప్రాంతాల్లో గందరగోళం నెలకొంది. లాహోర్ విమానాశ్రయాలన్ని పూర్తిగా మూసేశారు. సియాల్కోట్, కరాచీ విమానాశ్రయాలను కూడా మూసేస్తున్నట్లు సమాచారం.



# ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలా?

**పాక్ నైజాన్ని ప్రపంచం ముందుంచిన భారత్..**



న్యూఢిల్లీ : పాకిస్తాన్ తీరును భారత్ మరోసారి ఎండగట్టింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ, రక్షణ శాఖ సంయుక్త సమావేశంలో పాకిస్తాన్ బుద్ధిని ప్రపంచానికి వెల్లడించారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ "ఆపరేషన్ సిందూర్" ద్వారా దాయాది దేశంలోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అయితే, పాకిస్తాన్ మాత్రం భారత నగరాలపై బుధవారం రాత్రి సమయంలో క్షిపణి దాడులకు ప్రయత్నించిందని, భారత్ గగనతల రక్షణ వ్యవస్థ వాటిని తిప్పికొట్టినట్లు అధికారులు చెప్పారు. దీనికి ప్రతిగా భారత్ పాకిస్తాన్లోని పలు ప్రాంతాల్లో దాని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ని దెబ్బతీసినట్లు వెల్లడించారు. ఇదిలా ఉంటే, ఇన్నాళ్లు తమ వద్ద ఉగ్రవాదులు లేరని బుకాయిస్తూ వస్తున్న పాకిస్తాన్ నైజాన్ని భారత్ బట్టబయలు చేసింది. ఈ రోజు విదేశాంగ కార్యదర్శి విక్రమ మిస్రీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్లో చనిపోయిన ఉగ్రవాదులకు పాక్ ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిన విషయాన్ని ప్రపంచం ముందుంచారు. ఉగ్రవాదులకు ప్రభుత్వం అంత్యక్రియలు నిర్వహించడం పాకిస్తాన్లో ఒక ఆచారంగా మారిందని విమర్శించారు. హతమైన ఉగ్రవాదుల శవపేటికల ముందు యూనిఫాం ధరించి ఉన్న పాక్ సైన్యం, పోలీసులు ఉన్న ఫోటోలను అంతర్జాతీయ సమాజం ముందుంచారు. శవయాత్రలో ఆర్మీ అధికారులు పాల్గొన్న విషయాన్ని చెప్పారు. భారత్ దాడుల తర్వాత మరణించి ఉగ్రవాదులకు సెల్యూట్ చేస్తున్న పాక్ పోలీసులు, ఆర్మీ సిబ్బందికి సంబంధించి విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.

# రావల్పిండి స్టేడియంపై భారత్ డ్రోన్ దాడి



న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ ఉగ్రవాదులను అంతం చేస్తుంటే పాకిస్థాన్ ఆర్మీ భారత్పై దాడులకు పాల్పడుతోంది. దీంతో భారత్ కూడా ఆపరేషన్ సిందూర్ను కొనసాగిస్తూ పాక్కు చుక్కలు చూపిస్తోంది. భారత్ తాజాగా పాకిస్థాన్లోని రావల్పిండి క్రికెట్ స్టేడియంపై డ్రోన్ దాడి చేసినట్టు తెలుస్తోంది. ఇదే స్టేడియంలో పాకిస్థాన్ సూపర్ లీగ్స్ మ్యాచ్ లు జరుగుతున్నాయి. ఈరోజు రాత్రి 8 గంటలకు కూడా మ్యాచ్ జరగాల్సి ఉంది. పెషావర్ జల్మి మరియు కరాచీ కింగ్స్ మధ్య ఈ మ్యాచ్ జరగాలి. కానీ డ్రోన్ దాడుల నేపథ్యంలో స్టేడియం ఒక పక్క కొంతవరకు దెబ్బతిన్నట్టు సోషల్ మీడియాలో ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం మ్యాచ్ రద్దు చేసి మిగితా మ్యాచ్ లను కరాచీలో నిర్వహించాలని పీఎస్ ఎస్ నిర్వాహకులు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.





పలు రాష్ట్రాల సీఎంలతో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమీక్ష

# భారత వ్యతిరేక ప్రచారాన్ని ఉపేక్షించొద్దు..

**భారత్ వ్యతిరేక తప్పుడు ప్రచారాల వ్యాప్తి చేసే సామాజిక మాధ్యమాలపై నిఘా పెట్టండి - రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం**

న్యూఢిల్లీ : సామాజిక మాధ్యమాల్లో దేశ వ్యతిరేక ప్రచారంపై నిఘా ఉంచాలని కేంద్ర హోంశాఖ పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు రాష్ట్రాల సీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో హోం మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్రాలకు పలు సూచనలు చేసినట్లు అధికార వర్గాలు గురువారం తెలిపాయి.
ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేస్తున్న సంగతి తెలిసిందే.
భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తోంది. ఈక్రమంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు హోంశాఖ పలు సూచనలు చేసింది. ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ భద్రత గురించి తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే ఖాతాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దేశం నుంచి లేదా విదేశాల నుంచి భారత్కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ఆయా సోషల్ మీడియా ఖాతాలను వెంటనే బ్లాక్ చేయాలని పేర్కొంది. ఈసందర్భంగా సరిహద్దు ప్రాంతాల్లోని ప్రభుత్వాలకు, భద్రతా దళాలకు మధ్య కమ్యూనికేషన్ సంబంధాలు పెంచాలని పిలుపునిచ్చింది.

**రాజస్థాన్లో పాక్ బోర్డర్ సీల్.. పంజాబ్లో హైఅలర్ట్..!**

మంగళవారం అర్ధరాత్రి వేళ.. పాకిస్థాన్తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్పై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ విరుచుకుపడింది. అక్కడి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చి పహల్గాం దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది.

పాక్ గగనతల రక్షణ వ్యవస్థలే లక్ష్యం

# విరుచుకుపడ్డ భారత సైన్యం

**డ్రోన్లతో దాడులకు ప్రయత్నిస్తున్న పాకిస్థాన్ - సమర్థంగా తిప్పికొడుతున్న భారత బలగాలు**



న్యూఢిల్లీ : భారత్ ప్రతీకార దాడులతో బెంబేలెత్తుతున్న పాకిస్థాన్కు (%ఖుఎ–అర్ఖుఅ%) మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన దాయాదికి చుక్కెదురైంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. దీంతో లాహోర్లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. చైనాకు చెందిన హెచ్క్యూ–9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్కోట్, అమృత్సర్, కపుర్తలా, జలంధర్, అదామ్పుర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, భుజ్ తదితర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు యత్నించింది. అయితే.. వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపింది.
ఈ క్రమంలోనే భారత్ ప్రతీకార దాడులకు దిగింది. పాకిస్థాన్లో వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సైన్యం విరుచుకుపడింది. ఈ క్రమంలోనే లాహోర్లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం అయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు నియంత్రణ రేఖ (%ూశీజ%) వెంట కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ దాడులను ముమ్మరం చేసింది. జమ్మూ కశ్మీర్లోని రాజౌరీ, మెంధార్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా ప్రాంతాల్లో మెర్టార్లు, భారీ ఫిరంగులతో దాడులుచేస్తోంది. వీటిలో ఇప్పటివరకు 16 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

## మా టార్గెట్ పాక్ పౌరులు కాదు

**విక్రమ్ మిస్రీ సెన్సేషనల్ కామెంట్స్**



న్యూఢిల్లీ : పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టామన్నారు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ. ఎల్ఓసి పాక్ సైన్యం కాల్పుల్లో 16 మంది మృతి చెందినట్లు తెలిపారు. పహల్గామ్ దాడులకు పాల్పడింది తామేనని టిఆర్ ఎఫ్ ప్రకటించిందని, టిఆర్ ఎఫ్ లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ అని తెలిపారు. అయితే, అంతర్జాతీయ సమాజానికి పాక్ తప్పుడు సమాచారం ఇస్తోందన్నారు. ఉగ్రవాదులతో తమక సంబంధాలు లేవని పాక్ బుకాయిస్తోందన్నారు. పాక్లో టెర్రరిస్టులు లేరని ఆ దేశ మంత్రి నిస్సిగ్గుగా చెబుతున్నారని.. అనేక దాడుల్లో పాక్ ప్రమేయం ఉందని చాలా సార్లు రుజువైందని వివరించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నదే పాకిస్తాన్ అన్నారు. ముంబై సహా భారత్ లో జరిగిన పలు దాడులపై పాక్ హస్తం ఉందన్నారు. ఉగ్రవాదుల డిఎన్ఏ రికార్డులు, వారి అడ్రస్సులు పాక్కు అందించామని.. కానీ పాకిస్తాన్ ఏ అంశంలోనూ స్పందించేదని పేర్కొన్నారు. పాక్ ఏ తీవ్రతతో దాడి చేసిందో అదే తీవ్రతతో ప్రతి దాడి చేశామన్నారు. టిఆర్ ఎఫ్ గురించి ఐరాసకు పూర్తి సమాచారం ఇచ్చామని తెలిపారు. పాక్ పౌరులు తమ టార్గెట్ కాదని కేవలం ఉగ్రస్థావరాలు మాత్రమే టార్గెట్ చేశామని విక్రమ్ మిస్రీ వివరించారు.

## గురుద్వారపై పాకిస్థాన్ దాడి..16మంది భారత పౌరులు మృతి



న్యూఢిల్లీ పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడటంతో ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ వివరాలు తెలిపేందుకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ ప్రజలను మతపరంగా మభ్యపెట్టడానికి మతాన్ని వాడుకుంటోందని అన్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం పూంచ్లోని గురుద్వార్ పై మరియు సిక్కుల ఇండ్లపై దాడి చేసిందని చెప్పారు. సిక్కు సమాజాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగిందన్నారు. దాడిలో 16 మంది పౌరులు మరణించారని అన్నారు. అనేక మంది గాయపడినట్టు తెలిపారు. పాకిస్థాన్లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసినందుకు ప్రతీకారంగా ఈ దాడి చేసిందని చెప్పారు. పాకిస్థాన్ పరిస్థితిని మరింత తీవ్రతరం చేసిందని, భారత్ చేపట్టిన ఆపరేషన్ పహల్గామ్ దాడికి ప్రతిస్పందన మాత్రమే అని చెప్పారు. పాక్ అవాస్తవాలను ప్రచారం చేస్తుందని మండిపడ్డారు.

# లిక్కర్ స్కాంపై సీబీఐ విచారణ జరగాలి

## ఎంపీ కేశినేని శివనాథ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి నాసిరకం మందు పంపిణీ చేసి, వేలకోట్ల రూపాయలు కుంభకోణం జరిగిన మద్యం స్కాంపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ డిమాండ్ చేశారు. లిక్కర్ స్కాం లో రూ.3600 కోట్లు కొల్లగొట్టింది వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని, పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలంటూ ఆయన గురువారం సీబీఐ చీఫ్ కు లేఖ రాశారు. మద్యం స్కాం నుండి దృష్టి మరల్చడం కోసమే జగన్ పాలేరుగా ఉన్న కేశినేని నాని బురదజల్లే రాజకీయాలకు తెరలేపినట్లు చెప్పారు. తాను అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ నిక్కర్సైన కార్యకర్తనేనన్నారు. విజయవాడలోని గురునానక్ కాలనీలో ఉన్న ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ%8% కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డితో తనకు పరిచయం ఉన్న మాట వాస్తవమేనని, తనకు ఉన్న ఆస్తికి అతను పొరుగునే ఉండడంతో స్థలాన్ని కలిసి డెవలప్మెంట్ చేయడం కోసం కంపెనీని ప్రారంభించినట్లు తెలిపారు. జగన్ తో ఉన్న సాహిత్యం, అతనితో ఉన్న ఆర్థిక వ్యాపార లావాదేవీలు, పద్ధతులు నచ్చక తాను స్వచ్ఛందంగా తప్పుకున్నానని డెవలప్మెంట్ తో సహా ఆరు నెలల పాటు అన్ని ఖర్చులు తానే పెట్టుకున్నట్లు చెప్పారు. ఏపీ లిక్కర్ స్కాం కు సంబంధించి లావాదేవీలన్నీ జగన్మోహన్ రెడ్డి నాలుగు కార్యాలయాల్లో జరిగాయని, సూత్రధారి తాడేపల్లి ప్యాలెస్ లోనేనని వ్యక్తపర్చారు. ఆ ప్యాలెస్ లోకి రాజ్ కసిరెడ్డితో సహా నలుగురికే ప్రవేశముంటుందన్న ఆయన ఈమధ్య హైదరాబాదులో ఈ లిక్కర్ వ్యవహారం దృష్టి మరల్చడానికే ఐదుగురు సమావేశమయ్యారని ధనుంజయ రెడ్డి కృష్ణమోహన్ రెడ్డి గోవిందప్పతో సహా విజయవాడ పాలేరు నాని కూడా అందులో ఉన్నారన్న అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. లిక్కర్ స్కామ్ తో పాటు, తనపై వచ్చిన ఆరోపణలకు తాను బహిరంగ చర్చకు సిద్ధమేనని, 24 గంటల్లోగా చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు.

# ఉత్తర కాశీ అడవుల్లో కూలిన హెలికాప్టర్

## మృతుల్లో ఏపీ టీడీపీ ఎంపీ సోదరి



గంగోత్రి: ఉత్తరాఖండ్లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. పర్యాటకులతో గంగోత్రికి వెళ్తున్న ఓ హెలికాప్టర్ అటవీ ప్రాంతంలో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఐదుగురు అక్కడి కక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి తీవ్రంగా గాయా పడ్డారు. సమాచారం అందుకున్న రెస్క్యూ టీమ్ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉత్తరాఖండ్లోని ఉత్తర కాశీ జిల్లాలో భాగీరథి నది సమీపంలో ఓ హెలికాప్టర్ కూలిపోయింది. ఆరుగురు పర్యాటకులతో ఈ హెలికాప్టర్ డెహ్రాడూన్ నుండి బయలు దేరింది. గంగానదికి సమీపంలోకి రాగానే ఏం జరిగిం దో తెలీదు. దట్టమైన అడవుల్లో గిర్రున తిరుగుతూ కుప్పకూలిం ది. ఘటన సమయంలో హెలికాప్టర్లో పైలట్ సహా ఏడుగురు ఉన్నట్లు సమాచారం. హెలికాప్టర్ చెట్ల మధ్య కూలిపోయి నుజ్జు నుజ్జు అయ్యింది. పెద్ద శబ్దం రావడంతో సమీపంలోని ప్రాంత వాసులు ఘటన జరిగిన ప్రదేశానికి చేరుకున్నారు. ఈలోగా సమాచారం అందుకున్న బలగాలు, రెస్క్యూ టీమ్లు అక్కడికి చేరుకున్నాయి. అప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. తీవ్ర గాయాలతో కొన ఊపిరితో వున్న ఓ వ్యక్తిని వైద్య బృందాలు వెంటనే అంబులెన్స్ సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

**పర్యాటకుల వివరాలు :** ఈ ఘటనలో ముంబై నుంచి ముగ్గురు, ఏపీ, గుజరాత్, యూపీ ప్రాంతాల నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందిన వారిలో టీడీపీ ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ సోదరి దర వేదవతి కుమారి ఉన్నారు. గాయాలతో బయటపడ్డారు అంబికా లక్ష్మీ నారాయణ బావ భాస్కర్. ఆయన్ని వెంటనే రుషికేశ్ ఎయిమ్స్కు తరలించారు. తన సోదరి మరణవార్త విన్న వెంటనే రుషికేశ్ బయలుదేరిన టీడీపీ ఎంపీ లక్ష్మీ నారాయణ. దీంతో ఆయన కుటుంబంలో విషాద ఛాయ లు అలుముకున్నాయి. అలాగే మృతుల్లో ముంబై నుంచి 61 ఏళ్ల కాలా సోని, 57 ఏళ్ల విజయరెడ్డి, 56 ఏళ్ల రుచి అగర్వాల్ ఉన్నారు. యూపీ నుంచి రాధ అగర్వాల్ మరణిం చారు. పైలట్ గుజరాత్కు చెందిన రాబిన్సింగ్. మృతుల్లో ఐదురుగు మహిళలు ఉన్నారు.నార్మల్గా డెహ్రాడూన్ నుంచి ఆ ప్రాంతానికి వెళ్లాలంటే దాదాపు 30 కిలోమీటర్లు దూరం ఉ ంటుంది. హెలికాప్టర్ ద్వారా అయితే తొందరగా చేరుకోవచ్చని భావించారు కొందరు పర్యాటకులు. వేగంగా రావాలని భావించి, చివరకు ఈలోకాన్ని విడిచి పెట్టేశారు. అయితే ఆ పర్యాటకులు ఎక్కడివారు అనే వివరాలు ఇంకా తెలియాల్సివుంది. ఉత్తర కాశీ జిల్లాలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి రియాక్ట్ అయ్యారు. హెలికాప్టర్ ఘటన గురించి ఇప్పుడే సమాచారం వచ్చిందన్నారు. గాయపడిన వారికి సాధ్యమైనంత సహాయం అందించాలని అధికారులను కోరారు. జరిగిన ప్రమాదంపై దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించినట్టు వెల్లడించారు.

**ప్రారంభమైన చార్ధామ్ యాత్ర :** ఉత్తరాఖండ్లో చార్ధామ్ యాత్ర జరుగుతోంది. యాత్ర కోసం చాలామంది భక్తులు తరలివస్తున్నారు. మే రెండు నుంచి ప్రారంభమైన యాత్రకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. యమునోత్రి, గంగోత్రి, కేధార్నాథ్, భద్రీనాథ్ ఈ నాలుగు పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుంచి పర్యాటకులు ఉత్తరాఖండ్కు వస్తున్నారు. రోడ్డు దారి వెళ్లలేక చాలామంది భక్తులు, హెలికాప్టర్ సేవలు వినియోగించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఘటన జరగడంతో తీవ్ర విషాదం నెలకొంది. యాత్ర మొదలైన ఐదురోజులకే హెలికాప్టర్ కూలడంతో అధికారులు షాకయ్యారు. ఈ ఘటనపై అధికారుల వెర్షన్ మరోలా వుంది. వాతావరణం అనుకూలించకపోవడంతో ప్రమాదం చోటు చేసుకుందని అంటున్నారు. ప్రస్తుతం మృతుల వివరాలను సేకరిస్తున్నారు.

**మంత్రి దుర్గేష్ సంతాపం :** ఉత్తరాఖండ్ లో హెలికాప్టర్ కూలిన ఘటనలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సోదరి వేదవతి కుమారి మృతిపై పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సంతాపం వ్యక్తం చేశారు. మృతురాలు వేదవతి కుమారి భర్త భాస్కర్ కు తీవ్ర గాయాలై రిషికేష్ లోని ఎయిమ్స్ లో చికిత్స పొందుతున్నారన్న విషయం తెలుసుకొని భాస్కర్ కు మెరుగైన వైద్య సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి దుర్గేష్ ఆదేశించారు. ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఏపీ, ముంబై, గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి వివిధ ప్రాంతాల పర్యాటకులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. గురువారం ఉదయం ఉత్తరకాశీ జిల్లా గంగ్నాని దగ్గర ఫైలట్ తో సహా ఏడుగురు పర్యాటకులతో గంగోత్రికి వెళ్తుండగా ప్రైవేట్ చాపర్ కూలడంతో ఘటన చోటు చేసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు మంత్రి దుర్గేష్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## దేశంలోనే నెంబర్ వన్ గా

# రహదారుల నిర్మాణం

### ప్రతీ రహదారి పనులకు డెడ్ లైన్ తప్పనిసరి.. వర్షాకాలం రాకముందే రోడ్లు పూర్తి కావాలి ఆర్ అండ్ బీ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిరాష్ట్రంలో రహదారులను అత్యుత్తమ నాణ్యత-నిర్వహణ కలిగి ఉండేలా తీర్చిదిద్దాలని... అలాగే తలపెట్టిన అన్ని రహదారుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రతీ రహదారి పనులకు డెడ్లైన్ నిర్దేశించి, అనుకున్న సమయానికల్లా కార్యరూపం దాల్చేలా చూడాలని స్పష్టం చేశారు. వర్షాకాల రాకముందే రోడ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని చెప్పారు. 8,744 కి.మీ వరకు రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర, జాతీయ రహదారులు జాతీయ స్థాయిలోనే నెంబర్వన్గా ఉండాలని సూచించారు. మరోవైపు, రాష్ట్రంలో పూర్తిగా పాడైన 2,683 కి.మీ. రహదారులను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... పలు అంశాలపై అధికారులకు మార్గదర్శకం చేశారు. ఆర్ అండ్ బీలో ఉన్న 304 ఏఈ పోస్టుల ఖాళీల్లో గ్రామ, వార్డు సచివాలయంలో పనిచేస్తున్న సివిల్ ఇంజినీరింగ్ ఉద్యోగుల సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

**రాష్ట్రంలో 97 శాతం మరమ్మతులు పూర్తి :** రాష్ట్రంలో రూ.860 కోట్లతో 20,060 కి.మీ. పొడవునా గుంతలు లేకుండా చేపట్టిన మరమ్మతుల పనులు 97 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను ఈ నెలాఖరుకు పూర్తి చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్హెచ్ఏఐ, మార్త్ సంబంధించి రూ.78,295 కోట్లతో 3,510 కి.మీ. పొడవైన.. 146 పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. 2024-25లో ఎన్హెచ్ఏఐ, మార్త్ సంబంధించి రూ.11,682 కోట్లతో 546 కి.మీ. పొడవైన.. 22 పనులు పూర్తి చేశామని చెప్పారు. 2025-26లో ఎన్హెచ్ఏఐ, మార్త్, ఆర్ అండ్ బీకి సంబంధించి రూ.47,788 కోట్లతో 1,186 కి.మీ. పొడవైన... 46 పనులు పూర్తి చేస్తామని అన్నారు.

# విద్యుత్ శాఖపై జగన్వి తప్పుడు ప్రచారాలు

### ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు పదే పదే తప్పుడు రాతలు - ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి



తాడేపల్లి: విద్యుత్ శాఖ పై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేసేవన్నీ తప్పుడు ప్రచారాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం లో మంత్రి గురువారం మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. యాక్సిస్, బ్రూక్ ఫీల్డ్ కంపెనీతో కూటమి ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాల పై అవినీతి సొమ్ముతో ఏర్పాటు చేసిన సాక్షి మీడియాను అడ్డం పెట్టుకుని జగన్ మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం లో సెకీ నుంచి రూ.2.49కి విద్యుత్ కొనుగోలు చేసామనేది పచ్చి అబద్ధమని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ట్రాన్స్మిషన్ లాసెస్, ఇతర ఖర్చులన్నీ కలిపితే రూ. 5 పైనే ఖర్చు చేయాల్సి వస్తుందని మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలపై జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అత్యధిక విద్యుత్ వినియోగం జరిగే సమయంలో ఒత్తిడిని తట్టుకునేందుకు, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ అందించేందుకు యాక్సిస్ బ్రూక్ ఫీల్డ్ ఒప్పందాలు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ ఒప్పందాలతో రాయలసీమ ప్రాంతంలో 400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు రాష్ట్ర య-ువతకు ఉద్యోగ, ఉపాధి అవకాదశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఈ ఒప్పందం ద్వారా పీక్ అవర్స్ లో కూడా యూనిట్ రూ.4.60కే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి హయాంలో 2022 లో రూ.5.12కు నాటి ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటే.. మా ప్రభుత్వం యూనిట్ విద్యుత్ ను రూ.4.60కి తగ్గించి ఒప్పందం చేసుకున్నామని వివరించారు. 1,700 ఎకరాలను రైతుల నుంచి తీసుకుని వారికి ఏడాదికి రూ.31,000 కౌలు అందిస్తున్నామని అన్నారు. అంతేగాక రాష్ట్రానికి యాక్సిస్ ఎనర్జీ నుంచి 9 శాతం జీఎస్టీ రూపంలో ఆదాయం లభిస్తుందన్నారు. యాక్సిస్ ఎనర్జీ తన పెట్టుబడులను ఏపీలో పెట్టిందని దీని ద్వారా.. విద్యుత్ కొనుగోళ్లు చేస్తుండటం వల్ల ట్రాన్స్మిషన్ లాస్ లు లాంటివి ఉండవని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఇటువంటి ఒప్పందాల ద్వారా విద్యుత్ ఛార్జీలు తగ్గించి ప్రజలపై భారం లేకుండా చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన అని మంత్రి స్పష్టం చేశారు. పెట్టుబడిదారుల్ని తరిమికొట్టిన చరిత్ర జగన్ ది అయితే...., పెట్టుబడులను ఆహ్వానించి రాష్ట్రానికి ఆదాయం సమకూరుస్తూ ఉపాధి కల్పిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుదని మంత్రి గొట్టిపాటి కొనియాడారు.

## ఆపరేషన్ సింధూర్ కు ద

# అండగా దేశ ప్రజలు

### బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:ఆపరేషన్ సింధూర్ కు దేశ ప్రజలంతా దేశ ప్రధాని మోదీకి అండగా ఉన్నారని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ వెల్లడించారు.. గురువారం ఢిల్లీ లోని తెలంగాణ భవన్ వద్ద దేశ రక్షణ విషయంలో భారతీ-యులంతా ఒక్క తాటిమీదనే నిలుస్తామని, పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను స్వాధీనం చేసుకునే సరైన సమయమిదేనని అందుకు భారత సైన్యానికి సంపూర్ణ మద్దతుగా నిలుస్తామని ప్లకార్డులతో బలంగా నినదించారు.. దేశాన్ని సమర్ధవంతంగా నడిపించగల శక్తి బీసీలకి ఉందని . అందుకు మోదీ నాయకత్వమే నిదర్శననామన్నారు. గత చరిత్రకు భిన్నంగా నేడు మోదీ హయాంలో భారత్ శత్రు దుర్భేద్య దేశంగా మారిందని వెల్లడించారు. తదనంతరం దాసు సురేశ్ మీడియాతో మాట్లాడుతూ దేశవ్యాప్త కులగణన నిర్వహణకు కేంద్ర సర్కార్ సంకేతమివ్వడం చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. తమ ఉత్తరాది రాష్ట్రాల పర్యటనలో భాగంగా దేశవ్యాప్త కులగణన వలన అట్టడుగు వర్గాలకు కలిగే ప్రయోజనాలను చర్చిస్తూ మధ్య ప్రదేశ్ , రాజస్థాన్ , హర్యానా , పంజాబ్ , ఉత్తర ప్రదేశ్ , హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల లోని బీసీ మేధావులు , విద్యార్థి , ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలను కొనసాగించామన్నారు.. సర్వత్రా అట్టడుగు వర్గాలు ఈ సందర్భంగా జేజేలు పలుకుతున్నారన్నారు.కులగణనతో బడుగు బలహీన వర్గాల స్థితిగతుల సమగ్ర సమాచారం వెలుగులోకి రావడం తో బాటు వారి జీవితాల్లో, విద్య ఉద్యోగ వ్యాపార, పారిశ్రామిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఘణనీయమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కేంద్రం కులగణన నిర్వహణతో బాటు సబ్బండ వర్గాలకు దేశ సంపదను, అవకాశాలను సమానంగా వితరణ చేయాల్సిందిగా కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక సభ్యులు పరికిపండ్ల అశోక్ , న్యూ ఢిల్లీ యూత్ జనరల్ సెక్రటరీ రజత్ వర్మ , అఖిల్ భారత యాదవ్ సంఘ్ ప్రతినిధి సునీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండలో సైతం కొనసాగుతున్న బి సి మేలు కోలుపు రథ యాత్ర

### ప్రతి పల్లెలో బీసీల జెండాను ఎగుర వేస్తాం - జీవో 29 రద్దు చేయాలి, నిరుద్యోగులకు న్యాయం చేయాలి. బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:
రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీసీ మేలు కోలుపు రథ యాత్ర ఈ గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్నది, జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న యాత్రలో బీసీ నేతలు పాల్గొని జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంత వాటా కావాలని నినదించారు, గురువారం జిల్లా కేంద్రంలోని ఫూలే చౌరస్తాలో జరిగిన కార్యమంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ, ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని, జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి దేశ అభివృద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, గతంలో బీసీల ప్రాథమిక హక్కుయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు. ఈ యాత్రకు స్థానిక సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శణాల మల్లేష్, జక్కుల సత్యనారాయణ, దాసరి రమేష్, బొమ్మకంటి రమేష్ , చిలుక విలాస్, ఎర్రం నర్గింగా రావు, ఉదరి నగేష్, అల్లూరి భూమన్న, దర్శరణల నగేష్ ,తన్నీరు నవత, అసం రమాదేవి, అనుముల ఉషాన్న, కుర్ర రవి, చిప్ప గంగాన్న తదితరులు స్వాగతం పలుకగా దాసరి రమేష్ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శణల మల్లేష్ మాట్లాడుతూ బీసీల పోరాటానికి సిపిఎం పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు, బొమ్మకంటి రమేష్, చిలుక విలాస్, ఏర్రం నర్సింగా రావు మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్, బీసీల పోరాటాన్ని ప్రతి పల్లెకు చేర్చేందుకు పోరాడుతున్నారని వారి పోరాటం ఫలించాలని ఆకాంక్షించారు, ప్రతి పల్లెలో బీసీలు ఐక్యంగా ఉండాలని తద్వారా బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.
అల్లూరి భీమన్న, దర్శనల నగేష్ మాట్లాడుతూ బీసీల ఐక్యతతో ఎస్సీ, ఎస్టి, బి సి మైనార్టీ రాజ్యం సాధిద్దాం అన్నారు. అనంతరం జక్కని సంజయ్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు మాచర్ల శ్రీనివాస్, నామాని అర్జున్, స్థానిక కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ సంబరాలకు రంగం సిద్ధం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మిస్ వరల్డ్ పోటీలకు అంతా సిద్ధం, ఎల్లుండి సాయంత్రం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు అధికారికంగా ప్రారంభం, ఏర్పాట్లన్నీ తుదిదశకు చేరడంతో హైదరాబాద్ నగరాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసిన ప్రభుత్వ యంత్రాంగం, ఇప్పటివరకు 95 దేశాలకు చెందిన కంటెస్టెంట్లు హైదరాబాద్ చేరుకోగా మిగిలినవారు రానున్న రెండు రోజుల్లో రానున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు , 28 మంది నిర్వహణ ప్రతినిధులు 17 మంది సహాయకులు సహా మిస్ వరల్డ్ సంస్థ నుంచి వచ్చిన బృందానికి తెలంగాణ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి బస ఏర్పాట్లు చేసిన టూరిజం శాఖ, వారికీ ట్రిడెంట్ హోటల్ వద్ద విదేశీ అతిథులకు భారీ భద్రత కల్పించిన పోలీసులు, ఇవాళ రేపు రిహార్సల్స్ లో పాల్గొననున్న కంటెస్టెంట్లకు బ్రీఫింగ్ ఇస్తున్న నిర్వాహకులు, చారిత్రక పర్యాటక ప్రదేశాల సందర్శనతో పాటు బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన కార్యక్రమాల్లో పాల్గొననున్న కంటెస్టెంట్లు, ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావుతో ఉన్నతాధికారుల సమీక్ష, 'తెలంగాణ జరూర్ ఆనా' నినాదంతో రాష్ట్ర పర్యాటకరంగాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలని ప్రభుత్వ లక్ష్యం, ఈ నెలాఖరువరకు జరిగే కార్యక్రమాల్లో ఐదు వేల మంది సామాన్యులకు వీక్షణ అవకాశం కల్పించేందుకు టూరిజం వెబ్ సైట్ ద్వారా నమోదు ప్రక్రియ ప్రారంభం.

# జమ్మూ ఎయిర్ పోర్ట్పై రాకెట్ దాడి!

### నగరం మొత్తం బ్లాక్ అవుట్



పాకిస్థాన్ మరోసారి భారత్పై దాడికి తెగబడింది. జమ్మూ ఎయిర్ పోర్ట్పై రాకెట్ దాడి చేసినట్లు సమాచారం. ఇప్పటికే జమ్మూ నగరం అంతా బ్లాక్ అవుట్ ప్రకటించారు. ప్రజలందరూ ఇళ్లలోనే ఉండాలిన సైన్యం సైరన్ మోగించింది. పాకిస్థాన్ నుంచి వస్తున్న డ్రోన్లను భారత సైన్యం పేల్చేసింది. భారత్ చేసిన ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ పిచ్చిగా ఎదురుదాడికి దిగుతోంది. ఎప్పటికప్పుడు భారత సైన్యం పాక్ దాడిని తిప్పి కొడుతోంది. దీని తరువాత ఎయిర్ సైరన్లు మోగాయి. జమ్మూ అంతటా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రజలు తమ ఇళ్లలోనే ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. జమ్మూలోని వివిధ ప్రాంతాల్లో బ్లాక్అవుట్ విధించారు. జమ్మూలో 5-6 పేలుళ్ల శబ్దాలు వినిపించాయని చెబుతున్నారు. పాకిస్థాన్ డ్రోన్లు భారతదేశంలోకి ప్రవేశిస్తున్నట్లు కనిపించాయి. పాకిస్థాన్ దుందుడుకు చర్యలకు భారత సైన్యం దీటైన సమాధానం ఇస్తోంది. మాతా వైష్ణో దేవి వద్ద బ్లాక్అవుట్ విధించబడింది. సైన్యం వైమానిక రక్షణ వ్యవస్థను సంసిద్ధం చేసింది. డ్రోన్లు, క్షిపణుల దాడులు జరిగే అవకాశం అయితే.. జమ్మూఎయిర్ పోర్ట్పై రాకెట్ దాడికి సంబంధించిమరిన్ని వివరాలు తెలియాల్సిఉంది.

# పౌరసరఫరాల వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించండి

### ప్రజల సంతృప్తి పరమావధిగా తీర్చిదిద్దండి - మే 15 నుంచి వాట్సప్ గవర్నన్స్ ద్వారా రేషన్ దరఖాస్తుల స్వీకరణ - అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిరేషన్ సరుకుల పంపిణీ, దీపం-2 పథకం అమలు, ధాన్యం సేకరణలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా.... అవకతవకలు జరగకుండా మొత్తం వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని పౌరసరఫరాల శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. ప్రజల్లో పూర్తి సంతృప్తి చెందేలా సేవలు అందించాల్సి ఉందన్నారు. ఎక్కడా రేషన్ బియ్యం రీ సైక్లింగ్ జరగకుండా చూడాలన్నారు. రైస్ కార్డులో పేర్లు నమోదైనప్పటికీ, జీఎస్డబ్ల్యుఎస్ డేటాలో లేని 79,173 మంది వివరాలపై వెంటనే పరిశీలన చేసి సరిచేయాలన్నారు. మరోవైపు, రైస్ కార్డులకు సంబంధించి ఈనెల 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద సేవలు అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**3.94 కోట్ల మందికి ఈ కేవైసీ పూర్తి :**రాష్ట్రంలో ప్రస్తుతం 1,46,21,223 రైస్ కార్డులు ఉండగా, అందులో 4,24,59,028 మంది సభ్యులున్నారు. వీరిలో ఇప్పటికే 3.94 కోట్ల మంది మాత్రమే ఈ కేవైసీ చేయించుకున్నారు. ఇంకా 23 లక్షల మంది ఈ కేవైసీ చేసుకోవాల్సి ఉంది. 0 నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు, అలాగే 80 ఏళ్లకు పైబడిన వారికి ఈ కేవైసీ నుంచి మినహాయింపు ఇచ్చారు. వచ్చే నెల 30 కల్లా రాష్ట్రంలో అందరికీ ఈ కేవైసీ పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. అలాగే, ఈ నెల 7 నుంచి కొత్త రైస్ కార్డులకు దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. దీంతో పాటు స్ప్లిట్టింగ్, అడిషన్, డిలీషన్, సరెండర్, అడ్రస్ మార్పు, అప్డేషన్ వంటి 7 సర్వీసులను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీనికి విశేష స్పందన వస్తోంది.

**50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ :**గడిచిన ఖరీఫ్ సీజన్లో 35.94 లక్షల మెట్రిక్ టన్నులు, రబీ సీజన్లో 14.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల దగ్గర నుంచి సేకరించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రైతులకు ఖరీఫ్లో రూ.8,278 కోట్లు, రబీలో రూ.3,076 కోట్లు ధాన్యం సేకరణ నిమిత్తం చెల్లించినట్టు తెలిపారు. ముఖ్యమంత్రితో జరిగిన సమీక్షలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, సంరక్షణ ఉపాధ్యాయుల బాధ్యత

### మంత్రి డా.డోలా శ్రీ శ్రీ బాల వీరాంజనేయస్వామి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, సంరక్షణ ఉపాధ్యాయుల బాధ్యత అని, పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, సిబ్బంది కష్టపడి పని చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు అమరావతిలోని విట్ యూనివర్సిటీలో గురుకులాల డీసీవోలు, ప్రిన్సిపాళ్లకు గురు మిత్ర ఏ%×% యాప్, విద్యార్థులకు విద్య ఆరోగ్యం, సంరక్షణపై వర్క్ షాప్ నిర్వహించారు.
ఈవర్క్ షాప్ కి ముఖ్య అతిథిగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హాజరయ్యారు. గురు మిత్ర ఏ%×% యాప్ లో సీబీఎస్ఈ సిలబస్, విద్యార్థుల పాఠ్యాంశాలు రూపొందించడం జరిగిందని, ఇవి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయని %ూూాబౌ=జు×ూ% కార్యదర్శి వి.ప్రసన్న వెంకటేశ్ మంత్రికి తెలిపారు. ప్రత్యేకంగా ఓ వెబ్సైట్ రూపొందించి అందులో విద్యార్థుల నెలవారి పరీక్ష ఫలితాలు, మరియు విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ అప్లోడ్ చేసి పర్యవేక్షణ చేసేలా ప్రణాళిక రూపొందించినట్టు మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....కూటమి ప్రభుత్వం వచ్చాక సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాం.
విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, సంరక్షణ ఉపాధ్యాయుల బాధ్యత. విద్యార్థులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలి. పది, ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గతంలో ఎన్నడూ లేని విధంగా నగదు పురస్కారాలు అందజేసి వారిని మరింత ప్రోత్సహిస్తున్నాం. వచ్చే ఏడాది గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలి. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు రావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం. ప్రతి పాఠశాలలో పారిశుధ్యం, పరిశుభ్రత మెరుగ్గా ఉండాలి. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవు. ప్రిన్సిపాల్లు, వార్డెన్లు ప్రతిరోజు మరుగుదొడ్లు పరిశీలించాలి.
పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్ కి హాస్టల్ వార్డెన్లు తప్పనిసరిగా హాజరవ్వాలి. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కోసం ప్రతి వారం ఒక పీరియడ్ బోధించాలి. ప్రతిరోజు ఉదయం ప్రేయర్ లో వార్తాపత్రికల్లో వచ్చే దేశ, రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య అంశాలను విద్యార్థులకు తెలియపరచాలి. విద్యార్థినుల ఆరోగ్యం పట్ల టీచర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి కాస్మోటిక్ కిట్స్, నైట్ డ్రెస్ అందజేస్తాం. గురుకులాలు, వసతి గృహాల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులతో అదనంగా మరుగుదొడ్లు నిర్మించాం. ఉచిత నీట్ కోచింగ్ సెంటర్లు 10 కి పెంచుతున్నాం. పేదింటి బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లు అవ్వాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం. పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, సిబ్బంది కష్టపడి పని చేయాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం. నాయక్, డిప్యూటీ డైరెక్టర్ లావణ్య వేణి, విట్ యూనివర్సిటీ వైస్ చాన్సులర్, %ూూాబౌ=జు×ూ% అదనపు కార్యదర్శి సునీల్ రాజ్ కుమార్, అన్ని జిల్లాల డీసీవోలు, ప్రిన్సిపాల్లు పాల్గొన్నారు.

## MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి up to 30.06.2024 & MSGL, SPL 16, One Plus, Guide prepaid, Super value, ADGL and all other 6 months tenure gold loans up to 30.09.2024 and MSGB, SME Suvarna & EMI due upto 31.03.2025. Also those gold loans where interest is due and not paid up to 31.03.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 09-06-2025 & 10-06-2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**Auction Date: 09-06-2025 - MEDCHEL DISTRICT - A S RAO NAGAR:** 0775000449, 0775000451, 0775000462, 0775000476, 0775000478, 0775000489, 0775000491, 0775000501, 0775000518, 0775000542, 0775000557, 0775000562, 0775000568, 0775000579, 0775000591, 0775000604, 0775000635, 0775000637, 0775000640, 0775000642, 0775000647, 0775000650, 0775000659, 0775000667, 0775000682, 0775000685, 0775000688, 0775000698, 0775000702, 0775000706, 0775000717, 0775000740, 0775000755, 0775000760, 0775000773, 0775000782, 0775000787, 0775000797, 0775000803, 0775000808, 0775000812, 0775000814, 0775000815, 0775000816, 0775000818, 0775000829, 0775000834, 0775000842, 0775000856, 0775000859, 0775000875, 0775000876, 0775000886, 0775000894, 0775000902, 0775000903, 0775000908, 0775000909, 0775000916, 0775000932, 0775000949, 0775000955, 0775000964, 0775000968, 0775000969, 0775000974, 0775000977, 0775000981, 0775000998, 0775001002, 0775001009, 0775001010, 0775001014, 0775001017, 0775001018, 0775001028, 0775001033, 0775001046, 0775001048, 0775001057, 0775001061, 0775001076, 0775001083, 0775001087, 0775001106, 0775001111, 0775001117, 0775001120, 0775001122, 0775001128, 0775001130, 0775001142, 0775001156, 0775001166, 0775001192, 0775001203, 0775001206, 0775001208, 0775001256, 0775001264, 077500429, 077500435, 077500467, 077500478, 077500480, 077500481, 077500492, 077500500, 077500516, 077500517, 077500518, 077500519, 077500529, 077500533, 077500543, 077500544, 077500548, 077500549, 077500557, 077500559, 077500570, 077500576, 077500577, 077500621, 077500627, 077500629, 077500630, 077500631, 077500641, 077500643, 077500645, 077500646, 077500649, 077500650, 077500653, 077500658, 077500659, 077500660, 077500662, 077500664, 077500667, 077500673, 077500677, 077500678, 077500685, 077500686, 077500687. **ALWAL:** 1631000453, 1631000454, 1631000461, 1631000484, 1631000491, 1631000492, 1631000493, 1631000510, 1631000512, 1631000513, 1631000519, 1631000521, 1631000537, 1631000540, 1631000545, 1631000548, 1631000549, 1631000553, 1631000566, 1631000567, 1631000576, 1631000577, 1631000580, 1631000586, 1631000604, 1631000622, 1631000640, 1631000641, 1631000645, 1631000649, 1631000652, 1631000657, 1631000660, 1631000662, 1631000673, 1631000674, 1631000684, 1631000713, 1631000742, 1631000759, 1631000765, 1631000771, 1631000783, 1631000786, 1631000797, 1631000821, 1631000829, 1631000832, 1631000835, 1631000857, 1631000862, 1631000875, 1631000878, 1631000889, 1631000899, 1631000913, 1631000942, 1631000946, 1631000954, 1631000957, 1631000958, 1631000976, 1631000979, 1631000980, 1631000990, 1631000998, 1631001005, 1631001015, 1631001025, 1631001026, 1631001028, 1631001029, 1631001035, 1631001036, 1631001042, 1631001048, 1631001058, 1631001068, 1631001069, 1631001074, 1631001079, 1631001081, 1631001096, 1631001098, 1631001101, 1631001104, 1631001111, 1631001114, 1631001115, 1631001121, 1631001122, 1631001131, 1631001137, 1631001138, 1631001147, 1631001149, 1631001156, 1631001158, 1631001165, 1631001190, 1631001191, 1631001192, 1631001203, 1631001208, 1631001221, 1631001223, 1631001233, 1631001239, 1631001245, 1631001254, 1631001273, 1631001275, 1631001280, 1631001282, 1631001284, 1631001285, 1631001286, 1631001302, 1631001303, 1631001305, 1631001306, 1631001308, 1631001309, 1631001315, 1631001325, 1631001327, 1631001331, 1631001334, 1631001342, 163100385, 163100392, 163100405, 163100413, 163100448, 163100454, 163100483, 163100484, 163100485, 163100488, 163100494, 163100499, 163100500, 163100501, 163100503, 163100544, 163100551, 163100553, 163100568, 163100575, 163100580, 163100586, 163100587, 163100590, 163100594, 163100597, 163100598, 163100600, 163100603, 163100609, 163100611, 163100613. **ANANDBAGH:** 2040000356, 2040000392, 2040000408, 2040000417, 2040000421, 2040000461, 2040000493, 2040000494, 2040000518, 2040000526, 2040000529, 2040000538, 2040000577, 2040000585, 2040000595, 2040000603, 2040000604, 2040000606, 2040000607, 2040000616, 2040000628, 2040000638, 2040000648, 2040000429, 2040000452, 2040000457, 2040000481, 2040000508, 2040000518, 2040000519, 2040000522, 2040000529, 2040000535, 2040000545, 2040000546, 2040000549, 2040000558, 2040000586, 2040000599, 2040000601, 2040000602, 2040000603, 2040000604, 2040000612, 2040000617, 2040000619, 2040000621, 2040000623, 2040000642, 2040000646, 2040000650, 2040000654, 2040000657, 2040000658, 2040000665, 2040000666, 2040000670, 2040000676, 2040000683, 2040000684, 2040000686, 2040000687, 2040000688, 2040000689, 2040000695, 2040000701, 2040000704, 2040000714, 2040000716, 2040000726, 2040000732, 2040000733, 2040000740, 2040000745, 2040000752, 2040000757, 2040000768, 2040000769, 2040000778, 2040000783, 2040000786, 2040000796, 2040000799, 2040000802, 2040000806. **BALANAGAR:** 051500552, 051500553, 051500554, 051500582, 051500621, 051500668, 051500671, 051500682, 051500695, 051500696, 051500711, 051500713, 051500721, 051500722, 051500741, 051500746, 051500747, 051500761, 051500764, 051500767, 051500843, 051500860, 051500889, 051500919, 051500953, 051500958, 051500961, 051500962, 051500964, 051500965, 051500966, 051500984, 051501000, [illegible]

[illegible] 077601245, 077601249, 077601251, 077601278, 077601327, 077601349, 077601374, 077601376, 077601381, 077601406, 077601410, 077601412, 077601414, 077601420, 077601421, 077601427, 077601444, 077601445, 077601461, 077601465, 077601485, 077601487, 077601488, 077601493, 077601495, 077601496, 077601507, 077601515, 077601518, 077601522, 077601524, 077601525, 077601530, 077601537, 077601550, 077601552, 077601555, 077601557, 077601559, 077601569, 077601575, 077601582, 077601584, 077601585, 077601586, 077601587, 077601588, 077601589, 077601590, 077601591, 077601592, 077601608, 077601610, 077601612, 077601616, 077601622, 077601623, 077601627, 077601637, 077601638, 077601642, 077601648, 077601685, 077601695. **YAPRAL:** 3047000946, 3047000950, 3047000951, 3047000969, 3047001013, 3047001023, 3047001028, 3047001035, 3047001085, 3047001086, 3047001108, 3047001160, 3047001188, 3047001242, 3047001251, 3047001275, 3047001284, 3047001304, 3047001327, 3047001338, 3047001363, 3047001366, 3047001382, 3047001396, 3047001409, 3047001419, 3047001433, 3047001471, 3047001473, 3047001477, 3047001486, 3047001489, 3047001503, 3047001509, 3047001513, 3047001518, 3047001523, 3047001529, 3047001531, 3047001535, 3047001553, 3047001554, 3047001565, 3047001570, 3047001572, 3047001574, 3047001576, 3047001600, 3047001607, 3047001609, 3047001616, 3047001627, 3047001641, 3047001646, 3047001648, 3047001667, 3047001676, 3047001690, 3047001703, 3047001705, 3047001710, 3047001728, 3047001731, 3047001735, 3047001741, 3047001743, 3047001761, 3047001763, 3047001768, 3047001770, 3047001784, 304700472, 304700494, 304700500, 304700506, 304700509, 304700513, 304700574, 304700587, 304700594, 304700600, 304700623, 304700626, 304700627, 304700638, 304700655, 304700661, 304700671, 304700672, 304700687, 304700691, 304700693, 304700703, 304700704, 304700706, 304700712, 304700750, 304700763, 304700769, 304700784, 304700797, 304700813, 304700819, 304700848, 304700873, 304700883, 304700885, 304700890, 304700896, 304700897, 304700898, 304700903, 304700919, 304700921, 304700928, 304700932, 304700940, 304700943, 304700946, 304700949, 304700950, 304700960, 304700970, 304700973, 304700986, 304700987, 304700992, 304701000, 304701003, 304701015, 304701016, 304701019, 304701023, 304701024, 304701025, 304701029, 304701030, 304701042, 304701043, 304701048, 304701057, 304701062, 304701065, 304701074, 304701091, 304701094, 304701104, 304701109, 304701114, 304701116, 304701156, 304701164, 304701165, 304701173, 304701174, 304701179, 304701183, 304701185, 304701187, 304701188, 304701209, 304701211, 304701213, 304701215, 304701248, 304701252, 304701254, 304701255, 304701257, 304701258. **YELLAREDDYGUDA-HANUMAN NAGAR:** 2947000743, 2947000759, 2947000768, 2947000775, 2947000791, 2947000794, 2947000813, 2947000829, 2947000835, 2947000867, 2947000902, 2947000918, 2947000939, 2947000960, 2947000961, 2947000978, 2947000981, 2947000983, 2947000986, 2947001014, 2947001026, 2947001090, 2947001104, 2947001134, 2947001162, 2947001170, 2947001177, 2947001202, 2947001213, 2947001215, 2947001217, 2947001220, 2947001222, 2947001223, 2947001229, 2947001230, 2947001234, 2947001237, 2947001241, 2947001260, 2947001272, 2947001274, 2947001278, 2947001306, 2947001325, 2947001328, 2947001336, 2947001341, 2947001342, 2947001350, 2947001365, 2947001369, 2947001370, 2947001372, 2947001378, 2947001394, 2947001401, 2947001408, 2947001419, 2947001421, 2947001422, 2947001435, 2947001446, 2947001449, 2947001470, 2947001471, 2947001472, 2947001510, 2947001513, 2947001515, 2947001525, 2947001527, 2947001550, 2947001595, 2947001615, 2947001617, 2947001618, 2947001631, 2947001638, 2947001639, 2947001659, 2947001678, 2947001682, 2947001689, 2947001693, 2947001702, 2947001719, 2947001722, 2947001727, 2947001736, 2947001776, 2947001782, 294700452, 294700460, 294700469, 294700484, 294700522, 294700531, 294700532, 294700546, 294700557, 294700558, 294700559, 294700563, 294700569, 294700571, 294700572, 294700573, 294700608, 294700613, 294700614, 294700615, 294700625, 294700637, 294700638, 294700640, 294700641, 294700643, 294700644.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 19-06-2025 & 20-06-2025 ఉ.10.00 గం.లకు **THIRUMALGHERY:** FIRST FLOOR, PLOT NO:57, P & T COLONY, BESIDERAYMONDS SHOW ROOM, THIRUMALGHERY VILLAGE SECUNDERABAD, TELANGANA, 500015. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

# ధర్మశాలలో బ్లాక్ అవుట్..?

## పంజాబ్ కింగ్స్, ఢిల్లీ మ్యాచ్ రద్దు



ఐపీఎల్-2025లో భాగంగా ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరుగుతున్న మ్యాచ్ రద్దు అయింది. భద్రతా కారణాల దృష్ట్యా మ్యాచ్‌ను నిర్వహకులు రద్దు చేశారు. భారత్-పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తల నడుమ స్థానికంగా బ్లాక్ అవుట్ విధించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మ్యాచ్‌ను మధ్యలోనే ఆపేశారు. ఐపీఎల్ చైర్మెన్ అరుణ్ ధుమాల్ స్వయంగా రంగంలోకి దిగి ప్రేక్షకులను స్టేడియం నుంచి బయటకు పంపించారు. జమ్మూలో జారీ చేయబడిన రెడ్ అలర్ట్ ఆధారంగా ముందు జాగ్రత్త చర్యగా ఈ మ్యాచ్‌ను రద్దు చేసినట్లు ధుమాల్ పేర్కొన్నారు. వర్షం కారణంగా గంట ఆలస్యంగా మొదలైన ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. పంజాబ్ స్కోర్ 10.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 122 పరుగులు చేసింది.

ప్రియాన్ష్ ఆర్య ఔటైన వెంటనే స్టేడియంలో ఫ్లడ్ లైట్స్ ఒక్కసారిగా ఆగిపోయాయి. దీంతో ఫ్లడ్ లైట్ల సమస్య తలెత్తడంతో మ్యాచ్ ఆగిపోయిందని అంతా భావించారు. అంతకు ముందు వర్షం కారణంగా మ్యాచ్ ఓ గంట ఆలస్యంగా 8:30కు ప్రారంభమైంది. ఆట రద్దయ్యే సమయానికి 10.1 ఓవర్లకు పంజాబ్ కింగ్స్ ఒక వికెట్ నష్టపోయి 122 పరుగులు చేసింది. ప్రియాంశ్ ఆర్య (70బీ 34 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లు), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (50బీ 28 బంతుల్లో 7 ఫోర్లు) చెలరేగారు. ప్రియాంశ్ ఆర్య ఔటైన తర్వాత శ్రేయస్ అయ్యర్ క్రీజులోకి వచ్చాడు. తర్వాత మ్యాచ్ రద్దయింది. కానీ భద్రతా కారణాల దృష్ట్యా అధికారులు ఉద్దేశ్వపూర్వకంగానే ఫ్లడ్ లైట్స్ ఆపి, మ్యాచ్ రద్దు చేశారు. అయితే టెక్నికల్ ఫెయిల్యూర్ కారణంగానే మ్యాచ్‌ని రద్దు చేస్తున్నట్టుగా బీసీసీఐ ఓ ప్రకటనలో పేర్కొంది. మ్యాచ్ రద్దు కావడంతో ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ జట్లకు చెరో పాయింట్ లభించింది. స్టేడియంలో ప్రేక్షకులు పూర్తిగా బయటకు వెళ్లే వరకు ఒక స్టాండ్ వైపు మాత్రమే లైట్స్ ఆన్ చేసి ఉంచారు. తొక్కిసలాట జరగకుండా ప్రేక్షకులను సురక్షితంగా బయటకు వెళ్లేలా స్థానిక పోలీసులు, భారత సైనిక బలగాలు జాగ్రత్తలు తీసుకున్నారు.

### ఆపరేషన్ సిందూర్' ఎఫెక్ట్

## ముంబయి- పంజాబ్ మ్యాచ్ వేదికలో మార్పు



2025 ఐపీఎల్‌లో మే 11న ధర్మశాల వేదికగా జరగనున్న ముంబయి ఇండియన్స్- పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌పై 'ఆపరేషన్ సిందూర్' ఎఫెక్ట్ పడింది. దేశంలో టెన్షన్ వాతావణం నెలకొన్న నేపథ్యంలో భారత ప్రభుత్వం ఉత్తర భారత్‌లో ధర్మశాల సహా పలు ఎయిర్‌పోర్ట్‌లను తాత్కాలికంగా మూసివేసింది. దీంతో ముంబయి- పంజాబ్ మ్యాచ్ వేదిక మారింది.మే 11న జరగాల్సిన ఈ మ్యాచ్‌ను ఐపీఎల్ నిర్వాహకులు గుజరాత్‌లోని అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియానికి షిఫ్ట్ చేశారు. ఈ విషయాన్ని గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ అనిల్ పటేల్ ఈటీవీ భారత్‌తో తెలిపారు. దీంతో మ్యాచ్ నిర్వాహణపై క్లారిటీ వచ్చేసింది.

# వరుణ్ చక్రవర్తికి బీసీసీఐ షాక్..



కోల్‌కతా నైట్ రైడర్స్‌కు దెబ్బ మీద దెబ్బ పడుతోంది. ప్లేఆఫ్స్ చేరాలంటే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ చేతుల్లో 2 వికెట్ల తేడాతో క్లోజ్ ఫైట్‌లో ఓడిపోయింది కేకేఆర్. దీంతో ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇకపై ఆడాల్సిన 2 మ్యాచుల్లోనూ నెగ్గినా ప్లేఆఫ్స్ చేరాలంటే ఇతర జట్ల గెలుపోటముల మీద ఆధారపడక తప్పదు. ఇలాంటి సిచ్యువేషన్‌లో రహానె సేనకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ టీమ్ ప్రధాన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి బిగ్ షాక్ ఇచ్చింది భారత క్రికెట్ బోర్డు. అతడికి 25 శాతం ఫైన్ వేసింది. అసలు వరుణ్ చేసిన తప్పేంటి.. అనేది ఇప్పుడు చూద్దాం..

**తప్పేంటి..** లెవల్ 1 నేరం కింద ఆర్టికల్ 2.5 కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించాడనే కారణంతో వరుణ్ చక్రవర్తిపై 25 శాతం జరిమానా విధించింది బీసీసీఐ. అలాగే అతడికి ఒక డీమెరిట్ పాయింట్ కూడా వేసింది. చెన్నైతో మ్యాచ్‌లో డెవాల్డ్ బ్రెవిస్‌ను ఔట్ చేశాడు వరుణ్. 25 బంతుల్లో 52 పరుగుల విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన బ్రెవిస్ జోరును చూసి కేకేఆర్ భయపడసాగింది. ఈ తరుణంలో అతడ్ని ఔట్ చేసిన వరుణ్.. క్రీజును వదిలేసి వెళ్లిపొమ్మంటూ చేతితో సంజ్ఞ చేశాడు. దీంతో ఫైన్ విధించారు. అయితే మ్యాచ్ రిఫరీ ఎదుట వరుణ్ తన నేరాన్ని ఒప్పుకున్నాడని ఐపీఎల్ ఓ ప్రకటనలో తెలిపింది. కాగా, బ్యాటర్ ఔట్ అయినప్పుడు అతడి వైపు ఏ ప్లేయర్ అయినా ఉపయోగించే భాష లేదా సంజ్ఞలకు సంబంధించినదే ఆర్టికల్ 2.5. జెంటిల్మన్ గేమ్‌లో ఇలాంటి వాటికి చోటు లేదని.. అసభ్యకర, ఓవర్ అగ్రెసివ్ సెలబ్రేషన్స్‌కు అడ్డుకట్ట వేయాల్సిందేనని కొందరు నెటిజన్స్ అంటున్నారు. బీసీసీఐ నిర్ణయం భేష్ అని.. తప్పు చేయాలంటే భయపడేలా ఫైన్ వేయడం, డీమెరిట్ పాయింట్‌తో మందలించడం కరెక్ట్ అని కామెంట్స్ చేస్తున్నారు.

### హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ 2025

# సమర్థ్ బ్లైండ్ క్రికెట్ ఛాంపియన్‌షిప్



గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ సమర్థ్ ఛాంపియన్‌షిప్ ఫర్ బ్లైండ్ క్రికెట్ యొక్క రెండవ ఎడిషన్‌ను ప్రకటించింది - ఇది అంతర్జాతీయ ద్వైపాక్షిక అంధ పురుషుల క్రికెట్ సిరీస్, దాని కార్పొరేట్ చొరవ - సమర్థ్ బై హ్యుందాయ్ దార్శనికతను ప్రతిబింబిస్తుంది. భారతదేశంలో వికలాంగుల పట్ల అవగాహన పెంచడానికి మరియు వారికి సాధికారత కల్పించడానికి సమర్థనం ట్రస్ట్ ఫర్ ది డిసేబుల్డ్ మరియు క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్‌తో భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఇంటర్నేషనల్ బైలేటరల్ క్రికెట్ సిరీస్ మరింత సమ్మిళిత సమాజాన్ని నిర్మించాలనే హ్యుందాయ్ దార్శనికతకు ఉదాహరణగా నిలుస్తుంది. ఇది అంతర్జాతీయంగా బహిర్గతం కావడానికి ఒక వేదికను అందించడమే కాకుండా భారతదేశం అంతటా దృష్టి లోపం ఉన్న యువతలో శారీరక మరియు సామాజిక అభివృద్ధిని పెంపొందించడంలో కీలకమైన అడుగును కూడా సూచిస్తుంది.

సమర్థ్ ఛాంపియన్‌షిప్ ఫర్ బ్లైండ్ క్రికెట్ రెండవ ఎడిషన్ గురించి వ్యాఖ్యానిస్తూ, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ కార్పొరేట్ అఫైర్స్, కార్పొరేట్ కమ్యూనికేషన్ %౦% సోషల్, ఏవిపి %౦% వర్టికల్ హెడ్ - పునీత్ ఆనంద్ మాట్లాడుతూ, "హ్యుందాయ్ మోటార్ ఇండియాలో, మేము భారతదేశం యొక్క సమగ్ర వృద్ధికి కట్టుబడి ఉన్నాము మరియు మా సామాజిక కార్యక్రమాల ద్వారా మరింత సానుభూతిగల సమాజాన్ని నిర్మించాలని కోరుకుంటున్నాము. భారతదేశంలో, క్రికెట్ పట్ల ప్రేమకు అవధులు లేవు. ఇది కేవలం ఒక క్రీడ కంటే ఎక్కువటే ఇది ఒక భావోద్వేగం. సమర్థ్ ఛాంపియన్‌షిప్ ఫర్ బ్లైండ్ క్రికెట్ అనేది క్రీడల ద్వారా సమ్మిళితత్వం మరియు సాధికారతకు మా నిరంతర నిబద్ధతలో భాగం. సమర్థ్ ఛాంపియన్‌షిప్ ఫర్ బ్లైండ్ క్రికెట్ రెండవ ఎడిషన్ అథ్లెట్లకు వారి ప్రతిభను ప్రదర్శించడానికి ఒక వేదికను ఇస్తుంది మరియు వారి అచంచలమైన స్ఫూర్తితో చాలా మందిని ప్రోత్సహిస్తుంది. చలనశీలత మరియు అవకాశం అందరికీ ఉండాలని మేము నిజంగా విశ్వసిస్తున్నాము మరియు ఈ ఉద్యమంలో భాగం కావడం మాకు గౌరవంగా ఉంది. ప్రతి ఆటగాడికి మేము శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము మరియు మైదానంలో మరియు వెలుపల వారి ప్రతిభ విప్పుకోవడాన్ని చూడటానికి ఎదురుచూస్తున్నాము." అన్నారు.

ఈ ప్రకటనపై సిఏబిఐ ఛైర్మన్ మరియు వికలాంగుల కోసం సమర్థనం ట్రస్ట్ వ్యవస్థాపక ట్రస్టీ డాక్టర్ మహంతేష్ జి కివడసన్నవర్ మాట్లాడుతూ, "సమర్థ్ మరియు సమర్థనం అనే పేర్లలో కవితాత్మక ప్రతిధ్వని ఉంది, ఇద్దరూ బలం మరియు సామర్థ్యం అనే ఆలోచనలో పాతుకుపోయారు. ఈ భాగస్వామ్యం క్రికెట్‌ను అతీతంగా ఉంటుంది. ఇది వైకల్యంపై సామర్థ్యం విజయం సాధించే ప్రపంచాన్ని నిర్మించడం గురించి. హ్యుందాయ్ యొక్క సమర్థ్ చొరవ సమర్థనం యొక్క దీర్ఘకాల దార్శనికతతో చేతులు కలపడంతో, ఈ ఛాంపియన్‌షిప్ కేవలం ఒక టోర్నమెంట్‌గా కాకుండా, చేరిక, శ్రేష్ఠత మరియు అవకాశాల స్ఫూర్తికి ప్రపంచ నివాళిగా ఉద్భవించింది." అని వ్యాఖ్యానించారు.

భారత పురుషుల అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దుర్గారావు టోంపాకి మాట్లాడుతూ అన్నారు, "దక్షిణాఫ్రికా వంటి ప్రపంచ స్థాయి జట్టును ఎదుర్కోవడం వల్ల మా ఆటగాళ్లకు ముఖ్యంగా కొత్తవారికి, ఎదగడానికి, పోటీ పడటానికి మరియు వారి సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి అరుదైన అవకాశం లభిస్తుంది. హ్యుందాయ్, సిఏబిఐ మరియు సమర్థనం మద్దతుతో, మేము ప్రతి మ్యాచ్‌ను లెక్కించడానికి సిద్ధంగా ఉన్నాము." అని వివరించారు.

సమర్థ్ ఛాంపియన్‌షిప్ ఫర్ బ్లైండ్ క్రికెట్ మొదటి ఎడిషన్‌లో, భారత పురుషుల బ్లైండ్ క్రికెట్ జట్టు శ్రీలంక పురుషుల బ్లైండ్ క్రికెట్ జట్టుపై విజేతగా నిలిచింది. రెండవ ఎడిషన్‌లో భారత పురుషుల బ్లైండ్ క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికా పురుషుల బ్లైండ్ క్రికెట్ జట్టుతో తలపడనుంది, ఇది మే 12-17, 2025 మధ్య బెంగళూరులోని ముద్దెనహళ్లిలోని సాయి కృష్ణన్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది.

### జైపూర్ స్టేడియానికి

# బాంబు బెదిరింపులు

### దమ్ముంటే ప్రతిఒక్కరినీ కాపాడుకోండి అంటూమెయిల్

### మెయిల్పై విచారణ చేస్తున్న అధికారులు

### మే 16న పంజాబ్ కింగ్స్తో రాజస్థాన్ మ్యాచ్



జైపుర్లోని సవాయ్ మాన్సింగ్ క్రికెట్ స్టేడియంకు బాంబు బెదిరింపులు వచ్చాయి. 'వీలైతే ప్రతిఒక్కరినీ కాపాడుకోండి' అంటూ గురువారం ఉదయం 9 గంటల ప్రాంతంలో రాజస్థాన్ స్పోర్ట్స్ కౌన్సిల్కు ఓ మెయిల్ వచ్చింది. స్టేడియం అధికారులు వెంటనే జైపుర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. 'ఆపరేషన్ సిందూర్ విజయానికి గుర్తుగా మేం జైపుర్ స్టేడియంలో బాంబు పేలుడు నిర్వహిస్తాం. మీకు వీలైతే ప్రతిఒక్కరినీ కాపాడుకోండి' అంటూ మెయిల్ వచ్చిందని తెలిపారు. దీంతో భద్రతా దళాలు స్టేడియం చుట్టుపక్కల సెక్యూరిటీని కట్టుదిట్టం చేశాయి. మెయిల్పై అధికారులు విచారణ చేస్తున్నారు.ప్రస్తుతం భారత్లో ఐపీఎల్ 2025 కొనసాగుతోంది. జైపుర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్ టీమ్ మ్యాచ్లు ఆడుతోంది. మే 16న పంజాబ్ కింగ్స్తో రాజస్థాన్ తన చివరి లీగ్ మ్యాచ్ను జైపుర్లో ఆడనుంది. బాంబు బెదిరింపుల నేపథ్యంలో ఈ మ్యాచ్కు కట్టుదిట్టమైన భద్రత ఉండనుంది. జైపూర్కు బాంబు బెదిరింపులు రావడం ఇదే మొదటిసారి కాదు. గత కొన్ని నెలలుగా జైపూర్కు ఇలాంటి బెదిరింపులు చాలా వచ్చాయి. ఏప్రిల్ 3న జైపూర్ జిల్లా కలెక్టరేట్ను పేల్చివేస్తామని బెదిరింపు వచ్చింది. ఫిబ్రవరి 20న ఎస్ఎంఎస్ మెడికల్ కాలేజీని పిలుస్తామని బెదిరింపులు వచ్చాయి. అక్టోబర్ 4న జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయంకు బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. వరుస బెదిరింపులు నగర భద్రత గురించి ఆందోళనలను రేకెత్తించాయి.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## రామ్ పోతినేని - మైత్రీ మూవీ మేకర్స్



టైటిల్ అనౌన్స్ మెంట్ ఉస్తాద్ రామ్ పోతినేని కథానాయకుడిగా టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ లో ఓ సినిమా రూపొందుతోంది. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' విజయం తర్వాత యంగ్ అండ్ టాలెంటెడ్ మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. మే 15న రామ్ పోతినేని పుట్టినరోజు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన కొత్త సినిమా టైటిల్ అధికారికంగా అనౌన్స్ చేయడంతో పాటు గ్లింప్స్ కూడా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఇందులో సాగర్ పాత్రలో రామ్ పోతినేని, మహాలక్ష్మి పాత్రలో భాగ్యశ్రీ బోర్సే కనిపించనున్నారు.

## క్యామియో కాదు సీరియస్సే

మంచు విష్ణు లీడ్ రోల్ లో ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా కన్నప్ప. ఈ సినిమాను మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. సినిమాలో మంచు విష్ణుతో పాటు బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్, రెబల్ స్టార్ ప్రభాస్, మళయాళ స్టార్ మోహన్ లాల్ ఇలా అందరు భాగమయ్యారు. ఐతే కన్నప్ప సినిమా మొదటి టీజర్ సినిమాపై కాస్త నెగిటివిటీ తీసుకు రాగా తర్వాత వచ్చిన సాంగ్ ఇంకా రెండో టీజర్ ఇవన్నీ ప్రేక్షకులను మెప్పించాయి. ఈ సినిమాలో ప్రభాస్ చేస్తున్న రుద్ర రోల్ పై రెబల్ ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు. ఐతే సినిమాలో ప్రభాస్ ది క్యామియో రోల్ అనుకున్నారు కానీ అలా కాదని లేటెస్ట్ టాక్. ప్రభాస్ పాత్ర ముందు ఒక చిన్న సీన్ లాగా రాసుకున్నా కన్నప్పలో ప్రభాస్ ఉన్నాడని తెలిసే సరికి సినిమాపై ఒక రేంజ్ బజ్ ఏర్పడింది. అందుకే ప్రభాస్ తో అనుకున్న సీన్స్ పెంచారట. ఈ సినిమా చేసినందుకు ప్రభాస్ ఒక్క రూపాయ్ రెమ్యునరేషన్ గా తీసుకోలేదని విష్ణు చెప్పాడు. సో ఫ్రెండ్ కోసం ఫ్రీగానే కన్నప్ప సినిమాలో భాగం అయ్యాడు ప్రభాస్. అంతేకాదు ఈ సినిమాకు అడ్డు రాకూడదని రాజా సాబ్ సినిమాను కూడా గ్యాప్ తో వచ్చేలా ప్లాన్ చేస్తున్నారట. ప్రభాస్ క్యామియో రోల్‌తో వస్తున్న కన్నప్ప రెబల్ స్టార్ క్యామియోలా కాకుండా ఇంపార్టెంట్ రోల్ లానే ప్లాన్ చేశారట. సో ఈ మాత్రం హింట్ ఇస్తే ఇక రెబల్ ఫ్యాన్స్ ఊరుకుంటారా.. అంతేకాదు సినిమాలో ఏ యాస్పెక్ట్స్ ఎలా ఉన్నా ప్రభాస్ రుద్ర రోల్ క్లిక్ అయితే మాత్రం సినిమా రేంజ్ వేరేలా ఉంటుందని తెలుస్తుంది. అసలైతే ఏప్రిల్ లో రిలీజ్ అవ్వాల్సిన కన్నప్ప సినిమా జూన్ 27న రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.



## 'కుబేర' నుంచి ధనుష్ రష్మిక మందన



సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర భారతీయ సినిమాలో గేమ్-ఛేంజర్గా నిలవబోతోంది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా సినిమా నుంచి సరికొత్త పోస్టర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ధనుష్ రష్మిక మందన చిరునవ్వులతో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఇప్పటికే సినిమాలోని నాలుగు ప్రధాన పాత్రలను పరిచయం చేసిన ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ అద్భుతమైన స్పందనతో అంచనాలను పెంచింది. ఇటీవల రిలీజ్ అయిన ఫస్ట్ సింగల్ పోయిరా మామ చార్ట్ బస్టర్ హిట్ అయింది. మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్ లో ఉంది. 'పోయిరా మామా' సాంగ్‌తో కుబేర మీద ఉన్న హైప్ నెక్స్ట్ లెవెల్‌కి చేరుకుంది. మేకర్స్ త్వరలో ప్రమోషన్స్ ను కిక్ స్టార్ట్ చేయబోతున్నారు.
క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్‌తో అదరగొట్టే శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్‌గా తీర్చిదిద్దారు, ఇది ఈ సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎస్.వి.సి.ఎల్ఎల్‌పిపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు.

## అమీర్‌ఖాన్‌తో బన్నీ భేటీ

ఈ మధ్య కాలంలో తరచూ టాలీవుడ్ హీరోలు.. బాలీవుడ్ హీరోలు ఏదో ఒక సందర్భంలో ఎక్కువగా కలుసుకుంటున్నారు. అంతేకాదండోయ్ వాళ్ళతో కలిసి నటిస్తున్నారు కూడా. వార్2 సినిమాలో హృతిక్‌రోషన్‌తో కలిసి జూనియర్ ఎన్టీఆర్ నటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్‌తో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ భేటీ అయ్యారు. ముంబయిలోని ఆమిర్ నివాసానికి ప్రత్యేకంగా



వెళ్లిన బన్నీ ఆయనతో కొద్దిసేపు ముచ్చటించారు. అయితే, అకస్మాత్తుగా ఆమిర్‌తో బన్నీ సమావేశం కావడంపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కాంబినేషన్‌లో ఓ భారీ ప్రాజెక్టు రాబోతోందని, అందుకోసమే ఆమిర్‌తో బన్నీ భేటీ అయి చర్చించారని బాలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. ప్రస్తుతం తన తదుపరి చిత్రం 'సితారే జమీన్ పర్' పనుల్లో బిజీగా ఉన్న ఆమిర్ ఖాన్ ఆ తర్వాత భారీ బడ్జెట్‌తో మహాభారతం మూవీ తీయాలని చూస్తున్నాడు. ఈ మూవీలో స్టార్ హీరోలు నటిస్తారని ఆయన ఇటీవల ప్రకటించారు. తాజాగా బన్నీ వెళ్లి ఆమిర్‌తో భేటీ కావడంతో మహాభారతం మూవీ కోసమే అన్న చర్చ ఇండస్ట్రీలో నడుస్తోంది.

## క్రేజీ ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్న హీరో ధర్మ

"డ్రింకర్ సాయి" సినిమాలో నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు టాలెంటెడ్ హీరో ధర్మ. అందరి ప్రశంసలతో పాటు పలు అవార్డ్స్ కూడా దక్కించుకున్నారు. ఇప్పుడీ యంగ్ హీరో క్రేజీ ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్నారు. నటుడిగా తనను ప్రేక్షకులకు మరింత దగ్గర చేసేలా ఆ మూవీస్ ఉండబోతున్నాయి. వీటికి సంబంధించిన అనౌన్స్ మెంట్ త్వరలో చేయబోతున్నారు హీరో ధర్మ. గతేడాది థియేటర్స్ లోకి వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకుని మంచి విజయాన్ని సాధించింది. ఈ సినిమాలో హీరో ధర్మ తన డ్యాన్సులు, ఫైట్స్, యాక్టింగ్ తో అందరినీ మెప్పించాడు. సాయి పాత్రలో ధర్మ చేసిన పర్ ఫార్మెన్స్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. టీజింగ్, ఫన్, ఎమోషనల్ సీన్స్ లో మెచ్యూర్డ్ యాక్టింగ్ చేశాడు ధర్మ. తన నెక్స్ట్ మూవీస్ ను మరింత పర్ఫెక్ట్ గా ప్లాన్ చేస్తున్నాడీ యంగ్ హీరో. ఈ క్రమంలో ఇన్నోవేటివ్ స్క్రిప్ట్స్ లో నటించేందుకు, యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్స్ తో పనిచేసేందుకు హీరో ధర్మ ఆసక్తిగా ఉన్నారు.



## "కర్మణ్యే వాధికారస్తే" ట్రైలర్ రిలీజ్



బ్రహ్మాజీ, శత్రు, మాస్టర్ మహేంద్రన్ కీలక పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ 'కర్మణ్యేవాది కారస్తే' క్రైం ఇన్వెస్టిగేషన్ జానర్ లో రూపొందిన ఈ సినిమా ట్రైలర్ రిలీజైంది. 2.38 నిమిషాలు ఉన్న ఈ ట్రైలర్లో ఫైట్స్, గన్ ఫైరింగ్, రొమాన్స్, థ్రిలింగ్ వంటి సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. మూవీ ట్రైలర్లో బీజీఎమ్ హైలెట్‌గా నిలుస్తోంది. ఈ సినిమాలో ముఖ్యపాత్రల్లో బ్రహ్మాజీ, శత్రు, బెనర్జీ తదితరులు కనిపించనున్నారు. క్రైమ్ థ్రిల్లర్ గా రాబోతున్న ఈ చిత్రాన్ని డి ఎస్ ఎస్ దుర్గా ప్రసాద్ ఉషస్విని ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. అమర్ దీప్ చల్లపల్లి డైరెక్టర్‌గా చేస్తున్నారు. ఈ చిత్రా నికి సంబంధించి ట్రైలర్‌ను చిత్ర బృందం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ప్రభు ముఖ్య అతిథిగా హాజరై టీమ్‌కి విషెస్ చెప్పారు. హీరో మాస్టర్ మహేంద్ర మాట్లాడుతూ...." నాకు సినిమా చేయటం అంటే చాలా ఇష్టం. కానీ ఏదో ఒక కేరక్టర్ చేశాం అని అన్నట్లుగా కాకుండా మంచి కథలు చేయాలని నాకు అనిపిస్తుంది. అలా అనుకుంటున్న టైంలోనే ఈ సినిమాని నాకు చెప్పారు డైరెక్టర్. ఈ సినిమాలో నా క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా వుంటుంది. ఫస్ట్ హాఫ్ ఒక బాడీ లాంగ్వేజ్ ఉంటుంది, సెకండ్ హాఫ్‌లో ఒక బాడీ లాంగ్వేజ్ ఉంటుంది. నాకు సినిమా తప్ప ఇంకా ఏమి తెలియదు. నాలాగా సినిమానే ప్రపంచం అనుకునే వాళ్ళకి ఇలాంటి ఒక డైరెక్టర్ అండ్ ప్రొడ్యూసర్ దొరకడం చాలా కష్టం.

## సమంత నిర్మించిన హారర్-కామెడీ 'శుభం' సెన్సార్ పూర్తి

ప్రముఖ నటి, నిర్మాత సమంత నేతృత్వంలోని ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద నిర్మించిన తొలి చిత్రం 'శుభం'. ఈ చిత్రాన్ని మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్, ప్రమోషనల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. 'శుభం' మూవీని సెన్సార్ సభ్యులు వీక్షించారు. అనంతరం ఈ చిత్రానికి యు/ఎ సర్టిఫికేట్‌ను ఇచ్చారు. డిఫరెంట్ కామెడీ, హారర్ జానర్‌లో ఈ చిత్రం అద్భుతంగా ఉందని సెన్సార్ బృందం ప్రశంసలు కురిపించింది. ఈ చిత్రంలో యువ ప్రతిభావంతులైన హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. వివేక్ సాగర్ ఆకర్షణీయమైన నేపథ్య సంగీతం, క్లింటన్ సెరెజో పాటలు స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి. తన అభిరుచికి, ఆకర్షణీయమైన కథ చెప్పడంలో నిబద్ధతకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే సమంత ఈ 'శుభం'తో నిర్మాణంలోకి ఒక ముఖ్యమైన అడుగు వేసింది. కొత్త వారిని ప్రోత్సహిస్తూ నిర్మించిన ఈ చిత్రం మే 9న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో కొన్ని చోట్ల పెయిడ్ ప్రీమియర్లు వేసి 'శుభం' మూవీని ప్రత్యేకంగా ప్రదర్శించారు. స్పెషల్ ప్రీమియర్ షోల నుంచి 'శుభం' చిత్రానికి విశేషమైన స్పందన లభించింది.



## "త్రీ రోజెస్" సీజన్ 2 నుంచి రాశీ సింగ్ గ్లింప్స్

ఈషా రెబ్బా, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ త్రీ రోజెస్. ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్ కు ఇప్పుడు సీజన్ 2 రాబోతోంది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి హీరోయిన్ రాశీ సింగ్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్ లో రాశీ సింగ్ క్యారెక్టర్ ను ట్రెడిషనల్ గా పరిచయం చేస్తూ, మోడరన్ గా టర్న్ అయిన ట్విస్ట్ చూపించారు. ఆమె ఎందుకు ట్రెడిషనల్ నుంచి మోడరన్ గా మారింది అనేది గ్లింప్స్ లో ఆసక్తి కలిగిస్తోంది. త్రీ రోజెస్ సీజన్ 2 లో ఒక రోజ్ గా రాశీ సింగ్ క్యారెక్టర్ ఆకట్టుకోనుంది. ఇప్పటికే త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి రిలీజ్ చేసిన హీరోయిన్ ఈషా రెబ్బా, కుషిత కల్లపు గ్లింప్స్ లకు మంచి రెస్పాన్స్ వస్తోంది. త్వరలోనే ఈ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది.








PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.